WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, మే 23, 2024 | సంపుటి - 20 | సంచిక 252 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar

ఇకనుంచి టిజిఎస్ ఆర్టీసీ

మారిన టిఎస్ ఆర్టీసీ పేరు

హైదరాబాద్, మే22(నినాదం): 02

తెలంగాణ ఆర్టీసీ పేరులో మార్పు చోటుచేసుకుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు టీఎస్ ఆర్టీసీగా కొనసాగుతూ.. ప్రస్తుతం టీజీఎస్ఆర్టీసీగా మారింది. ఇటీవల ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇక నుంచి నివేదికలు, ప్రభుత్వ ఉత్తర్వులు, లెటర్ హెడ్‌లపై టీఎస్‌కి బదులు టీజీగా పేర్కొనాలని ఆదేశించింది.

అమెరికాలో చెట్టును ఢీకొన్న కారు

ముగ్గురు భారతీయ విద్యార్థులు మృతి

న్యూఢిల్లీ, నినాదం: 02

అమెరికాలో జార్జియా రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భారత సంతతి విద్యార్థులు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈనెల 14న ఈ ఘటన చోటు చేసుకుంది.

అధికారం ఎన్‌డిఎదే

బీజేపీ 305 సీట్లు గెలుచుకుంటుంది | భారత్ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుదల

అమెరికన్ పొలిటికల్ సైంటిస్ట్ అంచనా

2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 305 గెలుచుకుంటుందని అమెరికన్ పొలిటికల్ సైంటిస్ట్, గ్లోబల్ పొలిటికల్ రిస్క్, కన్సల్టెంట్ ఇయాన్ బ్రెమ్మర్ మంగళవారం జాతీయ ఛానెల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రపంచ రాజకీయ దృశ్యంలో భారత సార్వత్రిక ఎన్నికలు స్థిరంగా కనిపించే ఏకైక విషయమని, మిగతావన్నీ అమెరికా ఎన్నికలతో సహా సమస్యాత్మకంగా కనిపిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం భౌగోళిక రాజకీయాలు సవాళ్లలో ఉన్నాయని అన్నారు.

న్యూఢిల్లీ మే22(నినాదం):

లోక్‌సభ ఎన్నికలు తుది దశకు వచ్చాయి. మరో రెండు విడతల్లో దేశంలోని 543 ఎంపీ స్థానాలకు ఎన్నికలు ముగియనున్నాయి. అయితే, ఈ సారి ఎన్నికల్లో మొత్తం అంతిమ చుట్టూ తిరుగుతోంది. బీజేపీ స్వయంగా 370 సీట్లు, ఎన్డీయే కూటమి మొత్తంగా 400 కన్నా ఎక్కువ స్థానాలు గెలుస్తుందని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈసారి బీజేపీ కేవలం 200 కన్నా తక్కువ స్థానాలకే పరిమితమవుతుంది, ఇండియా కూటమి 300 స్థానాలను కన్నా ఎక్కువ గెలుచుకుని అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కూడా బిజెపి 300కు పైగా సీట్లను గెల్చుకుంటుందని విశ్లేషణ చేశారు. ప్రపంచీకరణ కంపెనీలు కోరుకున్న విధంగా జరగట్లే.. 02

ప్రపంచీకరణ కంపెనీలు కోరుకున్న విధంగా జరగడం లేదని ఇయాన్ బ్రెమ్మర్ చెప్పారు. రాజకీయాలు ప్రపంచ మార్కెట్లోకి ప్రవేశించడం, యుద్ధాలు, యూఎస్-చైనా సంబంధాలు, అమెరికా ఎన్నికలు అన్ని ఇందులో భాగమే అని అన్నారు. ఈ ఒత్తిళ్లు మరింత ప్రతీకారంగా ఉన్నాయని, వాస్తవానికి రాజకీయంగా స్థిరంగా కనిపించే ఏకైక విషయం భారతదేశ ఎన్నికలే అని, మిగతావన్నీ సమస్యాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఏడు దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 295`315 సీట్లు గెలుస్తుందని అంచనా వేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నా మెరుగ్గా కొనుగోళ్లు

ఆనాడు వరికుప్పలపైనే రైతులు ప్రాణాలు వదిలారు

ఇప్పుడు ధైర్యంగా పంటలు అమ్ముకుంటున్నారు

- సన్న ధాన్యం ప్రోత్సాహం కోసమే 500 బోనస్
- ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోళ్లు లేకుండా రైతులకు మద్దతు
- బీఆర్ఎస్ అబద్ధాలు ప్రచారం మానాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్, నినాదం: 02

బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం, ధాన్యం సేకరణ వేయి పొట్టనయమని, ఇది తెలంగాణ రైతుల అభిప్రాయం అనివ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. గతంతో పోలిస్తే ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసామని, మరుకుగా కొనుగోళ్లు సాగుతున్నాయని అన్నారు. తెలంగాణలో సన్న వడ్ల సాగును పెంచేందుకు 500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో దొడ్డు వడ్లు తినడం చాలా తగ్గిపోయింది. గత ప్రభుత్వంలో సన్న బియ్యం పేరుతోటి దొడ్డు వడ్లనే పాలిష్ చేసి అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే

ఎసిపి ఉమామహేశ్వరరావుకు

14రోజుల రిమాండ్

చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు

హైదరాబాద్, నినాదం: 02

అబ్బాయానికి దింపిన అస్త్రల కేసులో హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ టి.ఎస్.ఉమామహేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. అరెస్టు చేసిన అనంతరం అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం కోర్టులో హాజరుపర్చారు. ఏసీబీ కోర్టు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో ఉమామహేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. మంగళవారం తెల్లవారుజామునే హైదరాబాద్ అశోకనగర్‌లోని ఏసీపీ ఇంటికి చేరుకున్న ఏసీబీ అధికారులు అయన్ని అదుపులోకి తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని 14 చోట్ల ఏకకాలంలో మరిన్ని బృందాలు సోదాలు జరిపాయి.

ఉక్కపోత.. కరెంట్ బిల్లు మోత

మండుతున్న ఎండలతో పెరిగిన విద్యుత్ వినియోగం

- చల్లదనం కోసం నిర్విరామంగా కూలర్లు, ఏసీల వాడకం
- గిర్రున తిరుగుతున్న విద్యుత్ మీటర్లు
- జిల్లాలో వేలాది కుటుంబాలకు వర్తించని గృహజ్యోతి పథకం
- రాష్ట్రస్థాయిలో లక్షలాది కుటుంబాలకు ఇదే పరిస్థితి

సిద్దిపేట ప్రతినిధి (నినాదం):

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి భానుడు భగ్గుమంటున్నాడు. ప్రచండ సూర్య ప్రతాపానికి జనం అల్లాడిపోతున్నారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పెరిగిన ఉష్ణోగ్రతలు భరించలేక ఇళ్లు, కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. చల్లదనం కోసం కూలర్లు, ఏసీల ను నిర్విరామంగా వాడుతున్నారు. ఫలితంగా విద్యుత్ మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. విద్యుత్ బిల్లుల మోత మోగుతోంది. మార్చి, ఏప్రిల్ మాసాల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలకు వేలల్లో విద్యుత్ బిల్లుల భారం తప్పలేదు. 02

మళ్లీ కరెంట్ కోతలు.. ఇన్వర్ట్ల మోతలు

- విద్యుత్ సబ్ స్టేషన్ల ముట్టడి.. ట్రాన్స్‌ఫార్మర్ల పేలుళ్లు
- ఆరు నెలల్లోనే ఆరుదశాబ్దాల దౌర్భాగ్యం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్, నినాదం: 02

గత ఆరు దశాబ్దాల కన్నీటి దృశ్యాలు.. 6 నెలల కాంగ్రెస్ పాలనలోనే అవిష్కృతమయ్యాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా విమర్శించారు. పవేళ్లు లేని కరెంట్ కోతలను మళ్లీ చూస్తున్నామన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ల ముట్టడి చూస్తున్నట్లు తెలిపారు.

మరో మూడు రోజులు వర్షాలు

హైదరాబాద్, నినాదం:

తెలంగాణలో మరో మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 23న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. 24న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం,

ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రం

- ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించాం
- కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించాం
- 10 సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు పెట్టాం
- ఏడేళ్ల జైలు కాయం అన్న నిజానే ముఖేశ్ కుమార్ మీనా
- ఎట్టకేలకు పిన్నెల్లి పట్టివేత
- సంగారెడ్డి సమీపంలో గెస్ట్‌హౌజ్‌లో అరెస్ట్

02

అమరావతి, నినాదం:

పోలింగ్ రోజున ఏపీలో మొత్తం 9 చోట్ల ఈవీఎంలు ధ్వంసమయ్యాయని.. మాచర్లలో 7 ఘటనలు చోటుచేసుకున్నట్లు సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. అమరావతిలో అయన మీడియాతో మాట్లాడుతూ..ఈవీఎంలను ధ్వంసం చేశారు.

సన్నాలకే బోనస్ అంటూ మెలిక పెట్టడం సరికాదు 02

- వర్షాలు పడతాయని హెచ్చరికలు
- ధాన్యం కొనుగోళ్లలో కదలని అధికారులు
- సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, నినాదం:

తుఫాన్ ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మాత్రం రోజుల తరబడి వడ్లు కొనకపోవడం వల్ల వడ్లు తడిసే అవకాశం ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మీడియాతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన

బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

హామీ మేరకు అన్ని రకాల వడ్లు కొనాల్సిందే

ధాన్యం సేకరణకు కేంద్రం సిద్ధంగా ఉంది

మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

'దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వాటిని కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటన్నారు. ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో అన్నదాతలను మోసం చేసింది. కేంద్రం అన్ని రకాలుగా వారికి అండగా ఉంది. రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాలని కేంద్రం ఒప్పందం కుదుర్చుకుంది. ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లు కొనాల్సిందే'. 02

హైదరాబాద్, మే22(నినాదం):

రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేస్తున్నారని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి... ఇప్పుడు ఆగస్టు 15లోగా అమలు చేస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. సన్న వడ్లకే బోనస్ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని చెప్పారు. చాలా తక్కువ మంది రైతులే సన్న రకం పండిస్తారని తెలిపారు.

అధికారం ఎన్‌డిఎదే

మొదటిపేజీ తరువాయి

ఇదిలా ఉంటే ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. 2019లో సాధించిన సీట్లకు అటూ ఇటూగా లేదా, దాని కన్నా కొన్ని స్థానాలు ఎక్కువగా బీజేపీ గెలుచుకుంటుందని, ఆ పార్టీ చెప్పినట్లు 370 సీట్లు సాధించలేదని చెప్పారు. ప్రపంచంలోని పలు దేశాల్లో ఎన్నికలు ఉన్నాయని, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ సున్నితమైన ఎన్నికల పక్రియను కలిగి ఉందని బ్రెమ్మర్ ప్రశంసించారు. బలమైన ఆర్థిక పనితీరు, స్థిరమైన సంస్కరణలతో మోడీ మూడోసారి గెలువబోతున్నారని అన్నారు. దశాబ్దాలుగా భారత్ పనితీరును పలు దేశాలు తక్కువగా చూసినప్పటికీ, ప్రస్తుత అమెరికన్ సీఈఓలు భారత్ వస్తున్నారని, తాము వృద్ధిని చూస్తున్నామని, భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడాన్ని చూశామని, బహుశా 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించొచ్చని ఆయన అన్నారు. మిగిలిన దేశాలతో తన స్నేహాన్ని నిర్వహిచే విషయంలో భారత్ శక్తివంతంగా మారడాన్ని ప్రపంచం చూస్తోందని చెప్పారు.

ఇకనుంచి టిజిఎస్ ఆర్టీసీగా మార్పు

ఈ మేరకు కేంద్రం అనుమతి ఇస్తూ గెజిట్ జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు, ప్రభుత్వ పరంగా టీఎస్‌గా రాసే విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీని మార్పు చేస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కేంద్రం అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదటగా మార్చిలో వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి టీఎస్ తొలగించి టీజీగా మార్చింది. ఇటీవల ప్రభుత్వ కార్యాలయాల్లోనూ మార్పులు చేయగా.. తాజాగా ఆర్టీసీ సైతం టీజీఎస్ ఆర్టీసీగా మార్పులు చేసింది. సంస్థ ఎండీ సజ్జనార్ సైతం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్‌ఆర్టీసీ పేరును టీజీఎస్‌ఆర్టీసీగా మార్చడం జరిగిందన్నారు.

అమెరికాలో చెట్టును ఢీకొన్న కారు

మొదటిపేజీ తరువాయి

..అల్పారెట్టా పోలీసులు తాజాగా వివరాలు వెల్లడిరచారు. జార్జియా విశ్వవిద్యాలయంలో చదువుతున్న ఆర్యన్ జోషి, శ్రీయా, అన్వీ శర్మ, రిత్విక్ సోమేపల్లి, మహ్మద్ లియాకత్ అనే ఐదుగురు భారత సంతతి విద్యార్థులు కారులో ఓ కార్యక్రమానికి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే జార్జియాలోని అల్పారెట్టా సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తా పడిరది. దీంతో ఆర్యన్ జోషి, శ్రియలు అక్కడికక్కడే మరణించగా..అన్వీ శర్మ పరిస్థితి విషమించి ఆస్పత్రిలో మృతి చెందారు. మిగతా ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధిత విద్యార్థులంతా 18ఏళ్ల వయసు వారే కావడం గమనార్హం. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అతి వేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

ఎసిపి ఉమామహేశ్వరరావుకు 14రోజుల రిమాండ్

మొదటిపేజీ తరువాయి

ఉమామహేశ్వరరావు సోదరుడితోపాటు బంధువులు, సన్నిహితుల ఇళ్లలోనూ ఇవి కొనసాగాయి. సోదాల్లో భారీగా రూ.500 నోట్ల కట్టలను, ఆభరణాలను, 17 ప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తుల పత్రాలను గుర్తించారు. ఇప్పటివరకు విశ్లేషించిన సమాచారం మేరకు ఆదాయానికి మించిన ఆస్తుల విలువ రూ.3.46 కోట్ల వరకు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ రెట్టింపు ఉంటుందని భావిస్తున్నారు.

మళ్లీ కరెంట్ కోతలు..ఇన్వర్ట్ల మోతలు

మొదటిపేజీ తరువాయి

మోటార్లు కాలుతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్లు పేలుతున్నాయని ఎద్దేవా చేశారు. మళ్లీ చాన్నాళ్లకు ఇన్వర్టర్లు, జనరేటర్ల మోతలు చూస్తున్నట్లు చెప్పారు. సాగునీరు పంట పొలాలు ఎండుతున్నాయన్నారు. ట్రాక్టర్లు ఉండాల్సిన పొలంలో ట్యాంకర్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. చుక్కనీరు లేక బోసిపోయిన చెరువులు దర్శనమిస్తున్నాయి. పాత అప్పు కట్టాలని రైతులకు నోటీసులు వస్తున్నాయి. రైతుబంధు కోసం నెలలపాటు పడిగాపులు కాయాల్సి వస్తోంది. తడిసిన ధాన్యాన్ని కొనే దిక్కు లేదు. పదేళ్ల తరువాత అన్నదాతల ఆత్మహత్యలు చూస్తున్నాం. విత్తనాల కోసం రైతుల మొక్కులు.. క్యూలైన్ లో పాసుబుక్కులు చూస్తున్నాం. కాంగ్రెస్ పాలనలో ఇలాంటి విషాద దృశ్యాలు ఇంకెన్ని చూడాలో. ఎంజీఎం ఆసుపత్రిలో 5 గంటల విద్యుత్ కోత బాధాకరం. ఆసుపత్రులను కూడా ఈ ప్రభుత్వం నిర్వహించలేకపోతోంది. కరెంటు కోతలు లేవని సీఎం, మంత్రులు పదేపదే అంటున్నారు. ఆసుపత్రుల్లో కరెంట్ కోతలకు ఎవరు బాధ్యత వహిస్తారని కేటీఆర్ ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నా మెరుగ్గా కొనుగోళ్లు

మొదటిపేజీ తరువాయి

వారు. అలా కాకుండా పేదలు కూడా పెద్దోళ్లు తినే సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ దుకాణాల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని పెట్టుకుంది. కానీ ఇతర రాష్ట్రాల నుంచి సన్నబియాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇకపోతే ఐకేపీ సెంటర్ల పెంపు గత ఏడాదితో పోలిస్తే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసామని, ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎస్ ను నియమించి ఎప్పటికప్పుడు సమీక్ష చేయిస్తున్నా మన్నారు. తరుగు, తాలు పేరుతో కోతలు లేవు.. గతంలో ప్రతి క్వింటాకు 7 నుంచి 10 కేజీల వరకు తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ.. ఈ దఫా మిల్లర్ల దోపిడీ పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో కోతలకు మిల్లర్ల స్వస్తి చెప్పారని అన్నారు. దీంతో ప్రతి కింటా పై రైతుకు 150 నుంచి 200 రూపాయల వరకు అదనపు లబ్ది చేకూర్చామన్నారు. రైతులు పంట అమ్ముకున్న ఐదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతోందని, గతంలో 45 రోజులు పెట్టేదన్నారు. రైతు ఎంతో వడ్డీ నష్ట పోయేవాడు. కానీ ఇప్పుడు కేవలం 5 రోజుల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుంది దీంతో రైతుకు వడ్డీ వ్యాపారుల వేధింపులు లేవు. వడ్డీలు కట్టాల్సిన అవసరం లేదు. ఆత్మగౌరవంతో ఇప్పుడు రైతు బతుకుతున్నాడని, కేసీఆర్ ప్రభుత్వంలో ఫసల్ బీమా యోజన లేదు. ఉంటే కనీసం పంట నష్టపరిహారం వచ్చేదన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్, రైతు ప్రభుత్వం కాబట్టి పంట నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ అందిస్తోందన్నారు. అంతే గాక, ఇక ముందు ఏ ఒక్క రైతు కూడా ఇలా నష్టపోకుండా, ప్రభుత్వమే రైతుల ప్రీమియం చెల్లించి పంట భీమా పథకాన్ని 3,000 కోట్ల రూపాయలు వెచ్చించి వానాకాలం నుండి అమలు చేస్తున్నామన్నారు. అలాగే తడిచిన ధాన్యాన్ని సైతం ఈ ప్రభుత్వం సేకరిస్తుంది. గతంలో కల్లాల్లో వరికుప్పలమీద రైతులు గుండె పగిలి చనిపోయారు. దొడ్డు వడ్లకు 500 రూపాయలు ఇప్పుడు ఇవ్వలేకపోయినా?మూడు నుంచి ఐదు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తూ, మిల్లర్ల ధాన్యం కోతను అరికడుతూ.. ప్రత్యక్షంగా అంతమేరా రైతుకు ఈ ప్రభుత్వం లబ్ది చేకూరుస్తోంది. అది తెలుసు కనుకనే తెలంగాణ రైతులు నిశ్చింతగా ఉన్నారు. రైతులను కాల్చుకుతిన్న టిఆర్ఎస్ అగ్ర నాయకులు ఇప్పుడు రైతుల పేర నాటకాలు ఆడుతున్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని 2020లో కెసిఆర్ ప్రకటించారు. ఆ తర్వాత మూడేళ్లు అధికారంలో ఉన్న నయా పైసా బోనస్ ఇయ్యలేదు అందుకే కేసిఆర్ ను ఓడగొట్టి రైతులు ఇంట్లో కూర్చోబెట్టారు. అన్నదాతలార ఆలోచించండి..ఇది ప్రజా ప్రభుత్వం. ఎక్కడ దుబార చేయకుండా.. కెసిఆర్ అస్తవ్యస్థం చేసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. త్వరలో అన్ని హామీలను నిలబెట్టుకుంటాం. ప్రారంభించి చూపించాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హామీలను పూర్తి చేసి తీరుతాం.

బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో భారాస, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయి. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా, కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్‌యార్డుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొనేందుకు మరో 2 నెలలు పడుతుంది. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బోనస్ ఇచ్చి కొనడానికి మీకు బాధ ఏంటని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. తెలంగాణ రైతులను మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి రైతుల్ని దగా చేసిందన్నారు. కౌలు రైతులకు 15 వేలు ఇస్తామని చెప్పారు? వరికి క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని చెప్పి యే ఒకటి కూడా అమలు చేసేలా లేదన్నారు. రైతులను నయవంచన చేసి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. దేవుడి పేరుతో ఓట్లు పెడుతూ ప్రజలకి మాత్రం పంగనామాలు పెడుతుంది ఈ ప్రభుత్వం అని మండిపడ్డారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతుందన్నారు.చెయ్యి గుర్తుకు ఓటు వేసినందుకు రైతులకు చేయి ఇస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎంత ధాన్యం పండిన యే రకం అయినా కేంద్రం కొంటుంది? రైతులకు అండగా కేంద్రం ఉంటుంది? డబ్బులు చెల్లిస్తుందన్నారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుంది .. దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం మేరకు 22 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఖరీఫ్ సీజన్ ది రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదన్నారు. రబీలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందం చేసుకుంటే 33 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించింది ఈ ప్రభుత్వం అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొలకెత్తిన ? కొనుగోలు మాత్రం నామ మాత్రంగా నత్తనడకన నడుస్తుంది?రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న కోనుగులు చేసింది 75 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అన్నారు. సోనియమ్మ రాజ్యం అంటే రైతుల కన్నీళ్లు చూడడమా అని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ధాన్యం ఎఫ్‌సిఐకి చేరే వరకు అయ్యే ఖర్చు మొత్తం భరుస్తుంది? రాష్ట్ర ప్రభుత్వం మీద ఒక్క పైసా కూడా భారం కూడా పడదు? ఇంకా కమిషన్ ఇస్తుంది కేంద్రం? కమిషన్ డబ్బులతో నే ఉద్యోగులకు జీతాలు ఇస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. దొడ్డు రకం వేస్తే అడ్డుకుంటామని సీఎం అంటున్నారని తెలిపారు. ఇప్పుడు ఎందుకు బోనస్ చెల్లించడం లేదో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. మీ గారెంటీలు గారడీలు కాకుంటే తెలంగాణ ఓట్ల మీద మీకు గౌరవం ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఇప్పుడు కళ్ళాలలో ఉన్న దాన్యం కు బోనస్ చెల్లించి కోనాల్సిందే అని డిమాండ్ చేశారు. ధాన్యం మీద కనీస ధర 61 శాతం కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. సన్న బియ్యం కి వెయ్యి బోనస్ ఇవ్వాలన్నారు. మిగతా ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం వెయ్యి రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. రుణమాఫి చేయని కారణంగా రైతులు కొత్తగా రుణం తెచ్చుకునే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు రైతులు అప్పులు ఎక్కడ తెచ్చుకోవాలి? రైతు బతుకు ఏంది? అని ప్రశ్నించారు. ఆగస్టు లో రుణమాఫీ చేస్తారనే నమ్మకం లేదన్నారు. ఆగస్టు వరకు వర్షాలు పడకుండా రేవంత్ రెడ్డి ఏమైనా ఆపుతారా? అని వ్యంగాస్త్ర వేశారు. 6 గ్యారంటీల పై సోనియమ్మ సంతకంతో ఇంటింటికి లెటర్ రాసింది కాంగ్రెస్ అన్నారు. భారత దేశాన్ని మోసం చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ అని తెలిపారు. కాంగ్రెస్ ఆలోచన గుంట నక్క కన్నా ఎక్కువగా ఉంటుందన్నారు.ఎన్ని తరాలు మారినా కాంగ్రెస్ తీరు మారదన్నారు. 15 వందల తెలంగాణ బిడ్డల ప్రాణాలు తీసినందుకు సోనియా గాంధీ నీ జూన్ 2 న ఆవిర్భావ దినోత్సవం కు పిలుస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి సోనియా గాంధీ ఎలా వస్తారు? అని మండిపడ్డారు. తెలంగాణను ప్రజలు దంచి తెచ్చుకున్నారు? సోనియా ఇవ్వలేదన్నారు. సోనియా వారసత్వ రాజకీయాలకు నాయకురాలు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల పోరాటం చేసి సుష్మ స్వరాజ్ పోరాటంతో తెలంగాణ వచ్చిందన్నారు. మార్కెట్ యార్డు లు విజిట్ చేస్తానని కిషన్ రెడ్డి అన్నారు.

ఉక్కపోత.. కరెంట్ బిల్లు మోత

మొదటిపేజీ తరువాయి

వేడిని భరించలేక ప్రజలు బతికుంటే బలుసాకు ఐనా తినచ్చు అన్నట్టు విద్యుత్ బిల్లుల భారాన్ని లెక్కచేయడం లేదు. మే నెలలోనూ విద్యుత్ వినియోగం జోరు కొనసాగుతోంది. పెద్దపల్లి జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ వినియోగం పెరిగింది.

పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాల్లో 2,34,480 గృహ, 28036 వాణిజ్య, 2015 పరిశ్రమల, 565 కాటేజీ, పరిశ్రమలు, 72945 వ్యవసాయంతో పాటు వీధిలైట్లు, ఆలయాలు, పాఠశాలలు, ఇతరత్రా కలిపి 5434 కనెక్షన్లు ఉన్నాయి. ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో జిల్లాలో గృహ విద్యుత్ వినియోగం అధికమమంది. జిల్లాలో మార్చి నెలలో 164.3 మిలియన్ల యూనిట్లు, ఏప్రిల్ లో 127.54 మిలియన్ల యూనిట్ల విద్యుత్ వినియోగ మయింది. ఎండ తీవ్రత, ఉక్కపోతల నేపథ్యంలో పెరిగిన విద్యుత్ వాడకంతో వేలాది కుటుంబాలకు రూ.3 వేల నుంచి రూ10 వేల దాకా విద్యుత్ బిల్లుల భారం పడింది.

ఎండ తీవ్రం.. గృహజ్యోతి పథకానికి దూరం

జిల్లాలో 2,34,480 గృహ విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. కాగా జిల్లాలో 1,13, 133 కుటుంబాలు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్నట్లు ఫిబ్రవరిలో గుర్తించారు. అయితే మార్చి నెల నుంచి గృహ జ్యోతి పథకం అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి వేసవి కూడా ప్రారంభం కావడంతో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగాయి. ఉక్క పోత అధికమవడంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. గతంలో 200 యూనిట్ల లోపు వినియోగించిన పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెరిగిన ఉష్ణోగ్రతల ప్రభావం పడింది. ఉక్కపోత భరించలేక కూలర్లు, ఏసీ లను వినియోగించడంతో వేలాది కుటుంబాలు గృహజ్యోతి పథకానికి దూరమయ్యాయి. జిల్లాలో 1,13, 133 కుటుంబాలను గృహజ్యోతి పథకానికి అర్హులుగా గుర్తించగా మార్చిలో 1,10,346 కుటుంబాలకు, ఏప్రిల్ లో 1,06,353 కుటుంబాలకు మాత్రమే గృహ జ్యోతి వర్తించింది.

ఈ లెక్కన భానుడి ప్రతాపం వల్ల ఏప్రిల్ నెలలో సుమారు 7వేల కుటుంబాలు గృహజ్యోతి పథకానికి దూరమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే గృహాజ్యోతి పథకానికి దూరమైన కుటుంబాలు లక్షల సంఖ్యలోనే ఉన్నాయి. మే నెలలోనూ ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. గద రెండు మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు మళ్లీ గరిష్ట స్థాయికి చేరాయి.

మరో మూడు రోజులు వర్షాలు

మొదటిపేజీ తరువాయి

నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. 25న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.

42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

ట్యాంక్‌బండ్‌పై బిసి జనసభ ఆందోళన

హైదరాబాద్:

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని బీసీ జనసభ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బీసీ జనసభ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అడ్డుకోబోయిన పోలీసులతో ఆందోళనకారులు వాగ్వాదానికి దిగారు. దీనితో కాసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లా డుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని అన్నారు. అయితే లోక్‌సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారన ఆరోపించారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందిన కాంగ్రెస్.. మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. కులగణన చెయ్యకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వ కుండా ఆగమేఘాల మీద స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైతే.. జూన్ 8న ఇందిరాపార్కు దగ్గర వేలాది మందితో మహా ధర్నా కార్యక్రమం చేస్తామని, అప్పుడు కూడా మొండిగా వెళ్ళితే.. జూన్ 15న సెక్రటేరియట్‌ను ముట్టడి చేయనున్నట్టు రాజారాం యాదవ్ ప్రకటించారు.

ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రం

మొదటిపేజీ తరువాయి

ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించాం. ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రంగా ఉంది. దీంతో కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించామని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి సిట్‌కు పోలీసులు అన్ని వివరాలను అందించారు. 20న రెంటచింతల ఎస్ఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. మొదటి నిందితుడిగా పిన్నెల్లిని పేర్కొన్నారు. 10 సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు పెట్టారు. ఏడేళ్ల వరకూ శిక్షలు పడే అవకాశం ఉంది. ఎవర్నీ వదిలే ప్రసక్తి లేదు. ఈ ఘటన నమోదు అయిన సమయంలో ఈసీ ఆదేశాలతో బదిలీలు జరిగాయి. ఈవీఎం ధ్వంసం ఘటనలో మేమేమీ దాచిపెట్టలేదు. ఘటన జరిగిన మరుసటి రోజే ఆధారాలను పోలీసులకు అప్పగించాం అని సీఈవో స్పష్టం చేశారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనను సిగ్గుమాలిన చర్యగా ఈసీ పేర్కొంది. ఇలాంటి ఘటనలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణలో వైఫల్యంగా ఈసీ దీనిని గుర్తించిందని సీఈవో తెలిపారు. మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని పీఎస్ నంబర్ 202తో పాటు 7 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను ధ్వంసం చేయడంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. రాష్ట్ర ఎన్నికల అధికారికి నోటీసులు పంపింది. ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనపై వెంటనే వివరణ ఇవ్వాలని.. అలాగే ఈ ఘటనపై ఎమ్మెల్యే పిన్నెల్లి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే ఈ ఘటనపై సాయంత్రం ఐదు గంటల లోపు నివేదిక ఇవ్వాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని ఈసీ చాలా తీవ్రంగా పరిగణిస్తూ, ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సూచించాలని సీఈవో ముఖేష్ కుమార్ మీనాను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయంలో భవిష్యత్తులో ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు సాహసం చేయకుండా కఠినంగా వ్యవహరించాలని ఈసీ ఆదేశించింది.

ఎట్టకేలకు పిన్నెల్లి పట్టివేత

హైదరాబాద్: ఈవీఎంను ధ్వంసం చేసి, హింసాత్మక ఘటనలకు పాల్పడిన కేసులో మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఏపీ పోలీసులు, తెలంగాణ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముమ్మరంగా గాలించి సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ సమీపంలోని ఓ కంపెనీ గెస్ట్‌హౌస్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇస్నాపూర్ లోకేషన్ గురించి మాచర్ల పోలీసులు.. పటాన్‌చెరు పోలీసుల సహకారం తీసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకోగలిగారు. పోలింగ్ రోజు మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రెంటచింతల మండలం పాల్వాయిగేటు (పోలింగ్ కేంద్రం 202)లో ఈవీఎంను ధ్వంసం చేసిన ఎమ్మెల్యేపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఐపీసీ, ప్రజాప్రాతినిధ్య చట్టం, పీడీపీపీ చట్టాల పరిధిలో 10 సెక్షన్లతో పిన్నెల్లిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఐపీసీ కింద 143, 147, 448, 427, 353, 452, 120బి, ఆర్పీ చట్టం 131, 135 సెక్షన్లతో కేసులు నమోదయ్యాయి. ఈనెల 20నే పిన్నెల్లిపై కేసులు నమోదు చేసినట్టు పోలీసులు వెల్లడిరచారు.

ఫలితాలు వెలువడ్డ గంటల్లోనే ప్రధాని అభ్యర్థి

ఇదేమీ బ్యూటీ కాంటెస్ట్ కాదన్న జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ:

ప్రధాని ఎవరన్నది వ్యక్తుల మధ్య బ్యూటీ కాంటెస్ట్ కాదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. జూన్ 4వ తేదీన ఎన్నికల తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే ప్రధానమంత్రి అభ్యర్థిని ఎన్నుకుంటామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ చెప్పారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థి నరేంద్ర మోదీ పై 'ఇండియా' కూటమి తరఫున ప్రధాని అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు జైరామ్ రమేష్ బుధవారంనాడు ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. ఇదేమీ వ్యక్తుల మధ్య 'బ్యూటీ కాంటెస్ట్' కాదన్నారు. ఏకాభిప్రాయంతోనే ప్రధానమంత్రిని 'ఇండియా' కూటమి ఎన్నుకుంటుందని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించిన మరుసటి రోజే జైరామ్ రమేష్ తాజా వ్యాఖ్యలు చేశారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడగానే 26 భాగస్వామ్య పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఏకాభిప్రాయంతో ప్రధానమంత్రిని ఎన్నుకుంటామని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. 2004లో యూపీఏ ప్రభుత్వం అనుసరించిన పక్రియనే తాము పాటిస్తామని చెప్పారు. 2004లో ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ పేరును ప్రకటించడానికి నాలుగు రోజులు పట్టిందని జైరామ్ రమేష్ తెలిపారు.

స్త్రీనిధిలో పాతుకు పోయిన రిటైర్డ్ ఉద్యోగులు

అవకతవకల నేపథ్యంలో విచారణకు మంత్రి ఆదేశం

కోడ్ ముగిసిన తరవాత చర్యలకు రంగం సిద్ధం

వరంగల్:

తెలంగాణ స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్లో రిటైర్డ్ ఉద్యోగుల పెత్తనం, సిఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఇతర అభియోగాల నేపథ్యంలో స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ పై మంత్రి సీతక్క జనవరి నెలలో సమీక్ష నిర్వహించి స్త్రీనిధిలో అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. ప్రస్తుతం ఆ సమాఖ్యకు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎ.జి.యం స్థాయి విశ్రాంత నాబార్డ్ అధికారి అయిన జి.విద్యాసాగర్ రెడ్డి గత 13 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఈయనతో పాటు ఉన్నత స్థాయిలో డి.జి.యం పోస్టుల్లో బి.విద్య సాగర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజరావ్, రవికుమార్, ఏర్రమల్ల.రమేష్ లాంటి అగ్రవర్ణ రిటైర్డ్ ఉద్యోగులు సంవత్సరాల తరబడి సంస్థలో పాతుకు పోయార

ఆక్రమణకు గురవుతున్న రుద్రప్ప చెరువు

ఆర్డీఓ జి.శ్రీనివాస రావు, తహసీల్దార్ ఎన్.హరిబాబు సర్వే

మిర్యాలగూడ, మే 22(నినాదం న్యూస్): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని రుద్రప్ప చెరువు ఆక్రమణకు గురవుతున్నదని తెలుసుకున్న ఆర్డీఓ జి.శ్రీనివాస రావు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాలాజీనాయక్ తమ సిబ్బందితో కలిసి బుధవారం చేరుకుని సర్వే చేపట్టారు. సుమారు 320 ఎకరాల మేర విస్తరించి ఉన్న చెరువు సుమారు 100 ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని ప్రాథమిక అంచనా. కొంతమంది చెరువు శిఖంభూమి చదును పంట పోలాలుగా మారుస్తున్నారని తెలుసుకున్న అధికారులు నాలుగు సర్వే బృందాలుగా ఏర్పడి యుద్ధప్రాతిపదికన సర్వే చేస్తున్నారు. సర్వేలో ఇప్పటివరకు సుమారు 40 ఎకరాలు ఆక్రమణకు గురైందని తేలిందని ఆర్డీఓ శ్రీనివాస్ రావు, తహసీల్దార్ హరిబాబు తెలిపారు. రెవెన్యూ అధికారులు సర్వే చేయిస్తుండగా నీటిపారుదల శాఖ అధికారులు ఎవరు లేక పోవడం విశేషం. ఆర్డీఓ శ్రీనివాస్ రావు వెంటనే ఆ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి సర్వే జరుగుతుందని వెంటనే హద్దురాళ్ళు పాతించాలని ఆదేశించారు. అదేవిధంగా అలుగు పునర్నిర్మించాలని, గరిష్ఠ నీటిమట్టం (ఎఫ్టీఎల్) ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. చెరువులను ఖబ్జా చేస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు పెడతామని ఆర్డీఓ, తహసీల్దార్ హెచ్చరించారు. సర్వేలో ఆర్ఐ టీ.రామకృష్ణ, సర్వేయర్లు నాగార్జున, ఎండీ. ఖదీర్, సత్యనారాయణలు నిర్వహించారు. నెల క్రితం మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామపంచాయితీ పరిధిలోని వెంకటాద్రిపాలెం శివారు చెరువు శిఖం ఖబ్జాకు గురవుతుండగా ఆర్డీఓ, తహసీల్దార్ సర్వే జరిపించి ఆక్రమణకు గురైన సుమారు 16 ఎకరాలను స్వాధీనం చేసుకుని హద్దు రాళ్లు పాతించారు.

యూనియన్ బ్యాంక్ Union Bank | అమీన్‌పూర్ బ్రాంచ్, సంగారెడ్డి-502032
ఫోన్ నం. 8074220625, ఇ-మెయిల్ ఐడీ: bm2041@unionbankofindia.com
కారు అమ్మకము కొరకు
మేము కారు వేలము నిర్వహించనున్నాము, దాని వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

క్ర.సం.	రుణగ్రహీత పేరు	వాహనము నెం.	తయారీ	తయారీ సం॥	రిజర్వు ధర (రూ.)
1	శ్రీమతి పెరుమాళ్ల శ్వేత, ప్లాట్ నెం. 81, బ్లాక్ ఎ, కేవీ రెసిడెన్సీ, బాచుపల్లి, హైదరాబాద్-500090, తెలంగాణ. ఖాతా నెం. 204810520000	TS 08 JQ 2208	Maruti Wagon R ZXI 1.2L ISS 5MT BSVI-01/ 2023	2023	4,78,000/-

వేలం తేది మరియు సమయం: 03.06.2024న ఉ. 10.00 గంటలు.
వేలం ప్రదేశం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమీన్‌పూర్ బ్రాంచ్
అమీన్‌పూర్ వద్ద వెల్కంటేలా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమీన్‌పూర్ పేరున తీసిన డిడి (లేదా పైనపేర్కొన్న వివరాలకు వారంట్ చేయబడును) రూపంలో రిజర్వు ధరలోని 10% బయానా మరియు అదనపు మొత్తంతో పాటు వేలం రోజున బాకీమొత్తం కోరుతున్నారు. గెలుపొందిన బిడ్డరు వెంటనే సగటున్నిటి మధ్యలో అధిక మొత్తములోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము తేదీ నుండి 7 రోజులలోగా చెల్లించవలెను. కారు "ఎక్కడ ఏలా ఉన్నది అక్కడ ఆలానే" సిద్ధాంతంపై విక్రయం చేయబడుతుంది. అధీకృత అధికారి ఎటువంటి కారణము తెలియజేయకుండా ఆలస్యమైనను అంగీకరించవచ్చును/ తిరస్కరించవచ్చును లేదా వేలమును వాయిదా వేయగలరు వేయ అధికారం కలిగియున్నారు. చివరి తేదీ: 31.03.2024. తదుపరి వివరాల కొరకు సంప్రదించగలరు: 8074220625.
తేదీ: 23.03.2024, సం/- అధీకృత అధికారి
ప్రదేశం: అమీన్‌పూర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమోదు అయిన ప్రతి కేసులో సాక్ష్యాలను సేకరించి

పారదర్శకంగా విచారణ చేపట్టాలి

నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్): నకిలీ విత్తనాలను విక్రయించినా యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన ప్రతి కేసుల్లో సాక్ష్యాలను సేకరించి పకడ్బందీగా విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో సర్కిల్ వారిగా జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేర సమీక్ష లో ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్ కు గల కారణాలను తెలుసుకొని, అవసరమైన చర్యలు చేపట్టి అరెస్టు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. నమోదు అయిన కేసులలో కొన్ని కేసులు ఇంకా యుఐలో ఉండటానికి గల కారణాలను పరిశీలించారు. యుఐ కేసులకు అవసరమైన డి ఎన్ ఏ, ఎఫ్ ఎస్ ఎల్,మెడికల్ రిపోర్ట్స్ ను పెండింగ్ ఉంచకుండా వెంటనే తీపించుకొని కోర్టు లో చార్జీ షీట్ వేయాలని సూచించారు. కేసులలో విచారణలో అవసరమైన క్లూస్ ను, ప్రతి సాక్ష్యాన్ని సేకరించాలని ఆదేశించారు. మిస్సింగ్, ప్రాపర్టీ ,రోడ్డు ప్రమాదాల కేసుల ఫైల్స్ ను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ ల వారిగా ప్రతి కేసు ఫైల్ ను పరిశీలించి వాటికి అవసరమైన క్లూస్ ను సేకరించుట, రిపోర్ట్ లు పెండింగ్ లేకుండా తెచ్చుకొనుట గురించి, స్టేషన్ రికార్డ్స్ అప్డేట్ చేయుట గురించి తగు సూచనలు చేశారు.నేర నియంత్రణకు, నేర చేదనకు ఎంతగానో ఉపయోగపడే సీ. సీ, టివి కెమరాలను నేను సైతం,కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలియజేసి గ్రామాలలో, పట్టణ కాలనీలలో ప్రజలతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి వాటినీ ఏర్పాటు చేసుకునే విదంగా ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. అలాగే బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్ ఎలోప్మెంట్ కేసులపై కమ్యూనిటీ ప్రోగ్రామ్ లు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయలని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఫ్రిజ్ అయిన ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హెూల్డ్‌లో ఉంచి కోర్టు అనుమతీ ద్వారా భాదితులకు అందజేయలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రీ చేయలని, రోజు వారిగా సిబ్బంది విధులను రికార్డ్ చేసే జనరల్ డైరీ ను అప్డేట్ చేసుకోవాలని సూచించారు.

నకిలీ విత్తనాలను విక్రయించే వారి పైన కఠిన చర్యలు... వానకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుందని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి నకిలీ విత్తనాల విక్రయాలు చేపట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి, అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు,మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం, మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.

ఎన్నికల విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత... పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావర ణంలో నిర్వహించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతర కృషి చేసినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఎన్నికల నేపథ్యంలో నిర్వహించినటువంటి ప్రత్యేక నార్కోటిక్ డ్రైవ్ మరియు చెక్ పోస్ట్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. చెక్ పోస్ట్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారి వివరాలు... 1. శ్రీనివాస్ సీఐ వాంకిడి, 2. డి రమేష్ ఎస్సై సిర్పూర్ టి, 3. రాంబాబు సిఐ కాగజ్నగర్ రూరల్, నార్కోటిక్స్ స్పెషల్ డ్రైవ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు వివరాలు, 1. శంకరయ్య సిఐ కాగజ్ నగర్ టౌన్, 2. విజయ్ ఎస్సై కెరిమేరీ

ఈ సమావేశంలో అసిఫాబాద్ డి.ఎస్పీ సదయ్య, కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు, ఆర్ ఐ లు, డిసి ఆర్బి, ఐటీ, విభాగాల ఎస్సైలు, డిపిఓ సిబ్బంది మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

SMFG Grihashakti
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు పుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
ఇందుమూలముగా తెలియజేయబడునదేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు పుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), ఒక హామీదారు (సెక్యూరిటీ లోన్ కస్టమర్ యొక్క రిజిస్టర్ చేయబడిన చిరునామా వద్ద) (ఇకపై "SMHFC"గా రిఫర్ చేయబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసును (దీనిపై క్రింద పేర్కొనబడినది) జారీచేసి సదరు నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు రాబోవు వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా లోపల చెల్లించవలసి కోరబడినది. అయితే సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన అస్తిని క్రింది సంతకందారు బాంధవము ప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

క్ర.సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు, రుణ ఖాతా నెం.	సెక్యూరిటీ ఆస్తుల వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	స్వాధీనత తేది
1.	రుణ ఖాతా నెం. 60610720118840 1. మేకల సత్యంగౌడ్ (మరణించారు) ప్రతినిధులుగా చట్టబద్ధ వారసులు & భార్య పేరు కుతాడి పుష్ప. 2. కుతాడి కిరణ్, తండ్రి: లేట్ సత్యంగౌడ్, 3. కుతాడి శ్రీకాంత్, తండ్రి: లేట్ సత్యంగౌడ్, 4. కుతాడి కవిత, తండ్రి: లేట్ సత్యంగౌడ్	తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మేడ్చల్ మండలం, కీర్తిరిగూడ మున్సిపాలిటీ, సాలార్‌జంగ్ కంట్రా గ్రా॥ పర్వ సర్వే నెం. 16 & 17లోని 122 చదరపు గజాల 102 చదరపు మీటర్లకు గల ప్లాట్ నెం. 630 పడమటి భాగములో 1098 చదరపు ఫీట్ విస్తీర్ణములో నిర్మించబడిన సగం పూర్తైన "బతుకు రెసిడెన్సీ" అను పేరు గల గృహం యొక్క తూర్పు వైపువైపు ఉత్తరం 40' రోడ్డు. దక్షిణం: ప్లాట్ నెం. 891, పశ్చిమ: ప్లాట్ నెం. 890 తూర్పు భాగము, పడమట: ప్లాట్ నెం. 910.	తేదీ: 14.03.2024 రూ. 3,71,043/- (మూడులక్షల డెబ్బై ఒక్క వేల నలభై మూడు మాత్రమే) వడ్డీతో కలిపి	06.05.2024 (అందుకు ప్రాయ స్వాధీనం)

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ
తేదీ: 20.05.2024
సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు పుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

దివ్యశక్తి లిమిటెడ్
(పూర్వపు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్) కార్పొరేట్ ఐడెంటిటీ నెం. L99999TG1991PLC012764
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం. 1-301 నుండి 304, దివ్యశక్తి కాంప్లెక్స్, 7-1-58, అమీర్‌పేట్, హైదరాబాద్-500 016
టెల్: 91 40 23730240, ఫ్యాక్స్: 91 40 23730113, ఇ-మెయిల్ ఐడి: info@divyashakti.com, వెబ్‌సైట్: www.divyashakti.com
31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆడిట్ అయిన ప్రమాణాల ఫలితాల సారాంశం యొక్క వివరణ
(రూ. లక్షలలో ఒక్కొక్క షేర్ డేటా మినహాయించి)

క్ర.సం.	వివరములు	త్రైమాసికపు ముగింపు			సంవత్సరపు ముగింపు	
		31.03.2024 ఆడిట్‌అయినది	31.12.2023 ఆడిట్ కాలేదు	31.03.2023 ఆడిట్‌అయినది	31.03.2024 ఆడిట్‌అయినది	31.03.2023 ఆడిట్‌అయినది
1.	ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం	1679.10	1894.25	1422.33	7263.09	8352.30
2.	ప్రస్తుత కాలమునకు నికర లాభం / (నష్టం) పన్నుకు పూర్వము, మినహాయించబడిన మరియు / లేదా అసాధారణ బకాయి)	46.58	68.16	(200.26)	322.68	1101.26
3.	ప్రస్తుత కాలమునకు నికర లాభం / (నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ బకాయి తరువాత)	46.58	68.16	(200.26)	322.68	1101.26
4.	ప్రస్తుత కాలమునకు నికర లాభం / (నష్టం) పన్నుల తరువాత (మినహాయించబడిన మరియు / లేదా అసాధారణ బకాయి తరువాత)	47.41	46.25	(153.60)	232.04	782.78
5.	ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది. (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	47.00	46.25	(144.33)	231.63	792.05
6.	ఈక్విటీ షేర్ క్యాపిటల్	1026.89	1026.89	1026.89	1026.89	1026.89
7.	రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి) క్రితం సంవత్సరపు ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా	11342.50	11294.22	11316.25	11342.50	11316.25
8.	నికర విలువ	12369.39	12321.11	12343.14	12369.39	12343.14
9.	షేర్ ఉత్పత్తి శాతము	0.001	0.024	0.002	0.001	0.002
10.	ఎర్నింగ్స్ పెర్షేర్ ఆదాయము (ఒక్కొక్కటి రూ. 10/-ల చొప్పున) (అనువర్తన కొనసాగింపు మరియు నిలిపివేసిన వరకు) 1. బేసిక్ 2. డైల్యూటెడ్	0.46 0.46	0.45 0.45	(1.50) (1.50)	2.26 2.26	7.63 7.63
11.	నెట్ సేల్స్ కవరేజ్ శాతము	6.46	26.24	(9.07)	24.56	90.57
12.	బకాయి సర్వీస్ కవరేజ్ శాతము	25.15	79.68	(56.76)	57.86	587.03

గమనికలు:
1) పైన తెలిపిన ఏకీకృత ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు తేదీ: 22.05.2024న నిర్వహించిన కంపెనీ యొక్క బోర్డ్ డైరెక్టర్ల సమావేశములో ఆమోదించబడినవి.
2) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద తేదీ: 31.03.2024తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సర కాలమునకు ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక సారాంశమును స్టాక్ ఎక్స్ఛేంజీలో దాఖలు చేయడమైనది. తేదీ: 31.03.2024తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరపు మరియు కాలమునకు ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు బిఎస్ఇ యొక్క స్టాక్ ఎక్స్ఛేంజీలో మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ నందు లభ్యమగును.
3) ఆపరేటింగ్ సెగ్మెంట్‌లో తేడాల మార్పుల కారణంగా నికర లాభంలోపం, మొత్తము సమగ్ర ఆదాయం లేదా ఇతర సంబంధిత ఆర్థిక బకాయి యొక్క ప్రభావమును గమనిస్తూ మీకు వెల్లడించడమైనది.
4) Ind-AS Rules / AS Rules ప్రకారం మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ బకాయిలు లాభాల మరియు నష్టాల పద్దులో చెప్పిన పద్ధతులో వాటి ప్రభావం నిర్వహణం చేయబడినవి.

బోర్డు డైరెక్టర్ల ఆదేశానుసారం
దివ్యశక్తి లిమిటెడ్ తరఫున
(పూర్వపు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్)
సం/- (ఎమ్. హరిహర ప్రసాద్)
మేనేజింగ్ డైరెక్టర్
తేదీ: 22.05.2024
ప్రదేశము: హైదరాబాద్

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లాలో 6098 మంది అభ్యర్థులకు 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు - పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి, మే22(నినాదం న్యూస్): జూన్ 9న నిర్వహించే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 6098 మంది అభ్యర్థుల కోసం 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రూప్-1 పరీక్ష ప్రశ్నా పత్రాలు రెండు సెట్లు పరీక్షకు 2 రోజుల ముందు జిల్లాకు వస్తాయన్నారు. వాటిని వేర్వేరుగా పోలీస్ స్టేషన్ లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని పేర్కొన్నారు. పరీక్ష తేదీ నాడు ఉదయం ప్రశ్నాపత్రం సెట్ నిర్ణయించడం జరుగుతుందన్నారు. రూట్ అధికారులు పోలీస్ బందోబస్తుతో ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పరీక్షల కంటే ఒకరోజు ముందు రూట్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, పోలీస్ అధికారులు సంయుక్తంగా ప్రశ్నాపత్రాల తరలింపు రూట్ లను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద ప్రతి 100 మంది అభ్యర్థులకు ఒక్కరు చొప్పున ఐడెంటిటీ అధికారులను నియమించాలన్నారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలోకి సెల్ ఫోన్ అనుమతి ఉండదన్నారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర ఏర్పాట్లు చేయాలని సూచించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ కోసం ప్రత్యేక ఇన్విజిలేటర్ లను నియమించాలని, ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజు ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయోమెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్ అధికారి పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరగాలని, ప్రతి అంశం సీసీ కెమెరాలో రికార్డు అయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు హనుమా నాయక్, బి.గంగయ్య, ఏసీపీ క్రిష్ణ, డీఈఓ మాధవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, చీఫ్ సూప రింటెండెంట్‌లు,మునిసిపల్‌కమిషనర్‌లు,తహసీల్దార్లు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలి

ఉద్యోగుల, నిరుద్యోగుల సంక్షేమం కాంగ్రెస్ కే సాధ్యం : ముత్తినేని వీరయ్య

మిర్యాలగూడ, మే 22 (నినాదం న్యూస్) : ఈనెల 27న జరగనున్న వరంగల్ ఖమ్మం, నల్గొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ముత్తినేని వీరయ్య కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని గ్రంథాలయంలో పట్టభద్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. ఉద్యోగుల, నిరుద్యోగుల సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనని అన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం నినాదం కాంగ్రెస్ పార్టీకి సొంతమన్నారు. పట్టబద్రులు తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, తమ్మడ బోయిన అర్జున్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఏం. ఏ సలీం, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, నాగు నాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులు నెలాఖరులోగా

పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

పాలేరు మే 22(నినాదం న్యూస్): కూసుమంచి మండల: తహశీల్దార్ కార్యాలయన్ని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ఆకస్మిక తనిఖీ చేశారు. కూసుమంచి మండలానికి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్ ల గురించి తహశీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కూసుమంచి మండలంలో టీఎం33, మ్యూటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణి లో 380 దరఖాస్తులు, 15 రిజిస్ట్రేషన్ స్లాట్ లు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతిముఖ్య%శీ%గా భావించి, నెలాఖరు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కూసుమంచి లోని పిఏసీఎస్ కల్లూరిగూడెం సందర్శించి, ధాన్య కొనుగోలు గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ రైతులతో మాట్లాడారు. దాదాపు అందరు సన్నాలే పండించినట్లు, సన్నాలకు మంచి ధర వచ్చినట్లు రైతులు కలెక్టర్ కు తెలిపారు. లైసెన్స్ ట్రేడర్లు, మిల్లర్లు క్వింటాలుకి రూ. 2600 నుండి 2400 ఇచ్చి కొనుగోలు చేశారని రైతులు సంతోషంగా తెలిపారు. ధాన్య అమ్మకం విషయమై తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని రైతులు అన్నారు. ఎరువుల విషయమై రైతులను అడగగా, పెరికసింగారం లో ఎరువుల పాయింట్ ఉన్నట్లు రైతులు తెలిపారు. ఈ కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, కూసుమంచి తహసీల్దార్ సురేష్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

నూతన ప్రాంగణంలోకి యుకో బ్యాంక్ ఎం.జి. రోడ్ శాఖ

సంపాదకీయం

సమిష్టి కృషితో ముందుకు సాగాలి!

కొత్తగా కొన్ని రాష్ట్రాల్లోనూ..కేంద్రంలోనూ కొత్త ప్రభుత్వాలు ఏర్పడబోతున్న తరుణంలో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించాలి. కొత్తగా ఏర్పడే కేంద్ర ప్రభుత్వం మూసపద్ధతిలో కాకుండా దేశం పురోగమించే దిశగా ప్రణాళికలతో ముందుకు సాగాలి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, అధికా జనాభా, జిఎస్టీ వంటి సమస్యలను ప్రధానంగా తలకెత్తుకోవాలి. ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. కొత్త ప్రధాని రాష్ట్రాల సిఎంలను విశ్వాసంలోకి తీసుకుని ముందుకు సాగాలి. కలిసి పని చేయాలన్న సంకల్పాన్ని ప్రకటించాలి. తమ పార్టీ అధికారంలో లేదన్న కారణాలతో రాష్ట్రాలను చిన్నతనం చేయరాదు. ఇలా చేయడం అన్నది ప్రజలను అవమానించడమే అవుతుంది. అలాగే దేశంలోను, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న జాతీయ,ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ పాటించా ల్సిన అవసరం ఉంది. దేశాన్ని రాష్ట్రాలను ఆర్థికంగా బలోపేతం చేయడం మరచి ప్రజలకు ఉన్న డబ్బులకు తోడు లక్షల కోట్లలో అప్పులు చేసి పందేరం చేయడం, ఖాతాల్లో నగదు బదిలీ చేయడం ఆగిపోవాలి. రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు.. ఈ రెంటిని అనుసంధానిస్తూ ముందుకు సాగాలి. రాజకీయాల్లో ఏ పార్టీ అయినా హుందాగా ఉండాలి. రాజకీయాల్లో వ్యక్తిగత విద్వేషాలకు తావు ఉండరాదు. గుదిబండగా మారిన పథకాలను ఎప్పటికైనా సమీక్షించి అందుకు తగు నిర్ణయం తీసుకోవాలి. నితరంత రాయంగా డబ్బుల పందేరం లేదా పథకాలో డబ్బులు పంచడంతో ఓట్లు పొందాలన్న ఎత్తుగడలను ఇక ఎంతమాత్రం కొనసాగించరాదు. ఈ డబ్బుల పందేరాన్ని అభివృద్ధిగా చూపి ప్రచారం చేసుకోవడం కూడా సరికాదు. ఆలగే కులగణన అన్నది కులాల కుంపట్లు రగిలించడం ఖాయం. కులాల ఆధారంగా కాకుండా ఆర్థిక పరిస్థితుల ఆధారంగా గణన జరగాలి. కులరహిత సమాజాం కోసం పాటుపడాల్సిన పాలకులు, రాజకీయ నేతలు కులాల కుంపట్లను ఇంకా ప్రోత్సహిస్తున్నారు. రాజకీయాలు మొత్తం కులాల చుట్టే తిరుగుతున్నాయి. ఇందుకోసం కులాల వారీగా పథకాలు ప్రకటిస్తున్నాయి. అయితే నగదు బదిలీలు, లేదా ఇతర తాయిలాలు ప్రకటించడం దారుణం కాక మరోటి కాదు. రాజకీయ పార్టీలన్నీ ఈ సార్వత్రిక బిసిల ఎజెండా అంటూ వల్లె వేసాయి. ఏ కులం అయినా జాబితాలో మరచిపోయామా అని దివిటీ పెట్టి వెతుకుతున్నాయి. జగన్ కూడా సంక్షేమం, అభివృద్ధిని జోడిరచి డబ్బులను నేరుగా ఖాతాల్లో జమ చేయడమే అన్న విశ్లేషన ఇచ్చారు. అదే పనిగా పందేరం పథకాలకు పెద్దపీట వేస్తూ వచ్చారు. డబ్బులు పంచడమే అభివృద్ధి అన్న నినాదం ఎత్తుకున్నారు. ఇది ఎంతమాత్రం సరికాదు. ఈ విషయంలో ఇకనైనా తీరు మారాలి. ఎపిలోఎవరు అధికారం చేపట్టినా ఈ డబ్బుల పందేరంపై ఆంక్షలు విధించాల్సిందే.మౌళిక సదుపాయాలు కల్పించడం, సౌకర్యాలు కల్పించడం, ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచడం ముఖ్యం కావాలి. అభివృద్ధి నమూనా మారకుంటే రాష్ట్రం అధోగతి పాలుకకాక తప్పదు. ఈ విషయాలను గుర్తించి ప్రాంతీయ పార్టీలు పాలన సాగించాలి. అలాగే ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల సౌకర్యాలను, అవసరాలను గుర్తించి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. అప్పుల భారం పెరుగుతున్న క్రమంలో ఉచితపథకాలను తగ్గించుకోవడం ద్వారా ప్రజలపై భారం పడకుండా చూడాలి. తాగు,సాగు నీటితో పాటు, విద్యుత్, రోడ్డు వసతులను సంపూర్ణంగా అభివృద్ధి చేయాలి. విద్యా వైద్య రంగాలకు కేటాయింపులు పెంచి వసతులను మెరుగు పరచాలి. నిరుద్యోగ సమస్య మొత్తంగా పరిష్కరించకున్నా ఉపాధి అవకాశాలను పెంచాలి. అలాగే కేంద్ర రాష్ట్ర సంబంధాలు వేరు..రాజకీయ పోరాటాలు వేరని గుర్తించాలి. రాష్ట్రాలకు సంబంధించి అనేక సమస్యలను ఎప్పుడూ నిలదీయడంలోనూ వెనకడుగు వేయరాదు. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. అలాగే కేంద్ర రాష్ట్రాల మధ్య ఉన్న అధికారిక సంబంధాలు వేరు. కేంద్రం కూడా పెద్దతరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. ఇదే సందర్భంలో తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఫెడరల్ వ్యవస్థలో సిఎంలు ప్రధానిని ,కేంద్ర మంత్రులను, కేంద్ర అధికారులను కలవడం సర్వసాధారణం. ఇదే సందర్భంలో కేంద్ర రాష్ట్రాల మధ్య పన్నుల విధానంలో పారదర్శకత ఉండాలి. జిఎస్టీ విషయంలో ప్రధానంగా చర్చించాలి. ఏయే రంగగాలు కదులేవుతున్నదీ చర్చించాలి. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందగలదన్న విశ్వాసంతో కేంద్రం ముందుకు సాగాలి. అవినీతి విషయంలో కూడా ఎవరు చేసినా చట్టబద్ధంగా శిక్షకు గురి కావాల్సిందే. ఇందులో బెదిరింపు రాజకీయాలకు తావుండరాదు. ఇకపోతే పలు పెండిరగ్ ప్రాజెక్టులు, జిఎస్టీ నిధుల విడుదలకు సంబంధించి కేంద్రంతో సమస్యలు ఉండనే ఉన్నాయి. ఇవన్నీ కూడా పరిష్కరించుకోవడం సిఎంల కర్తవ్యం. ఇవన్నీ కూడా పాలనలో భాగం కావాలి. ఓ వైపు రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరిస్తూనే..దేశం పురోగమించేలా చేయూతను ఇవ్వాలి. సమిష్టి కృషికి ఈ కొత్త ప్రభుత్వం ఆదర్శం కావాల్సి ఉంది.

తక్కువ ప్రమాదకరమైన సరీసృపాలు తాబేళ్లు

ప్రపంచ తాబేలు దినోత్సవం సందర్భంగా

ప్రతి సంవత్సరం మే 23న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ తాబేలు దినోత్సవం నిర్వహించ బడుతుంది. తాబేళ్ల మనుగడపై మానవ దృష్టి సారించడానికి, వాటిని సంరక్షించేలా ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు.

1990 లో స్థాపించబడిన లాభాపేక్షలేని సంస్థ అయిన అమెరికన్ తాబేలు రెస్క్యూ (ATR) ప్రపంచ తాబేలు దినోత్సవ వేడుకలకు స్పాన్సర్ చేస్తుంది. "తాబేళ్లను కాపాడుదాం...ప్రపంచ తాబేలు దినోత్సవ అవగాహనను ప్రపంచ మంతా పంచుకుందాం" నినాదంతో కార్యక్రమాలను చేపడుతుంది. ప్రపంచంలోని పురాతన జీవుల పట్ల జ్ఞానాన్ని పెంచడానికి, ఉన్న జాతులను. కాపాడడానికి ప్రపంచ తాబేలు దినోత్సవం ప్రారంభించ బడింది. తాబేళ్లు పెంపుడు జంతువులుగా కాకుండా వన్యప్రాణులు అనే భావనను వ్యాప్తి చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా తాబేళ్ల పట్ల కారుణ్యం, తాబేళ్ళలో అక్రమ వ్యాపారాన్ని నిలువరించడం...అంతిమ లక్ష్యంగా తాబేలు దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. మొట్టమొదటి తాబేళ్లు 300 మిలియన్ సంవత్సరాల క్రితం బల్లులు, పాముల కన్నా మొసళ్ళు, పక్షులకు దగ్గరి సంబంధం ఉన్న సరీసృపాల సమూహం నుండి విడిపోయి పరిణామం చెందినట్లు చెపుతారు. అప్పటి నుండి అనేక తాబేలు జాతులు మనుగడ సాగించాయి. అయితే ఆహార పరిశ్రమ, నివాస విధ్వంసం, గ్లోబల్ వార్మింగ్ మరియు క్రూరమైన పెంపుడు జంతువుల వ్యాపారం ఫలితంగా వేగంగా కనుమరుగు అవుతున్నాయి.

తాబేలు లేదా కూర్మము మహా విష్ణువు యొక్క అవతారంగా పురాణాలు పేర్కొన్నాయి. ఇవి దృఢమైన పైకప్పుగల ప్రాచీన సరీసృపాలు. ఇవి ట్రయాసిక్ యుగం నుంచి ఎలాంటి మార్పులు లేకుండా జీవించి ఉన్న జీవులు. వీటిని అతి ఎక్కువ జీవిత కాలాన్ని కలిగియున్న జీవులుగా భావిస్తారు.

తాబేలు గుడ్లలో విటమిన్లు, ఖనిజాలు, పచ్చసొనలో చర్మం అందానికి కారణమైన విటమిన్ ఇ మరియు దృష్టికి అవసరమైన విటమిన్ ఎ ఉన్నాయి. ఈ ఆహారంలో విటమిన్ డి పెద్దలలో బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుడ్లలో బి విటమిన్లు ఉన్నాయి, ఇవి మొత్తం శరీర కార్యకలాపాలపై, ప్రధానంగా నాడీ వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ఈ ఉత్పత్తి హృదయ నాళ వ్యవస్థ కార్యకలాపాలను సాధారణీకరించే, జుట్టు, గోర్లు, దంతాలను మెరుగు పరిచే ఇతర ప్రయోజన కరమైన పదార్థాలను కలిగి ఉంటుంది. ఖనిజాల విషయాని కొస్తే, తాబేలు గుడ్లలో ఇనుము ఉంటుంది, ఇది రక్తం ఏర్పడటాన్ని ప్రోత్సహిస్తుంది. రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ ఆహారంలో మెగ్నీషియం కూడా ఉంది, ఇది గుండె కండరాల చర్యను మెరుగు పరుస్తుంది. కాల్షియం ఉండటం వల్ల ఎముక కణజాలం బలపడుతుంది. సాధారణ వాడకంతో, జీవక్రియ ప్రక్రియలు, జ్ఞాపకశక్తి, పనితీరు, మొత్తం జీవి యొక్క స్వరం మెరుగు పడతాయి. తాబేళ్ల గుడ్లలో లభించే ప్రోటీన్, కణాల పునరుద్ధరణను మెరుగు పరుస్తుంది. రోగనిరోధక శక్తిని బల పరుస్తుంది. రేడియేషన్ థెరపీ తర్వాత లేదా పెద్ద మొత్తంలో రేడియేషన్ తీసుకున్నపుడు తాబేలు ఆహారం అవసరమని చెపుతారు. రక్త ప్రసరణ, అలసట, మానసిక రుగ్మతల సమస్యల విషయంలో ఇవి వాడటం మంచిదంటారు. న్యూక్లియర్ పవర్ ప్లాంట్లలో ప్రమాదాల లిక్విడేషన్ ఫలితంగా, లేదా క్రమం తప్పకుండా సంబంధం ఉన్న రేడియేషన్ మోతాదును స్వీకరించే ఫలితంగా, రేడియేషన్ ఎక్స్‌పోజర్ పొందిన వ్యక్తులలో...రేడియేషన్ అనారోగ్యం పరిణామాలతో పోరాడటానికి గుడ్ల యొక్క నిర్దిష్ట కూర్పు సహాయ పడుతుంది. గుడ్డు పదార్థాల ప్రధాన చర్య రోగనిరోధక శక్తిని పెంచడం, ఎముక మజ్జ యొక్క పనిని ఉత్తేజ పరచడం, ఇది ఎర్ర రక్త కణాల ఏర్పాటుకు కారణ మవుతుంది.

పక్షి గుడ్ల కన్నా తాబేళ్ల గుడ్లలో పచ్చసొన ఎక్కువగా ఉంటుంది. ఒక తాబేలు గుడ్డులో 10 గ్రా ప్రోటీన్, 12 గ్రా కొవ్వు, 0.8 గ్రా కార్బోహైడ్రేట్లు, 70 గ్రా నీరు, 1.5 గ్రా బూడిద ఉంటుంది. పచ్చసొనలో విటమిన్లు ఇ, గ్రూపులు బి, ఎ, డి ఉంటాయి.

మలేషియా వంటకాల్లో, తాబేలు గుడ్లు సాంప్రదాయ జాతీయ వంటకం. అట్లాంటిక్ మహా సముద్రం ద్వీపాలలో, స్థానికులు వెదురు ఆకులతో చుట్టబడిన గుడ్లను తిని మంటల మీద కాల్చుకు తింటారు. కొన్ని తీరప్రాంత తెగలు తాబేలు గుడ్డు నూనెను కరిగించి, ఆ తరువాత, ఆహారం కోసం ఉపయోగిస్తాయి. క్యూబా, శ్రీలంక, మలేషియాలో తాబేలు గుడ్డు వంటకాలు జాతీయంగా ఉన్నాయి. నిప్పు మీద వెదురులో కాల్చిన గుడ్లు, ఆమ్లెట్‌లు, సూప్‌లు కాల్చిన వస్తువులను తయారు చేయడంలో తాబేళ్లను విరివిగా వాడతారు.

ఆహారం లేకుండా మాత్రమే కాకుండా, తాబేళ్లు నీరు లేకుండా కూడా చాలా కాలం జీవించ గలవు. వివిధ జాతుల తాబేళ్ల ఆయుర్దాయం ఒకదాని కొకటి భిన్నంగా ఉంటుంది. మారియన్ అనే తాబేలు 152 సంవత్సరాల వయస్సు వరకు, కొన్ని జాతులు అనుకూలమైన పరిస్థితులలో, 200 మరియు 300 సంవత్సరాల వరకు జీవించ గలుగుతాయి. నేడు ప్రపంచ వ్యాప్తంగా 300 జాతుల తాబేళ్లు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి.

తాబేళ్లు మానవులకు అతి తక్కువ ప్రమాదకరమైన సరీసృపాలు. వీటిలో కొన్నింటిని ఇళ్లల్లో పెంచు కోవచ్చు. ఎంచుకున్న రకానికి సంరక్షణ, ఎలాంటి ఆహారం అవసరమో తెలుసుకొని, పోషించు కోవచ్చు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

ఎపిని కలవరపెడుతున్న హింసా ఘటనలు

అధికార పార్టీ ఎమ్మెల్యే పిన్నెల్లి తీరుపై ఆందోళన

కౌంటింగ్ కోసం భారీగా భద్రతా ఏర్పాట్లు

అమరావతి:

ఎపిలో తాజా ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇవిఎంల ధ్వంసం నేరం అని తెలిసినా ఓ ఎమ్మెల్యే ఇలా తెగించడం దారుణం. అధికార పార్టీ ఎమ్మెల్యే పిన్నెల్లి తీరు రాజకీమాల్లో మాయని మచ్చగా నిలిచిపోనుంది. ఇకపోతే ఓట్ల లెక్కింపు రోజున రాష్ట్రంలో భారీగా అల్లర్లు జరుగుతాయనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పరస్పరం దాడులకు దిగే అవకాశం ఉందంటూ నిఘా విభాగం వరుస హెచ్చరికలతో చర్యలకు సిద్ధమయ్యారు. ఈ నెల 13న పోలింగ్ రోజు, ఆ తర్వాత చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాల్లో ముమ్మర గాలింపు చర్యలు మొదలయ్యాయి. మరీ ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగాలు పల్నాడు, రాయలసీమ జిల్లాల పోలీసు అధికారులను అప్రమత్తం చేశాయి. పోలింగ్ తర్వాత జరిగిన అల్లర్లను అడ్డుకోలేకపోవడం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, ఎస్పీల నుంచి ఎస్ఐల దాకా అధికారులపై ఈసీ చర్యలతో ఇప్పటి నుంచే జాగ్రత్త పడుతున్నారు. కౌంటింగ్ రోజు ఎలాంటి హింసాత్మక ఘటనలకు అవకాశంఇవ్వకుండా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగింది. ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగనుంది. అయితే తాజా ఘటనల నేపథ్యంలో ఔంటింగ్ ముగిసినా నెలాఖరు వరకూ కేంద్ర సాయుధ బలగాలను రాష్ట్రంలోనే కొనసాగించాలని సీఈసీ ఆదేశించింది. ఇప్పటికే కేంద్ర హోంశాఖ పంపిన 25 కంపెనీల ఫోర్స్....రాష్ట్రంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఉంది. కౌంటింగ్ అనంతరం అధికారంలోకి వచ్చే పార్టీ, ఓడిన పార్టీకి చెందిన శ్రేణులు పరస్పరం దాడులు చేసుకునే అవకాశం ఉందన్న నిఘా హెచ్చరికలతో ఈ బలగాలను కొనసాగిస్తున్నారు.

కొత్త ప్రభుత్వం ఏర్పాటై ప్రశాంత వాతావరణం ఏర్పడిన తర్వాతే కేంద్ర సాయుధ బలగాలు రాష్ట్రం నుంచి తిరిగి వెళ్లనున్నాయి. ఇకపోతే నిఘా వర్గాల హెచ్చరికతోపాటు పోలీసులకు అందిన సమాచారంతో మంగళవారం వేకువజాము నుంచే జిల్లాల్లో కార్డన్ సెర్చ్ మొదలైంది. సమస్యాత్మక ప్రాంతాలు, అనుమానిత వ్యక్తులు, ముఖ్యమైన కూడళ్లు, గడ్డి వాములు, పశువుల పాకలు, పండ్ల తోటలు.....ఇలా ఒకచోటంటూ లేకుండా జల్లెడ పడుతున్నారు. కత్తులు, ఇనుప రాడ్లు, కర్రలు, బరిసెలు, పేలుడు పదార్థాలు, మద్యం నిల్వలు, రికార్డుల్లేని వాహనాలు, అనుమానితుల కదలికలు ఏదీ వదిలి పెట్టడం లేదు. ఎటువంటి పత్రాలులేని 1104వాహనాలను జప్తు చేశామని, 482లీటర్ల నాటుసారా, సుమారు 480లీటర్ల నాన్ డ్యూటీ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడిరచారు. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ, గుడివాడ నియోజకవర్గాల్లో ఇంటింటికీ తిరిగి పోలీసులు తనిఖీలు సాగించారు. నూతన వ్యక్తుల సంచారంపై ఆరా తీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సమస్యాత్మక గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు, పరిసరాలు, గడ్డి వాములలో మంగళవారం సోదాలు నిర్వహించారు. మారణాయుధాల కోసం అణువణువూ గాలించారు. అనకాపల్లి జిల్లాలో పోలీసులు మంగళవారం తనిఖీలు జరిపారు. ఎటువంటి పత్రాలు లేని 119 ద్విచక్ర వాహనాలను, ఐదు ఆటోలను, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు.జిల్లాల్లో ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశించారు. ఈ ఆదేశాలతో ఎస్పీలు... జిల్లాల్లో బృందాలను ఏర్పాటుచేశారు. కౌంటింగ్ పక్రియ ముగిసేవరకూ ఎలాంటి సెలవుల్లేవంటూ సిబ్బందితో పోలీసు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా జల్లెడ పడుతున్నారు. పోల్ డే హింస జరిగిన ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించి... ప్రతి ఇల్లూ, ప్రతి మలుపులోనూ పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఎటువంటి మారణాయుధాలు ఉన్నా స్వచ్ఛందంగా ఇవ్వాలని, తాము గుర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయంటూ ఇళ్ల వద్దకెళ్లి అడుగుతున్నారు. కౌంటింగ్ హిస్టరీ షీట్స్ ఉన్న ప్రతి ఒక్కరినీ అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తున్నారు. సంఘ విద్రోహశక్తుల కదలికలపై నిఘాపెట్టి ఏ మాత్రం అనుమానం వచ్చినా అరెస్టు చేస్తున్నారు. వారిని దూరంగా ఉండే పోలీసు స్టేషన్లకు తరలిస్తున్నారు. పోలింగ్ రోజు హింసకు పాల్పడిన వేలాది మందిని వెతికేందుకు పదుల సంఖ్యలో పోలీసు బృందాలు తిరుగుతున్నాయి. రాష్ట్రం దాటి వెళ్లినవారిని సైతం రప్పించి మరీ అదుపులోకి తీసుకొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన మూడు రోజుల్లో 301 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తెలిపారు.

ధాన్యం సేకరణలో నిర్దిష్ట లక్ష్యం

చివరి గింజవరకు కొనేలా ప్రణాళిక

వరికొయ్యలను కాల్చవద్దని రైతులకు సూచన

నిజామాబాద్:

ధాన్యం సేకరణ నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ శరత్ సూచించారు. వివిధ శాఖల అధికారులు,ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు , రైస్‌మిల్లర్లతో సమీక్షించి ఆదేశాలు జారీచేశారు. ప్రణాళిక ప్రకారం రోజూవారి లక్ష్యం నిర్దేశిరచుకొని కొనుగోలు పక్రియ పూర్తి చేయాలన్నారు.ప్రతిరోజు 9వేల మెట్రిక్ టన్నుల మేర, నాలుగు రోజుల్లో కొనుగోళ్లు పూర్తిచేసేలా తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ అన్నారు. పలు కేంద్రాల వద్ద ధాన్యం కాంటా చేయాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రైతులకు పూర్తిస్థాయిలో మద్దతు ధర అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 4.33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ ఎ.శరత్ వెల్లడిరచారు. చివరి గింజను సైతం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉన్నదన్నారు. ట్యాబ్ ఎంట్రీ సకాలంలో పూర్తయితేనే రైతులకు వేగంగా బిల్లుల చెల్లింపులు జరుగుతాయన్నారు. కొనుగోలు కేంద్రానికి కొంత తక్కువ పరిమాణంలో ధాన్యం తెచ్చిన ఓ రైతు ప్రత్యేకాధికారిని కలిసి గత మూడు రోజుల నుంచి తన ధాన్యాన్ని తూకం చేయడం లేదని ఫిర్యాదు చేయడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరికొయ్యలను పొలాల్లో కాల్చడం ద్వారా అనేక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులకు సూచిస్తున్నారు.

చార్‌ధామ్ యాత్రికులకు నిరాశ

ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ మూసివేతతో ఇబ్బందులు

మే 31న తెరచుకోనున్న రిజిస్ట్రేషన్

డెహ్రాడూన్:

హిందువులు ఎంతగానో ఎదురుచూసే చార్ ధామ్ కేదార్నాథ్ ఆలయ తలుపు తెరచుకోవడంతో ప్రారంభమైంది. ఉత్తరాఖండ్‌లోని చార్ ధామ్ యాత్రకు దేశ నలుమూలల నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా భక్తులు వస్తున్నారు. ఊహించిన దానికంటే యాత్రలో భారీ సంఖ్యలో భక్తులు యాత్రకు పోటెత్తుతున్నారు. దీంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మే 31 వరకు ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను ప్రభుత్వం నిషేధించింది. చార్ ధామ్ యాత్ర కోసం హరిద్వార్, డెహ్రాడూన్‌లలో రవాణా శిబిరాలు ఏర్పాటు చేసారు. గత కొన్ని రోజులుగా ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.నాలుగు ధామ్‌లలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ మే 31 వరకు మూసివేయనున్నామని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి స్పష్టం చేశారు. దీంతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న యాత్రికులు మాత్రమే ప్రస్తుతం యాత్రకు వెళ్లగలరు. ఇటువంటి పరిస్థితిలో ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం వేచి ఉన్న భక్తులు తమరిజిస్ట్రేషన్ కోసం తదుపరి ప్రభుత్వ ఉత్తర్వుల వరకు వేచి ఉండవలసి ఉంటుంది.. మరో వారం రోజుల పాటు కోసం వేచిచూడాలి. డెహ్రాడూన్, హరిద్వార్ జిల్లాల్లో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ క్యాంపులను ఏర్పాటు చేసింది. నిత్యం భారీ సంఖ్యలో భక్తులు ఇక్కడికి చేరుకుంటున్నారు. యాత్రకు వెళ్ళడానికి ఎంత సమయం అయినా ఈ శిబిరాల్లో వేచి చూస్తున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిరది. మే 31 వరకు చార్ ధామ్ కొత్త భక్తులను ఆహ్వానించవద్దని ఆదేశాలు ఇచ్చారు. వేలాది మంది పర్యాటకులు హరిద్వార్‌లోని హోటల్ ధర్మశాలలో ఉన్నారు. రిజిస్ట్రేషన్ తెరిచే సమయం కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో హరిద్వార్ టూర్ అండ్ ట్రావెల్స్ వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



శివాలయం నల్ల పోచమ్మ ఆలయ ముఖద్వారం నిర్మాణంపై కొలను శ్రీనివాసరెడ్డితో చర్చించిన ఆలయ కమిటీ

కుత్బుల్లాపూర్, మే 22 (నినాదం న్యూస్) :
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ లోని శివాలయం – నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ ముఖద్వారం నిర్మాణం గురించి చర్చించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31, 32, 33వ డివిజన్ల లోని సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాసరావు, ఎమ్. వెంకటేశ్వర రావు, డాలినాయుడు, లక్ష్మణ, రమణ, ఎన్.బాలకృష్ణ, రామచంద్ర నాయక్, శేషుప్రసాద్, సత్యనారాయణ, సుధాకర్, సుదర్శన్, ప్రభాకర్ రెడ్డి, సాంబశివరెడ్డి, నాగభూషణం, ఉష, 31, 32, 33 డివిజన్ల ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, రాజీవ్ గృహకల్ప వాసులు పాల్గొన్నారు.

నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న బిజెపి నేతలు

-సత్కరించిన ఆలయ ధర్మకర్త ఇంద్రసేన గుప్తా

కుత్బుల్లాపూర్, మే 22 (నినాదం న్యూస్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ జీడిమెట్ల బస్ డిపో సమీపంలో వెలసిన నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవ వేడుకలకు బిజెపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, ఇతర నేతలు భానుచందర్ రావుల రాజులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త అధ్యక్షులు ఆముర ఇంద్రసేన గుప్తా బిజెపి నేతలను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా బిజెపి నేతలు వివరించారు.

నాలా అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలి

-అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్

కుత్బుల్లాపూర్, మే 22 (నినాదం న్యూస్) :
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన నాలా అభివృద్ధి పనులను డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక పార్టీ నేతలు, ఇంజనీరింగ్ ఏ ఈ తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలా అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి వర్షాకాలం ప్రారంభం లోనే ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కళ్యాణ్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయినాథ్ నేత, జిఎస్ జ్ఞాని ఈశ్వర్, సింగారం మల్లేష్, సునీల్ పాటిల్, అన్నపూర్ణ, మురళి, మహేందర్ రెడ్డి, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పేట్ బషీరాబాద్‌లో ప్రభుత్వ భూమి కబ్జాకుయత్నం

-తహసీల్దార్ ఫిర్యాదుతో పలువురిపై కేసు నమోదు

కుత్బుల్లాపూర్, మే 22 (నినాదం న్యూస్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని కుత్బుల్లాపూర్ తహసిల్దార్ పెట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కుత్బుల్లాపూర్ మండలం పెబ్బషీరాబాద్ సర్వే నెంబర్ 25/1, 25/2 లలో ఉన్న యాదిరెడ్డి బండ, రంగారెడ్డి బండ ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ భూమి ఉంది. ఇక్కడ క్వారీ గుంతలు గా ఉన్న భూమిని కొందరు కబ్జాదారులు మట్టి వేసి పూడ్చి అక్రమంగా రూములు నిర్మించి లక్షలాది రూపాయలకు విక్రయాలకు పాల్పడుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికే అనేక అనేక మార్లు రెవెన్యూ అధికారులకు పలువురీచే ఫిర్యాదులు అందాయి. ప్రభుత్వ భూములు కాపాడే విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్న తరుణంలో ఈ వ్యవహారంపై కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రెహమాన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంపంగి వెంకటేష్, ఇందిరా రెడ్డి, రామ్ రెడ్డి, ఆలకుంట సురేష్, గంగుల లక్ష్మయ్య, పసుపుల కొండయ్య, శ్రీకాంత్, బాలకృష్ణ , దంగుల లక్ష్మి, లక్ష్మమ్మ, రాములమ్మ, ముతారి సుక్కమ్మ, వలపు వెంకటమ్మ, నాగమణి, యాదమ్మ లపై పోలీసులు కేసు నమోదు చేశారు. పెట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో కొంతమంది పై ఇప్పటికే అనేకసార్లు కబ్జా కేసులో గతంలో పోలీసులు కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ వారు పెట్ బషీరాబాద్ ప్రభుత్వ భూములు కబ్జా చేసే ప్రయత్నాలు మానకొండ కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రెహమాన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుంటే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వ నిబంధనల మేరకు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్ బషీరాబాద్ సర్వేనెంబర్ 25/1, 25/2 లలోని ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటున్న వారిపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు"

అణగారిన వర్గాల హక్కులకై గలమెత్తిన గొంతుక భాగ్యరెడ్డి వర్మ

- అల్వాల్ ప్రెస్ క్లబ్‌లో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుక

అల్వాల్, మే 22 (నినాదం న్యూస్): అణగారిన వర్గాల హక్కులకై గళమెత్తిన గొంతుక, దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక, అది హిందూ ఉద్యమ నిర్మాత, విద్యాప్రదాత, దీనజన బాంధవుడు, సంఘసంస్కర్త, నిమ్న జాతి జీవన వికాస భాగ్యరేఖ, తెలంగాణ గడ్డపై ఉదయించిన భాగ్యోదయం మన మాదరి వేంకట భాగ్యరెడ్డి వర్మ అని అల్వాల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం అల్వాల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారు మాదరి భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగ్యరెడ్డివర్మ 1888 మే 22న దళిత కులంలో పుట్టారని, నిరుపేద కుటుంబం భాగ్యరెడ్డి వర్మకు తల్లిదండ్రులు పెట్టిన పేరు మాదరి వేంకట భాగయ్య. అయితే దళితులు ఈ దేశ మూలవాసులని, వారే మొదటి పాలకుడు అనే అర్థాన్ని సూచించేందుకే రెడ్డి పదాన్ని వారి కులగురువైన భాగయ్యకు రెడ్డి పదాన్ని చేర్చి 'భాగ్యరెడ్డి గా మార్చారు. తదనంతర కాలంలో హిందూ సమాజానికి భాగ్యరెడ్డివర్మ చేసిన సేవకు ఆర్య సమాజం ఆయనకు వర్మ అనే బిరుదును ప్రదానం చేసిందని తెలిపారు. కులం కారణంగా తన జాతిజనులు సామాజిక వివక్షతకు గురవుతూ నాటి హిందూ సమాజంలో అస్పృశ్యులుగా అవమానాలు పొందడం ఆయనకు బాధ కలిగించిందని, తాము అంటరానివారం కాదని ఈ దేశమూలవాసులైన ఆది హిందువులమని పేర్కొన్నాడు. దళితుల దుస్థితికి వారి అవిద్య, అజ్ఞానం, ఉదాసీనత కారణమని గ్రహించాడు. ఆది హిందువులు మూఢ నమ్మకాలకు, సాంఘిక దురాచారాలకు బలికావడం, మద్యపానం వంటి వ్యసనాలకు బానిసలు కావడం భాగ్యరెడ్డిని బాగా కలచి వేసిందన్నారు. అందుకే తన జాతి జనులలో చైతన్యం తీసుకువచ్చి వారిలో సామాజిక వికాసం కలిగించడానికి, సామాజిక సంస్కరణోద్యమాలు మొదలుపెట్టాడని, దళిత జాతి హక్కులకై, వారి ఉన్నతికి కృషి చేశారు. 'జగన్మిత్రమండలి'ని స్థాపించి అణగారిన కులాల వారు నివసిస్తున్న బస్తీలలో హరికథలు, భజన కీర్తనలు, సమావేశాలు నిర్వహిస్తూ వారిని చైతన్య పరిచాడు. అంతేకాకుండా తాను స్వయంగా శాఖాహారిగా ఉంటూ ఆ మండలి సభ్యులందరూ మద్యమాంసాలు స్వీకరించకూడదని నిబంధన పెట్టాడని వివరించారు. సందర్భంగా ఆయన చేసిన సేవలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్ క్లబ్ సలహా గారు శ్రీరాములు గౌరవాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి, ఉద్యమ కారుడు రాపర్తి చంద్రశేఖర్, స్థానిక బిజెపి నాయకుడు అనిల్ రాజ్, అధ్యక్షుడు మాక్తాల రాములు గౌడ్, పల్లె మల్లేష్, శివకుమార్, చంద్రశేఖర్, ఉపేందర్, నరసింహాలు పాల్గొన్నారు.

నిమ్నజాతుల వైతాళికుడు-భాగ్యరెడ్డి వర్మ

కోడంగల్ మే 22, నినాదం న్యూస్:
దళిత జనోద్ధారకుడు, పీడిత వర్గాల వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమాన్ని బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలతో నివాలులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ,భాగ్యనగరం నడిబొడ్డున ఉదయించిన పీడిత వర్గాల భానుడు భాగ్యరెడ్డి వర్మ యని కొనియాడారు.దళితుల అభ్యున్నతి కోసం,అంటరాని అసమానతల నిర్మూలన కోసం నిరంతరం శ్రమించిన మహోన్నతుడని గుర్తుచేశారు.దళితులు అంటరాని వారు కారని, ఆదిహిందువులని ఆనాడే అనేక సభల్లో చాటిచెప్పిన బుద్ధిజీవి యని కొనియాడారు.దళితులను అంటరాని వారిగా పరిగణించే అగ్రవర్ణాల వాళ్ళు ఈ దేశానికి మధ్య ఆసియా నుండి వలసవచ్చినవారని, అనాదిగా దళితులు ఈదేశపు మూలవాసులని చాటిచెప్పారని,గుర్తుకు చేసుకున్నారు. అంటరాని తనం,దేవదాసి జోగిని వ్యవస్థ,వంటివి నిర్మూలన కోసం నిరంతరం శ్రమించిన సంఘసంస్కర్త అన్నారు. దళితులు అజ్ఞానం, అవిద్య వల్లే అసమానతలకు, వెనకబాటుకు గురవుతాన్నారని,దళితుల కోసం,మరియు ప్రత్యేకంగా బాలికల కోసం పాఠశాలలు నెలకొల్పి విద్యనందించిన మేధాసంపన్నుడని ఈసందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. నేటి సమాజంలో యువకులు,విద్యావంతుల జాతి చైతన్యం కోసం, తమ వంతు కృషిచేయాలని,మహనీయుల ఆశయ సాధనకు కృషిచేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో కవి రచయిత మాసని వెంకటయ్య, అంబేద్కర్ యువజన సంఘం కోడంగల్ నియోజకవర్గ నాయకులు గౌరగాళ్ళ కృష్ణ మౌర్య, గండీడ్ మండలం బిఎస్పీ నాయకులు కృష్ణంరాజు,కొమ్ముర్ మైబాన్న, ఎక్కమేడ్ యస్ నర్సింహా, యస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్

మల్కాజిగిరి, మే 22(నినాదం న్యూస్):
మల్కాజిగిరి, అల్వాల్ మండలాల్లో గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు అకాడమీక్ ఇయర్ ప్రారంభం కాకముందే అడ్మిషన్ పేరిట విద్యార్థులు దగ్గర్నుండి లక్షల రూపాయలు దోపిడీ చేసుకుంటున్న విద్య అధికారులు మాత్రం స్పందించట్లేదు. జిల్లా, మండలాల వ్యాప్తంగా 01వ తరగతి నుండి 7వ తరగతి వరకు పర్మిషన్ తీసుకొని 8, 9, 10 వ తరగతి గదులు ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై కట్న చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల విద్యాధికారి సిఆర్పి మధులతకి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ ఆధ్వర్యంలో వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ పాఠశాల బిల్డింగ్స్ అపార్ట్మెంట్ లలో, డబల్ బెడ్ రూమ్ లలో పాఠశాలలు పెట్టుకున్న కూడా విద్య హక్కు చట్టానికి విరుద్ధమని తెలిసిన కూడా పర్మిషన్ ఇస్తున్న విద్య అధికారులు. విద్య హక్కు చట్టం ప్రకారం పేద బడుగు బలహీన విద్యార్థులకు 25 శాతం ఉచిత నిర్బంధ విద్య కేటాయించవలసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక బ్రాంచ్ పై పర్మిషన్ తీసుకొని కార్పొరేట్ విద్యాసంస్థలు నాలుగు నుండి పది విద్యాసంస్థలు నడుపుతున్న పట్టించుకోని విద్యాధికారులు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని లేనిపక్షంలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, జిల్లా కమిటీ సభ్య లు కె.శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంనాటికి ముందస్తు చర్యలు చేపట్టాలి

జవహర్ నగర్ మే 22 (నినాదం న్యూస్) :
మున్సిపల్ కార్పొరేషన్ వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాత ఇళ్ళను గుర్తించాలని, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్ళలోకి రాకుండా కల్వా వెంబడి వెళ్ళే విధంగా పనుల్లో వేగం పెంచాలని జవహర్ నగర్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులు విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదని, ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయాలని హెచ్చరించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వర పనులు అయ్యే విధంగా కృషి చేయాలని, ప్రజాపాలనలో మెరుగైన సేవలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ మాధవచారి, ఏఈ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీదేవీ, ఎల్లమ్మ, రజిని, నరేందర్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి, తిరుపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు భూముల్లో పాగావేస్తే పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తాం

జవహర్ నగర్ మే 22 (నినాదం న్యూస్) మున్సిపల్ కార్పొరేషన్ సర్కారు జాగాలో గుడిసెలు వేస్తూ దర్జాగా కబ్జాచేద్దామని చూస్తున్న అక్రమార్కులను సహించబోమని, పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని కాప్రా తహశీల్దార్ సుచరిత హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్ అరుంధతినగర్ లోని సర్వే నెం. 867, 868, 810లో అక్రమంగా నిర్మించిన ఇళ్ళను, గుడిసెలను తహశీల్దార్ సుచరిత ఆధ్వర్యంలో జవహర్ నగర్ పోలీసుల సహాయంతో బుధవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కొల్లగొట్టాలని చూస్తున్న వారిని వదిలిపెట్టబోమని, అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని అన్నారు. అరుంధతినగర్లో వెలసిన గుడిసెలు, ఇళ్ళను రెవెన్యూ సిబ్బందితో కలిసి నేలమట్టం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ నాగరాజు, అడ్మిన్ఎస్సై ఇద్రీస్అలీ, ఎస్సై అనిల్ కుమార్ యాదవ్, అనిల్ రెడ్డి , కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి , డిప్యూటీ తహశీల్దార్ రాధిక, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతలు సహాయం

కారేపల్లి, మే 22 (నినాదం న్యూస్):
ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్దమ్మ బాబు కుటుంబాన్ని పరామర్శించి వారి పెద్దకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా వాణిజ్య శాఖ ఉపాధ్యక్షుడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురేందర్ మణియర్, మండల ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ చేతుల మీదుగా బియ్యం మరియు ఆర్థిక సహాయం ఐదు వేలు నగదు అందించారు. అదేవిధంగా భరత్ నగర్ కాలనీకి చెందిన తొగర రాజా సుతారి పనులకు వెళ్లి ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి చెయ్యి ఫ్రాక్చర్ అయి జీవనోపాధి భారంగా ఉండడంతో వారి పరిస్థితిని తెలుసుకొని తొగర రాజా తో పాటు వారి కుటుంబాన్ని పరామర్శించి మేదరి టోనీ చేతుల మీదుగా ఆర్థిక సహాయం ఐదు వేలు అందించారు.

ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు పొలగాని శ్రీను, మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్, కో ఆప్షన్ మెంబర్ హనీఫ్, జిల్లా మైనారిటీ నాయకులు ఎస్.కె షేర్, సీనియర్ నాయకులు ఏండి యాకూబ్ అలీ, గడ్డమీద రామారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసిని లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మే 22(నినాదం న్యూస్):
మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణా నగర్ కృపా కాంప్లెక్స్ కి చెందిన సాఫ్వన్ సబేర్ అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి రూ.1 లక్షా 50 వేల చెక్కును బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ రాధా జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, జేఏసీ వెంకన్న, వెంకటేష్ యాదవ్, శ్రీకాంత్, మణిరత్నం, ఆకారం సాయి, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ నావిగేటర్స్ కన్సల్టెన్సీ కంపెనీ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

కాప్రా, మే 22(నినాదం న్యూస్):
ఏఎస్ రావు నగర్‌లో గ్లోబల్ నావిగేటర్స్ కన్సల్టెన్సీ కంపెనీ నీ బుధవారం ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బయట దేశాలకు వెళ్లి చదువుకోవడానికి ఇలాంటి కన్సల్టెన్సీ ఉపయోగపడు తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

- ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదు
- శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్

చేవెళ్ల మే 22 (నినాదం న్యూస్):-
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజక వర్గం శంకర్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ కార్యదర్శులతో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ.... శంకర్ పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు గ్రామ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,మంచినీటి, నర్సరీ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.గ్రామాలలో ఇంటి పన్నులు వృత్తి పన్నులు ఎప్పటికప్పుడు వసూలు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని,సమీక్ష సమావేశాలకు ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు.ఈ సమావేశం లో... ప్రత్యేక అధికారులు,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

అభిమానికి పుట్టినరోజు వేడుకలు జరిపిన తుమ్మల

పెనుబల్లి మే 22 (నినాదం న్యూస్):
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో తన అభిమాని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం కర్రలపాడు గ్రామం చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల రాజా జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలంలో తుమ్మలకు ముఖ్య అనుచరుడుగా ఉంటూ.... అనేక సేవా కార్యక్రమాలు పాల్గొంటూ రాజకీయాల్లో తుమ్మల తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్య కలాపాలలో చురుకుగా పాల్గొంటూ...తుమ్మల పై ఉన్న అభిమానాన్ని చాటుకు న్నాడు.. గండుగులపల్లి గ్రామంలో తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో తమ అభిమాని పుట్టినరోజు సందర్భంగా తుమ్మలస్వయంగా కేక్ కట్ చేసి తినిపించడంతో అభిమానులు పేర్కొన్నారు.

లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

• జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం, మే 22, (నినాదం న్యూస్):
లోకసభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. లోకసభ ఓట్ల లెక్కింపును ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. లోకసభ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల 7, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు ఒకటి, మొత్తం 8 హాళ్లు ఏర్పాటుచేసినట్లు, ఒక్కో హాల్లో 14 టేబుళ్ల చొప్పున, ఒక్క ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 355 పోలింగ్ కేంద్రాలు వున్నందున అక్కడ 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. పోటీచేసిన అభ్యర్థులు 117 మంది ఏజెంట్ల ను నియమించవచ్చని, ఏజెంట్ల వివరాలు ఫారం 18 లో సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెంట్ల వివరాలు గురువారం సాయంత్రం లోగా సమర్పించాలన్నారు. జూన్ 4 న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని, ఉదయం 5 గంటలకు ఇవిఎం స్ట్రాంగ్ రూంలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ అభ్యర్థుల సమక్షంలో తెరవడం జరుగుతుందని ఆయన అన్నారు. పోటీ అభ్యర్థులు, చీఫ్ ఏజంట్లు సమయానికికౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6.30 గంటలకల్లా కౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. ఏజెంట్లు పాసుల కొరకు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవ్వాలన్నారు. కౌంటింగ్ కేంద్రం లోకి మొబైల్ ఫోన్ల అనుమతి లేదని ఆయన అన్నారు. ఈ నెల 13న పోలింగ్ అనంతరం ఇవిఎం యంత్రాలను శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ కు తరలించి, 3 అంచెల పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు స్ట్రాంగ్ రూంలను సందర్శించవచ్చని ఆయన అన్నారు. వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 27 న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 83879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదైనట్లు, జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నట్లు ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ల ద్వారా పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ కొరకు రిజర్వ్ తో సహా 129 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. 15 సెక్టార్ లు ఏర్పాటుచేసి, తహశీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించినట్లు ఆయన అన్నారు. ఈ నెల 26న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటుచేయనున్నట్లు, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండ లోని స్ట్రాంగ్ రూంకు పంపనున్నట్లు, కౌంటింగ్ జూన్ 5 న నల్గొండలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు, నోటా తో కలుపుకుని 53 ఉన్నట్లు, ప్రాధాన్యత క్రమంగా తమ ఓటును వేయాల్సి ఉంటుందని, ఓటు వేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, పోటీ అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులతో జర జాగ్రత్త

-తునికాకు వ్యాపారులు కాంట్రాక్టర్లకు ఎస్పి సూచన

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) :
తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత అటవీ ప్రాంతాల్లోకి తునికాకు సేకరణ పనులపై వెళ్లే వ్యాపారులు, కాంట్రాక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం ఎస్పి రోహిత్ రాజ్ సూచన చేశారు. బుధవారం తునికాకు వ్యాపారులు, కాంట్రాక్టర్లతో ఎస్పి సమావేశమైనారు. ఈ సందర్భంగా నిషేధిత సిపిఐ మావోయిస్టుల వలన తునికాకు వ్యాపారులకు ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని వారికి సూచించారు. నిషేధిత మావోయిస్టుల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. పరోక్షంగానైనా, ప్రత్యక్షంగానైనా మావోయిస్టులకు సహకారం అందించినట్లు తెలిస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్పి హెచ్చరించారు. ఆదివాసీ ప్రజలకు నష్టం వాటిల్లకుండా, వారి సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు.

నెలాఖరుకు ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం

-కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మే 22(నినాదం న్యూస్):
ధరణి పెండింగ్ దరఖాస్తులు నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కూసుమంచి తహశీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలానికి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్ ల గురించి తహశీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కూసుమంచి మండలంలో టీఎం33, మ్యూటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణి లో 380 దరఖాస్తులు, 15 రిజిస్ట్రేషన్ స్లాట్ లు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతిముఖ్య%శీ%గా భావించి, నెలాఖరు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కూసుమంచి లోని పిఏసీఎస్ కల్లూరిగూడెం సందర్శించి, ధాన్య కొనుగోలు గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ రైతులతో మాట్లాడారు. దాదాపు అందరు సన్నాలే పండించినట్లు, సన్నాలకు మంచి ధర వచ్చినట్లు రైతులు కలెక్టర్ కు తెలిపారు. లైసెన్స్ ట్రేడర్లు, మిల్లర్లు క్వింటాలుకి రూ. 2,400 నుండి 2,600 వరకు కొనుగోలు చేశారని రైతులు సంతోషంగా తెలిపారు.ధాన్య అమ్మకం విషయమై తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని రైతులు అన్నారు. ఎరువుల విషయమై రైతులను అడగగా, పెరికసింగారం లో ఎరువుల పాయింట్ ఉన్నట్లు రైతులు తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, కూసుమంచి తహసీల్దార్ సురేష్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు

గ్రూప్ వన్, గ్రూప్ టు అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించండి

-పివైయల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్

ఖమ్మం మే 22, (నినాదం న్యూస్):
గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో నష్టపోయిన గ్రూపు 1, గ్రూప్ 2 అభ్యర్థులకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, లక్ష అరవై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తామని నాటి పిసిసి అధ్యక్షులు,నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, దానిని వెంటనే నిలబెట్టుకోవాలనీ పి వై యల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాల నుండి అభ్యర్థులు ఉద్యోగాలు రాక నిరుద్యోగ భృతి లేక దిక్కుతోచని పరిస్థితిలలో కాయ కష్టం చేస్తూ జీవిస్తున్నారని,పని చేద్దామన్న పని దొరకక నానా అవస్థలు పడుతున్నారని, ఎంతోమంది యువతి యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇలాంటివి షాదఫు టనలు మరెన్ని జరిగే ప్రమాదమున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి, ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, నిరుద్యోగ యువకులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రాయల వెంకట శేషగిరిరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు

ఖమ్మం ప్రతినిధి మే 22 (నినాదం న్యూస్) :
ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు యశోద హాస్పిటల్ లో అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి మధిర, కోదాడ మాజీ ఎమ్మెల్యేలు కొండబాల కోటేశ్వరరావు, భాస్కరరావు లు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వారు ఆయన కుటుంబానికి సానుభూతి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాయల వేంకట శేషగిరిరావు కుమారులు రఘు, రేవంత్ లు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించండి

ఇల్లందు,మే22(నినాదం న్యూస్):
తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తీన్మార్ మల్లన్న టీం కో కన్వీనర్ నిట్ట సుదర్శన్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.బుధవారం నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలంలో పలు గ్రామాల్లో పట్టబదులను కలిసి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి చట్టసభల్లోకి పంపాలని కోరారు.టేకులపల్లి మండల అధ్యక్షుడు యనగంటి శ్రీకాంత్,భూక్యా అనిల్,ఎమ్మెల్సీ ఎన్నికల టీం సభ్యులు దాట్ల శ్రీను,తూర్పటి కరుణాకర్,హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్

ఖమ్మం ప్రతినిధి , చింతకాని మే 22(నినాదం న్యూస్):
చింతకాని మండల స్థాయి ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నాగలవంచ గ్రామంలోని మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి - బసవయ్య ఇంటి ఆవరణ నందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఎమ్మెల్సీ ఎన్నికల మధిర ఇంచార్జి, ఖమ్మం పట్టణ అధ్యక్షులు ఎస్ కే జావిద్ నాయకులు మాట్లాడుతూ.నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ తీన్మార్ మల్లన్న ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొరారు. తీన్మార్ మల్లన్న ను గెలిపించి చట్టసభలలోకి పంపిస్తే మన గొంతుకై వినిపిస్తాడు నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలబడతారు. మన సమస్యను పరిష్కార దిశగా ఆలోచించగల దిటైన నాయకత్వం కలిగిన నాయకుడు మన మల్లన్న అని అన్నారు .గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడిల పరిపాలనకు వ్యతిరేకంగా కెసిఆర్ కేటీఆర్ లను ముచ్చమటలు పట్టించి గడియ తలుపులు బద్దలు కొట్టే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఎక్కుపెట్టిన నాయకుడు మన తీన్మార్ మల్లన్న అని, అలాంటి నాయకత్వం కలిగిన నాయకుడని చట్టసభలకు పంపించి మన గొంతుకను వినిపించుకుందామన్నారు. ఇండియా కూటమి బలపరిచిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు ఖమ్మం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శిలు , మదుపల్లి గోపాల్ రావు,అవులూరి మల్లికార్జున్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, ఆలస్యం నాగయ్య, కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల కట్టడికి 21 జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలు

ఖమ్మం ప్రతినిధి మే 22.(నినాదం న్యూస్):
నకిలీ,కల్తీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ, విత్తన కార్పొరేషన్, పోలీసు బలగాలతో 21 జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో, ఏజెంట్లు,మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంటుందన్నారు. తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. ప్రధానంగా గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అదే విధంగా ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు కాని, మండల వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాలు జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సమాచారం వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలిపారు. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్టు తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణాదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. నగరంతో పాటు మండలల్లో టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ వుంటుందన్నారు.

క్షణం నిర్లక్ష్యం... ఓ నిండు ప్రాణం బలి

ఊపిరి ఆడక కార్‌లో చిన్నారి మృతి

మణుగూరు మే 22(నినాదం న్యూస్) : క్షణం నిర్లక్ష్యంతో ఓ నిండు ప్రాణం బలైన సంఘటన మణుగూరు మండలం సాంబయ్య గూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాలు ప్రకారం పార్కు చేసిన కారులో ఐదేళ్ల చిన్నారి ఆడుకుంటూ కారు దగ్గరికి వెళ్లి కారు ఎక్కి డోర్ క్లోజ్ చేసుకోగా, వెంటనే కారు డోర్ లాక్ పడటంతో ఊపిరాడిగా చిన్నారి మృతి చెందింది. ఈ సంఘటన అనంతరం తల్లిదండ్రులు చిన్నారి కోసం వెతుక్కుంటూ ఊరంతా వెతికిన ఎక్కడా కనిపించకపోవడంతో అనుమానం వచ్చి కారులో వెతకగా కారులో చిన్నారి మృతి చెంది ఉన్నట్లు తల్లిదండ్రులు గుర్తించినట్లు గ్రామస్తులు తెలిపారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యంతో ఓ నిండు ప్రాణం బలైపోయిన సంఘటనతో సాంబయ్య గూడెం గ్రామంలో విషాదఛాయలు అమలు ఉన్నాయి. మృతి చెందిన చిన్నారి సాయి నికిత తండ్రి ఇటుక పని నిమిత్తమై పొలానికి వెళ్ళగా ఆయన తిరిగి వచ్చేసరికి మధ్యాహ్నం సమయం కావడంతో, ఉదయం నుంచి ఆ చిన్నారి కోసం వెతుకుతున్న తల్లి ఊరంతా గాలిచ్చిన ఎక్కడా కనిపించకపోవడంతో అనుమానం వచ్చి కారులో చూడగా స్పృహ తప్పి పడిపోయింది వెంటనే కారు డోర్ ఓపెన్ చేసి మణుగూరు వైద్యశాలకు తరలించిగా అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే సంఘటన స్థలంలో మృతురాలు తల్లిదండ్రులను బాధితులను పరామర్శించి వారిని ఓదార్చారు అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

మొదటి ప్రాధన్యత ఓటుతో ప్రేమెందర్‌రెడ్డిని గెలిపించాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) : మొదటి ప్రాధాన్యత ఓటుతో ఖమ్మం- నల్లగొండ ం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ ఎర్రం మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రైసుపేట కాలనీ, విజయకాలని, పాతచర్ల, గణేష్‌నగర్, చర్ల టౌన్‌లోని పలువురు పట్టభద్రులను కలసి కరపత్రాలను పంచి మొదటి ప్రధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి నిజమైన ప్రశ్నించే గొంతు అన్నారు. మండలిలోకి పంపితే గ్రాడ్యుయేట్స్‌కి న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయని, అది ప్రశ్నించే గొంతు కాదని అమాయకులను బెదిరించే గొంతు అని ఆరోపించారు. రెండుసార్లు అవకాశం ఇచ్చినా పట్టభద్రులకు పల్లా ఏమి చేయలేక పోయారని, మళ్ళీ అలాంటి వారికి అవకాశం ఇస్తే గ్రాడ్యుయేట్స్‌కి అన్యాయం జరుగుతుందన్నారు. గ్రాడ్యుయేట్స్ అందరూ ఆలోచించి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ గొలకోటి త్రినాధరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్, మండల అధ్యక్షుడు నక్క కన్నారావు, ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణచందు, యడవల్లి శేషగిరి, చింతూరి విశ్వనాదం, చిడెం జగన్, బందా మధు, ముత్తారం శ్రీనివాసాచారి, యువమోర్చా నాయకులు నల్లూరి ఉదయ్, గుమ్మల వేణు, దినసరపు తరుణ్ రెడ్డి, కొంగూరి రాజా, సోమరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మలకు బియ్యం వితరణ

కారేపల్లి, మే 22 (నినాదం న్యూస్):
సింగరేణి గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పెద్దమ్మ బాబు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మృతుడు దశదినకర్మలకు యాబ్చే కేజీల బియ్యాన్ని మైనార్టీ జిల్లా నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ షేక్ గౌసుద్దీన్ వారి కుటుంబానికి వితరణగా అందించారు. అనంతరం ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు డొంకెన రవీందర్, ఎండి కలియుల్లా ఖాన్, ఎస్ కే అబ్దుల్వాహీద్, తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమందుల నాగరాజు, హమాలి సంఘం నాయకులు తురక రాంబాబు, జూపల్లి వెంకన్న, గోపి, రామారావు, విజయ్, కృష్ణ, సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

చిరు వ్యాపారులను ఆదుకోండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్

ఖమ్మం మే 22, (నినాదం న్యూస్):
ఖమ్మం నగరంలో చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయానికి చిరువ్యాపారులు -నోచుకోవడం లేదని ఆయన తెలిపారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో బి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన చిరు వ్యాపారుల సమావేశంలో మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ రంగం విస్తరించిన తర్వాత చిరు వ్యాపారులకు జీవనోపాధి కరువవుతుందన్నారు. చిరు వ్యాపారులకు ఎటువంటి హామీ లేకుండా ప్రభుత్వమే -బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్కార్డులు అందజేయాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. చిరు వ్యాపారుల కుటుంబాలను సిపిఐ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో చిరు వ్యాపారుల సంఘం నాయకులు యూసఫ్, షాహబాద్, కరంసింగ్, కామేష్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై దశల వారి ఆందోళనలు

ఇల్లందు,మే22(నినాదం న్యూస్):
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు దశలవారీగా ఆందోళనకు సిద్ధం అవుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ షావలి పిలుపునిచ్చారు.ఈ నెల 28న హైదరాబాద్ లో సోలార్ చర్చల్లో సింగరేణి అధికారులు పాల్గొనాలని కోరారు.23 నుండి వినతిపత్రాలు,జూన్ నెలలో జిఎం,పిఓ ఆఫీసుల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నామని హెచ్చరించారు. బుధవారం సిఎస్ పి రైల్వేసైడింగ్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు పాల్గొని మాట్లాడారు.సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీ యదేచ్ఛగా జరుగుతుందన్నారు.ఏడు సంవత్సరాలుగా సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెరగలేదని, మూడు సంవత్సరాలు సీఎం పీఎఫ్ లెక్కలేవని,డ్యూటీకి రాకపోతే పెనాల్టీలు వసూలు చేయడం సరి కాదన్నారు.ముఖ్యమంత్రి వెంటనే జీతాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాయకులు రాంబాబు,యాకూబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలి

ఆళ్లపల్లి మే 22 నినాదం న్యూస్:
ఈనెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు కోరారు. మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం, సింగారం గ్రామంలో ఓటర్లను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డిని శాసనమండలికి పంపేందుకు పట్టభద్రుల మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. బిట్స్ పిలానీలో ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తి ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని ఆయనకు కెసిఆర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారన్నారు. రాకేష్ రెడ్డిని గెలిపించుకుంటే నిరుద్యోగులు ఉద్యోగుల, సమస్యలపై ప్రశ్నిస్తారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కొమరం సతీష్, తదితరులు పాల్గొన్నారు

తాడిచెర్లలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన

మల్హార్, మే 22(నినాదం న్యూస్): మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామదేవతలు శ్రీబొడ్రాయి, శ్రీదేవి,భూదేవి,పోచమ్మ, పోతు రాజుల విగ్రహ పునం ప్రతిష్టాపన చేసి సంవత్సరం గడిచిన సందర్భంగా గ్రామదేవతల మారు కొలుపుకు నకు ముఖ్యఅతిథులుగా గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి గ్రామస్తులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాడిచేర్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, అలాగే తాడిచేర్ల టు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి అటవీ ప్రాంతం గుండా రహదారి ఏర్పాటు చేస్తామని, సాధ్యమైనంత తొందరగా డేంజర్ జోన్ ప్రాంతంలో ఉన్న ఇండ్లు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్హార్ రావు మండల జడ్పిటిసి ఐత కోమల రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య మరియు ఇందారపు ప్రభాకర్, బొబ్బిలి రాజు,ఇందారపు సాగర్, తుంగపల్లి సాత్విక్, కేసరపు సురేందర్,గుగ్గిళ్ళ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కెఆర్ నాగరాజుని కలిసిన
గుడిబోయిన సారంగపాణి

వరంగల్ జిల్లా ప్రతినిధి మే 22(నినాదంన్యూస్): కాంగ్రెస్ పార్టీ మత్స్య విభాగం వరంగల్ జిల్లా చైర్మన్‌గా వర్ధన్నపేట పట్టణానికి చెందిన గుడిబోయిన సారంగపాణి నియమితులైన సందర్భంగా బుధవారం హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఎమ్మెల్యే నాగరాజు సారంగపాణికి అభినందనలు తెలిపి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం సారంగపాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మత్స్య విభాగం జిల్లా చైర్మన్‌గా నియామకం అయిన తనకు ఎమ్మెల్యే నాగరాజు తమ సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు.

పెద్దల సభకు
గద్దలను పంపొద్దు

మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్

నూతనకల్, మే 22 (నినాదం న్యూస్): విలువలతో కూడిన పెద్దల సభకు గద్దలను కాకుండా ప్రజలకు సేవ చేసి మనస్తత్వం ఉన్న రాకేష్ రెడ్డిని గెలిపించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం ఎన్నికలో భాగంగా మండల కేంద్రంలోని ప్రచారం నిర్వహించారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిశీలకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య ముసుగులో బ్లాక్‌మెయిల్ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రశ్నించే గొంతుక ఎంచుకోవాలని మొదటి ప్రధాన్యం ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, సురేందర్ నాయక్, సాయిలు గౌడ్,తిరుమల రావు, సాగర్ , విజయ్, నాగు నాయక్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాకర్‌తో కలిసి
ముచ్చటించిన ప్రేమేందర్ రెడ్డి

ఒకసారి అవకాశం ఇవ్వండి పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తా..

కోదాడ,మే 22(నినాదం న్యూస్): ఒక్కసారి అవకాశం ఇస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక బైపాస్ గ్రౌండ్ లో మార్నింగ్ వాకర్స్ తో కలిసి వాకింగ్ చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని ఆయన కోరారు.మొదటి ప్రాధాన్యత ఓటు నాకు వేసినట్లయితే మీ పక్షాన పోరాడుతానని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులను నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి,బిజేపి రాష్ట్ర నాయకులు డా,, ఎం అంజి యాదవ్,అక్కిరాజు యశ్వంత్ బోలిశెట్టి కృష్ణయ్య,నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు,సాతులూరి హనుమంతరావు, ఓరుగంటి కిట్టు,కవిత తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించగలరు

నీటిపారుదల శాఖ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) సత్యనారాయణ

కోదాడ మే 22(నినాదం న్యూస్): బాగా కష్టపడి చదివితేనే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సునాయాసంగా సాధించగలిగరని నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) సత్యనారాయణ అన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (అస్క్),కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ముగింపు సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)సత్యనారాయణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులు ఈదశలోనే ఒక ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని బాగా కష్టపడి చదివితేనే ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత స్థానానికి చేరగలుగుతారని అన్నారు.అస్క్ ఆధ్వర్యంలో ఈ కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి గత 12 సంవత్సరాలుగా బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు కోచింగ్ సెంటర్ ద్వారా విద్యను అందించడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు.అస్క్ అధ్యక్షులు బల్గూరి స్నేహదుర్గయ్య

అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అస్క్ వ్యవస్థాపకులు బల్గూరి దుర్గయ్య (ఏఈ),ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు,కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి,బొడ్డు హుస్సేన్,పిడమర్తి వెంకటేశ్వర్లు,నందిపాటి సైదులు,అమరబోయిన వెంకటరత్నం, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు,చెరుకుపల్లి కిరణ్,కే కన్నయ్య,షరీఫ్,నటరాజ్, త్రివేణి,కే శ్రీకాంత్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 60% సబ్సిడీతో జీలుగ విత్తనాలు

మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ

కాటారం మే 22 నినాదం న్యూస్): కాటారం మండల రైతులకు 60% సబ్సిడిపై జీలుగ విత్తనాలు పంపిణి చేయడానికి, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కాటారం వద్ద బస్తాలు అందుబాటులో ఉంచడం జరిగిందని కాటారం మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. 30 కిలోల బస్తా పూర్తి ధర రూ. 2,790, సబ్సిడిపై రైతు చెల్లించ వలసిన ధర రూ. 1,116 అని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్, పట్టా పాస్ బుక్ తో రైతు వేదిక వద్ద ఏఇఓతో పర్మిట్ నెంబర్ తీసుకోని, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కార్యాలయంలో బస్తాలు తీసుకోవాలని తెలిపారు.జీలుగ

విత్తనాలు వాడి భూసారం పెంచుకొవచ్చని, రసాయన ఎరువుల ఖర్చును తగ్గించవచ్చాన్నారు. అదేవిధంగా యాసంగిలో వరి వేసిన రైతులు, పంట కోత అనంతరం మిగిలిన వరి కొయ్యలను నేలలోనే ఖచ్చితంగా కలియదున్ని భూసారం పెంచుకోవాలన్నారు.కలియదున్నిన తరువాత త్వరగా కుళ్ళడానికి 3 బస్తాలు సింగిల్ సూపర్ పాస్ఫెట్ వాడాలని అన్నారు. అలాకాకుండా వరి కొయ్యలు కాల్చితే భూములు చౌడుగా మారుతాయని, కావున ఏ ఒక్క రైతు కూడా వరి కొయ్యలు కాల్చకూడదని సూచించారు.

ఎన్నిక నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రంలో
అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే22 (నినాదం న్యూస్): వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టపద్రుల ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణలో భాగంగా కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాన్ని ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శాసనమండలి పోలింగ్ ప్రక్రియపై బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 12535 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగానికి 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 19 మంది పిఓలు 19 మంది ఏపిఓలు, 38 మంది ఓపిఓలు, 16 మంది మైక్రో అబ్సర్వర్స్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని అన్నారు. ఈ నెల 26న ఎన్నికల మెటీరియల్ పంపిణీ, 27న రిసెప్షన్ సెంటర్ ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెటీరియల్ పంపిణీకి, స్వీకరణకు నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ 26, 27 తేదీల్లో సిబ్బందికి త్రాగునీరు, వైద్య శిభిరం, అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఎలాంటి లోటుపాట్లుకు తావు లేకుండా పక్కాగా, పకడ్బందీగా పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయాలని, అలాగే 27న స్వీకరించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా పరిశీలన చేయాలని సంబందిత నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 26వ తేదీన మెటీరియల్ తీసుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుని పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్. ముగిసిన తదుపరి రిసెప్షన్ కేంద్రం నుండి పటిష్ఠ భద్రత, పోలీస్ ఎస్కార్ట్ తో నల్గొండ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి క్లోజ్డ్ వాహనంలో తరలించనున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు వస్తే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్,మత్స్య శాఖ అధికారి అవినాష్, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితం

కాంగ్రెస్ నాయకులు గింజుపల్లి రమేష్

కోదాడ,మే 22(నినాదం న్యూస్): మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిపై బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని అనంతగిరి కాంగ్రెస్ మండల నాయకుడు గింజుపల్లి రమేష్ అన్నారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... సీఎం రేసులో ఉన్నానని చెప్పడానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపించారని అర్థంలేని ఆరోపణలు చేయడం, నిజాయితీగల మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పై నిందలు వేయడం తగదన్నారు. దేశ సేవ చేసిన వ్యక్తిపై ఇటువంటి చిల్లర ఆరోపణలు మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై కావాలని పనిగట్టుకుని బిజెపి పార్టీ వారు విమర్శలు చేస్తున్నారని, ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి చెప్పాలని డిమాండ్ చేశారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎమ్మెల్సీ ఎన్నికల పరకాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ వొడితల ప్రణవ్ పిలుపు

వరంగల్ జిల్లా ప్రతినిధి మే 22 (నినాదం న్యూస్) : పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారము బుధవారం గీసుగొండ మండలం మరియాపురం గ్రామంలోని నక్షత్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కో- ఆర్డినేటర్ వొడితల ప్రణవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కో- ఆర్డినేటర్ వొడితల ప్రణవ్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ గేలుపునకు పనిచేసిన అనుభవంతో ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కూడా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి

పట్టభద్రుల ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసేలా కృషిచేసి గీసుగొండ మండలం నుండి అధిక మెజార్టీ ఇచ్చి మన ఎమ్మెల్యే గౌరవాన్ని నిలపాలని కోరారు. కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, టీ పి సి సి కో- ఆర్డినేటర్ గాదె దయాకర్, జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమీ లేదని అందుకే గత శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రజలు ఓడించాలని, పార్లమెంటు ఎన్నికలలో కూడా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పట్టభద్రులు మేధావులు ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ఉత్సాహంగా ఉండాలని ప్రతి ఓటర్ ను కలిసి వాస్తవాలు తెలియజేసి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 15,16వ డివిజన్లో అధ్యక్షులు కొండేటి కోమురా రెడ్డి, దుపాకి సంతోష్, మండలం మహిళా అధ్యక్షురాలు కవిత, మండల, డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పట్టభద్రుల బూత్ ఇన్చార్జులు, గ్రామ, పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపు

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

వరంగల్ జిల్లా ప్రతినిధి మే 22 (నినాదం న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ సమాజం, మేధావులు ఆలోచించి ఓటు వేయాలని,చట్టసభల్లో నిజాయితీతో కూడిన తెలంగాణ గళం వినిపించాలంటే. ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన బిడ్డ, బిట్స్ పిలానీలో చదివిన విద్యాధికుడైన ఏనుగుల రాకేశ్ రెడ్డి కె మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జెడ్పి చైర్మన్,ఎంపీ అభ్యర్థి మారేపెల్లి సుధీర్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు.నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న 15 వేల పట్టభద్రులను బిఆర్ఎస్ శ్రేణులు వారిని ప్రత్యక్షంగా కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గమనించాలని అన్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలను, మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతి క్లస్టర్‌లో ఉన్న గ్రామాలకు ఆ గ్రామాల్లో ఉన్న వారిని భాద్యులను చేస్తూ ఇంచార్జిలను నియమించాలన్నారు.ప్రతి ఓటరును కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు.ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదని అన్నారు.

జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం

కోదాడ,మే 22(నినాదం న్యూస్): అనంతగిరి మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన బియ్యాల కార్తీక్ తన జన్మదినం పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని అమ్మా నాన్న అనాధ ఆశ్రమంలో ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం బుధవా రం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ అనాధా శ్రమంలో చేరిన పిల్లలకు స్వచ్ఛమైన ప్రేమను పంచడంతోపాటు మంచి జీవితాన్ని అందించిన శనగల రాధాకృష్ణ బృందంకు కృత జ్ఞతలు తెలిపారు.అనాధ పిల్లలను తమకు అప్పగిస్తే వారికి మంచిజీవితం అందిస్తాము అంటూ భరోసిస్తు అభినందనీయం అన్నారు.

తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలపండి

కాంగ్రెస్ నాయకులు విజయ్ నాయక్

డోర్నకల్ మే 22(నినాదం న్యూస్): నల్గొండ,వరంగల్, ఖమ్మం గ్రాడ్యుయేషన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను విద్యావంతులు మేధావులు అన్ని వర్గాల గ్రాడ్యుయేషన్లు సంపూర్ణ మద్దతు తెలుపుతూ వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈరోజు మరిపెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రాడ్యుయేషన్ విద్యార్థులు మీడియా సమావేశం,నిర్వహించి మండల కేంద్రం లో జరిగే తీన్మార్ మల్లన్న మీటింగ్ ను విజయవంతం చేసి ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎలక్షన్లో పాల్గొని ప్రశ్నించే గొంతుకైనా తీన్మార్ మల్లన్న ను పెద్దల సభలో పంపించే విధంగా, కాంగ్రెస్ పార్టీతోనే సంపూర్ణ పరిపాలన జరుగుతుంది అది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి చెందుతుంది. అదేవిధంగా డోర్నకల్ ఎంఎల్ఏ డాక్టర్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు చెందుతూ గ్రాడ్యుయేషన్ విద్యారులకు రాబోయే నోటిఫికేషన్‌లో ఉద్యోగాలు భర్తీ చేస్తారని ఈ ప్రెస్‌మీట్‌లో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు జరుపుల విజయ్ నాయక్, రవీందర్ నాయక్, మహబూబాబాద్ జిల్లా సీనియర్ నాయకులు బాణోత్ రమేష్ నాయక్,బోడ రవి నాయక్, అలవాల శ్రీనివాసరావు,బోడ శంకర్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీటర్ తీన్మార్ మల్లన్న ను ఓడించండి

చింతపల్లి, మే 22 (నినాదం న్యూస్)కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి చీటర్ తీన్మార్ మల్లన్నను ఓడించాలని బిజెపి రాష్ట్ర నాయకులు కొప్పు భాషా పట్టభద్రులను కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ ఆద్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన మండల ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధికార పార్టీ పక్షాన పోటీ చేస్తూ ప్రశ్నించే గొంతుకను అని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.తీన్మార్ మల్లన్న ఒక చీటర్ అని, చీటర్ ను ఓడించడానికి ప్రతి పట్టభద్రుడు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల కోఆర్డినేటర్లు చేనమోని రాములు, గోపిడి అనిల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎగిరి శెట్టి అనిత ,మండల ప్రధాన కార్యదర్శి ,మండల కోఆర్డినేటర్లు బొడ్డు మహేష్ గౌడ్, కుకుడపు రామకృష్ణ, ధరణీపతి రమణారావు, గుర్రం వెంకటరమణ,గొడుగు శ్రీనివాస్,ఏర్పుల యాదగిరి,సముద్రాల నగేష్,సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్,వెన్నమ్ శేఖర్, సందుపట్ల రాజేశ్ సాగర్,గజ్జె అభినవ్, కుందేళ్ళ చెన్నయ్య,గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'కార్గిల్ గాదె రాంబాబు'కు టీటీఏ ఆహ్వానం

- సేవా కార్యక్రమాలను మెచ్చిన అమెరికన్ అసోసియేషన్
- ఈ నెల 24న వాషింగ్ టన్ లో టీటీఏ మహాసభలు
- హాజరుకానున్న గాదె రాంబాబు

డోర్నకల్ మే 22(నినాదం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు,కార్గిల్ స్తూపం వ్యవస్థపక అధ్యక్షుడు గాదె రాంబాబుకు తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ తరపున మహాసభలకు హాజరవ్వాల్సిందిగా గౌరవ ఆహ్వానం పంపించింది. వాషింగ్ టన్ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ సెంటర్లో అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరకుంట్ల ఆధ్వర్యంలో మే 24 నుంచి 26 వరకు అగ్రరాజ్యంలో నిర్వహిస్తున్న మహాసభలకు ఆయన హాజరు కానున్నారు.తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ప్రముఖ జాతీయ స్వచ్ఛంద సంస్థ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో, నివసిస్తున్న తెలుగు సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.అమెరిక,పలు దేశాల్లో ఈ సంస్థ సమాజ సేవ, అమెరికాలో తెలుగు వారి పరిరక్షణ సంస్కృతి సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతోంది. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన గాదె రాంబాబు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి వాషింగ్‌టన్‌లో ఈనెల 24 నుంచి 26 వతేదీ వరకు జరిగే ఈ మహాసభలకు హాజరవ్వాల్సిందిగా ఆహ్వానం పంపించింది. అమెరికన్ దేశాల్లో అతిపెద్ద సంస్థ అయిన టీటీఏ ద్వైవార్షిక సమావేశానికి పలు దేశాల నుంచి ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు,సామాజిక కార్యకర్తలు, కళాకారులు, హాజరుకానున్న ఈ సభ నుంచి ఆహ్వానం అందటం సంతోషంగా ఉందని, తాను చేసిన సేవలను గుర్తించి ప్రపంచం లోనే పేరు గాంచిన సంస్థ గౌరవంగా పిలువటం తనకు గర్వించదగ్గ విషయమని గాదె రాంబాబు అన్నారు. ఈ అకాడెమియా ఉత్తర అమెరికా, భారతదేశం అంతటా చాలా మంది తెలుగు ప్రజలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాదె రాంబాబు సంస్థ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలు ప్రారంభ సమయానికి మరమ్మతులు పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పాఠశాలలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా విద్యా, ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఘన పురం మండలం బుర్రకాయల గూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ఆవ రణ మొత్తాన్ని పరిశీలించారు.కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అమ్మా ఆదర్శ పాఠశాల ద్వారా మౌలిక వస తులు కల్పించడం జరుగుతుందని ఉపాధి హామీ పథకం ద్వారా మరి కొన్ని పాఠశాలల పరిస రాలు ఎత్తు, పల్లాలు లేకుండా చదును చేయిం చాలని అధికారులను ఆదేశించారు. బుర్రకాయల గూడెం ప్రభుత్వ పాఠశాల మం మ్మత్తుపనులకు 1.70 లక్షలు కేటాయించామని ముందస్తుగా 42 వేల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని ప్రతి పాఠశాలకు మంచినీరు సరఫరా కావాలని పాఠశాలకు వైట్ వాష్ వేసి బడులు ప్రారంభం నాటికి ఆహ్లాదకరంగా, సుందరంగా తయారు చేయా లని ఆదేశించారు. మన ఊరు మనబడి కార్యక్ర మంలో చేపట్టిన పనుల్లో ఎక్కడైనా మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు నిర్మాణం పనులు మిగిలి ఉంటే తక్షణం పనుల్లో పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో మరుగుదొడ్లు ఉండాలని ఆయన పేర్కొన్నారు. మన ఊరు మనబడి పాఠశాలలో 140, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా 271 పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీ డీవోలు అన్ని పాఠశాలను తనిఖీ చేయాలని మైనర్ మరమ్మత్తు పనులుంటే తక్షణమే చేపట్టే విధంగా ప్రతిపాదన సమర్పించాలని ఆయన ఆదేశించారు. పాఠశాలలు పున ప్రారంభం నాటికి మరుగుదొడ్డి పూర్తి కావాలని విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మా ణాలు చేపట్టాలని ఆయన సూచించారు. పాఠశా లలు బాగుపడాలి, పిల్లలు మంచి వాతావర ణంలో చదువుకోవాలనే ఉద్దేశంతోనే పనులు నిరంతరాయంగా జరిగేందుకు నిధులకు ఇబ్బం ది రాకుండా ముందస్తు నిధులు మంజూరు చేస్తున్నామని పనుల్లో జాప్యం చేయొద్దని ఆయన స్పష్టం చేశారు. ఘనపూరం మండలంలోని అన్ని పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిది ద్దాలని పేర్కొన్నారు. అనంతరం మైలారంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ పాఠశాలలో 6.20 లక్షల రూపాయలతో మరమ్మత్తులుకు ప్రతిపా దనలు రాగా 1.50 లక్షలు ముందస్తు నిధులు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. విఓ, ప్రధానోపాధ్యాయురాలు పేరున బ్యాంకు ఖాతా ప్రారంభించామని 25 శాతం నిధులు ముంద స్తుగా మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభం నాటికి మొత్తం పనులు పూర్తిచేసి పాఠశాలను ఆహ్లాదకరంగా తీర్చి దిద్దాలన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులకు నిధులు చెల్లింపు చేసేందుకు బ్యాంకు ఖాతాలు ప్రారంభించామని, నిధులు డ్రా చేసేం దుకు చెక్కు బుక్కులు తక్షణమే జారీచేయు విధం గా చర్యలు తీసుకోవాలని ఎల్లి యంను ఆదేశిం చారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటే శ్వర్లు, ఎంపీడీవో భాస్కర్, టిఎస్ఈ డబ్ల్యూఐడిసి ఏఈ జీవన్, బుర్రకాయల గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివరాణి పాల్గొన్నారు.

ఇసుక, మట్టి అక్రమ రవాణాకు
పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి మే 22(నినాదం న్యూస్): జిల్లాలో అక్రమంగా ఇసుక, మట్టి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, మైనింగ్, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు.జిల్లా పరిధిలోని మానేరు నదిలో ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతి లేదని పేర్కొన్నారు. మానేరు నది పరివాహక ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా తరలించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇసుక రవాణా చేసే వాహనాల యజమానులు, డ్రైవర్లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ రవాణాకు సంబంధించి 7995070699 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

మంత్రి ఉత్తంపై చేసిన వ్యాఖ్యలు వెనుకకు తీసుకోవాలి

కోదాడ,మే 22(నినాదం న్యూస్): దేశ రక్షణ కోసం సేవ చేసిన ఒక సైనికుడు, రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం పరితపిస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీసుకోవాలి అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టిపిసిసి డెలిగేట్ చింత కుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నివాస గృహములో పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా యూ టాక్స్ వసూలు చేస్తున్నారని 500 కోట్లు చేతులు మారాయని, సివిల్ సప్లై శాఖలో 100 కోట్ల రూపాయల వసూలు చేసి సీఎం రేసులో ఉన్నానని చెప్పడానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపించారని అర్థంలేని ఆరోపణలు చేయడం, నిజాయితీగల మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిపై నిందలు వేయ డం తగదన్నారు. దేశ సేవ చేసిన వ్యక్తిపై ఇటువంటి చిల్లర ఆరోపణలు మానుకోవాల న్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై కావాలని పనిగట్టుకుని బిజెపి పార్టీ వారు విమర్శలు చేస్తున్నారని, ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు వెం టనే ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ గంధం యాదగిరి, ఎస్కె ధావల్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు వెలగడం లేదని
గ్రామ కార్యదర్శికి వినతి

కాంగ్రెస్ నాయకుడు గడ్డం అనిల్ కుమార్..

సుల్తానాబాద్, మే 22 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామం నా లుగో వార్డులో గత పది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని, ప్రజలు నానా ఇబ్బందులు ప డుతున్నారని కాంగ్రెస్ నాయకుడు గడ్డం అనిల్ కుమార్ గ్రామ పంచాయతీ కార్య దర్శి కి వినతి పత్రం సమర్పించారు.ఈ మేరకు బుధవారం ఆ యన మాట్లాడుతూ అసలే ఆకాల వర్షాలు కురు స్తున్న వేళ పది రోజులుగా వీధి దీపాలు వెలగ డం లేదని,కటిక చీకట్లో ప్రజలు ఇక్కట్లు పడు తున్నారని వెంటనే కొత్త వీధి దీపాలు అమర్చా లని మాజీ నాలుగో వార్డు సభ్యుడు గడ్డం అనిల్ కుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శిని కోరారు.

ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి

ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు నల్గొండ కలెక్టర్ దాసరి హరిచందన నివేదిక సమర్పణ

నల్గొండ బ్యూరో, మే 22(నినాదం న్యూస్): వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కు తెలియజేశారు.బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై నల్గొండ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తోపాటు, ఉప ఎన్నికలు జరిగే 12 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్లు,ఏ ఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికకు సంబం ధించి చేసిన ఏర్పాట్లపై సీఈవో అడిగగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పరిధిలో 600 పోలింగ్ కేంద్రాలు, మరో 5 ఆక్సిలరి పోలింగ్ కేంద్రాలు ఉన్నా యని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 5 లక్షల బ్యాలెట్ పేపర్లు రాష్ట్రస్థాయి నుండి రావడం జరిగిందని ,వాటన్నిటిని సంబంధిత జిల్లాలకు పంపించామని, పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సైతం సిద్ధంగా ఉన్నాయని, ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వీరందరికీ మొదటి విడత శిక్షణ కార్యక్రమాలను సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేస్తున్నామని, 96 టేబుల్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికను ఆషామాసిగా తీసుకోవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకు లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. నల్గొండ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన జిల్లాల అదనపు కలెక్టర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో ఎం ఎల్ సి ఎన్నికల పై సూచనలు చేశారు. ముఖ్యంగా పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను రిసెప్షన్ కేంద్రానికి తీసుకురావడంలో పూర్తి జాగ్రత్తలుతీసుకో వాలని, ఈనెల 24న ఇతర పోలింగ్ సిబ్బంది మెటీరియల్ వస్తుందని దానిని తీసుకోవాలని,తక్షణమే పోలింగ్ సిబ్బంది ఉత్తర్వులను పంపించాలని, ఈ నెల 24న పోలింగ్ సిబ్బంది రండమైజేషన్ నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ నల్గొండ, మిర్యాలగూడ ఆర్డీవోలు, ఏఆర్వోలు రవికుమార్, శ్రీనివాసరావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకాగా, రాష్ట్రస్థాయి నుండి ఆదనపు సీఈవోలు సర్ధరాజ్ , లోకేష్ కుమార్, డిప్యూటీ సి ఈవో ఎల్ సత్యవాణి తదితరులు హాజరయ్యారు.

బిజెపి అభ్యర్థి గుజ్జుల
ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 22 (నినాదం న్యూస్) : వరంగల్-ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో బిజెపి తరపున పోటి చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సూర్యాపేటలోని సంకినేని వెంకటేశ్వర రావు నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని మేధావులు, విద్యావంతులు బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పట్టభద్రుల బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ ఎస్ నుండి గెలిచిన అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎటువంటి కారణం లేకుండా రాజీనామా చేయడం వల్లనే ఉప ఎన్నిక అనివార్యమైంద న్నారు. బిఆర్ఎస్ , కాంగ్రెస్ అభ్యర్థులు ఇప్పటికే పలు పార్టీలు మారారని, వారితో ఎటువంటి ఉపయోగం లేదని అన్నారు. తాను నలభై ఏళ్ల నుండి బిజెపి లో ఎటువంటి పదవులు లేకున్నా ప్రజల కోసం పనిచేస్తున్నానని తనను ఆదరించి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. గెలిపిస్తే శాసనమండలి లో ప్రజల పక్షాన పోరాడతానని తెలిపారు. మోడి ప్రభుత్వం బిబినగర్ లో ఎయిమ్స్, వరంగల్ లో టెక్స్ టైల్స్ పార్క్, సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వ విద్యాలయం, ఏకలవ్య, మోడల్ స్కూల్ లు ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో జివో 317 కు వ్యతిరేకంగా తాను పోరాటం చేశానని అన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం లో స్కాలర్‌షిప్ లు , ఫీజు రెంబర్స్ మెంట్ నిధులు మంజూరు చేయలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జ్యాబ్ క్యాలెండర్ విడుదల చేయ లేదని, మెగా డిఎస్సి ఊసే లేదని అన్నారు. ప్రైవేటు సెక్టర్ లో పనిచేసే వారికి గుర్తింపు కార్డు లు ఇవ్వాలని ఆయన అన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, జిల్లా నాయకులు చల్లమల్ల నరసింహ,అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనారిటీ నాయకులు హబీద్, రంగినేని లక్ష్మణరావు, మల్లెబోయిన అంజి యాదవ్, అర్రూరి శివ తదితరులు పాల్గొన్నారు.

జానకి రెడ్డికి మెరుగైన వైద్యం
అందించాలి

నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ మే 22 (నినాదం న్యూస్): మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు (వార్డు-5) బిఆర్ఎస్ అధ్యక్షు లు పల్నాటి జానకిరెడ్డి బుధవారం బైక్ ప్రమాదానికి గురై పట్టణంలోని శ్రీసాయిఆర్థోకేర్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువనేత సిదా ర్థ ఆసుపత్రికి వెళ్లి జానకిరెడ్డి కి పరామర్శించారు. అనం తరం వైద్యులను డాక్టర్ శ్రీనివాసరాజు ను కలిసి మెరుగైన వైద్యం జానకి రెడ్డికిఅందించాలని కోరారు. వారి వెంట నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు నంద కిషోర్ యాదవ్, రెడబోతు సంతోష్ రెడ్డి, జన్నపాల కిరణ్ తదితరులు ఉన్నారు.

వైభవంగా నరసింహస్వామి కల్యాణ మహోత్సవం

కళ్యాణం తిలకించేందుకు పోటెత్తిన భక్తులు .. ఎర్రవరంలో భారీ జన సంద్రోహం

కోదాడ,మే 22(నినాదం న్యూస్): కోదాడ మండల పరిధిలోని యర్రవరం లో కొలువు దీరిన దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్రలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ నలజాల జగన్నాథం, గ్రామః పెద్దల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వ హించారు. రెండో రోజైన బుధవారం నరసింహస్వామి జయంతి సందర్భంగా దేవాలయంలో అష్టకలుషస్నాపన, పంచగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు.

అనంతరం ముత్యాల పందిరి మధ్య వేద మంత్రములతో, మంగళ వాయిద్యములతో చెంచులక్ష్మి రాజ్యలక్ష్మి సమేత నృసింహ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా ప్రధాన అర్చకులు నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహిం చారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుం డా అన్ని వసతులు కల్పిస్తున్నారు. కోదాడ రూరల్ పోలీ సులు ఆధ్వరర్యంలో ఎలాంటి సంఘటనటు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయగౌరవ అధ్యక్షులు బాషబోయిన బాస్కర్రావు, గౌరవ అధ్యక్షులు వీరేపల్లి బ్రహ్మయ్య చౌదరి,బెల్లంకొండ ఉపేందర్,వీరేపల్లి నాగేంద్రప్రసాద్, బాషబోయిన చిన్న గోపయ్య, యానాల వెంకటయ్య, బూర లక్ష్మీనారాయణ, కమిటీసభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల కోసం ఒకేసారి కాకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి

తహసీల్దార్ ఎన్.హరిబాబు

మిర్యాలగూడ, మే 22:-(నినాదం న్యూస్) ప్రజలు, విద్యార్థులు, యువకులు వారికి కావలసిన సర్టిఫికెట్ల కోసం ఒకే సారి కాకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబు కోరారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం పట్టణంలో కళాశా లలు, పాఠశాలల త్వరలో ప్రారంభమవుతాయని అందరూ ఒకేసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, దాంతో పని ఒత్తిడి వల్ల ఆలస్యమయ్యే అవకాశముం దన్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాల కోసం సర్టిఫికెట్లు అవసముంటాయని వారు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సకాల ములో ఇచ్చే అవకాశం ఉంటూంద న్నారు. అందరు సహకరించాలని కోరారు.

సమాజసేవే ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ లక్ష్యం

కోదాడ,మే 22(నినాదం న్యూస్): సమాజ సేవే ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ లక్ష్యమని ఆ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యమూర్తి అరుణ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని లాన్స్ నాయక్ గోపయ్య చారి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. . కోదాడ నుండి సింగారం వెళ్లే రోడ్డు గత కొన్నేళ్లుగా మరమ్మతులకు గురై ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఐ వి ఓ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు విశ్రాంత సైనిక అధికారి గుండా మధుసూదన్ చౌదరి సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించడం అభినందనీయం అన్నారు. సైన్యంలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన సైనికులచే ఏర్పడిన తమ స్వచ్ఛంద సంస్థ సమాజ సేవ పై ఆసక్తి ఉన్న యువతను భాగస్వాములు చేసి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్,జిల్లా అధ్యక్షులు గుండా. మధుసూదన్ చౌదరి మాట్లాడుతూ 2022లో ప్రారంభమైన సింగారం రోడ్డు పనులు నేటి వరకు పూర్తి కాలేదు అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించేందుకు అధికారులకు పలుమార్లు విన్నవించిన పనులు పూర్తి చేయలేదన్నారు. రోడ్డుపై గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో తన వివాహ వార్షిక వేడుక సందర్భంగా తన సతీమణి ఐ వి వో ఉమెన్స్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కానుకగా కోరగా 48 గంటల్లో రెండు లక్షల పైగా సొంత డబ్బులతో రోడ్డుకు మరమ్మతులు చేయించానని సమాజసేవ తమ కర్తవ్యం అన్నారు. పత్రికల ద్వారా రోడ్డు సమస్యను ఐ వి ఓ పక్షాన వెలుగులోకి తెస్తుకున్నట్లు తెలిపారు. అనంతరం గోపయ్య చారి విగ్రహానికి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు ఈ సమావేశంలో యూత్ వింగ్ ప్రెసిడెంట్ పి. సత్యబాబు, పాటరన్ జగనీ ప్రసాద్, గుండపునేని. నాగేశ్వరరావు, యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్-ఎస్ రావు, పిఆర్వో రమేష్, ఉమెన్ సేవింగ్ వైస్ ప్రెసిడెంట్ గుండా. లక్ష్మి సభ్యులు కుమారి తదితరులు పాల్గొన్నారు..

కార్యకర్త కుటుంబానికి
ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన సిద్దార్థ

మిర్యాలగూడ మే 22 (నినాదం న్యూస్): మిర్యాల గూడ పట్టణం తాళ్లగడ్డకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండ డంతో ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నుంచి 2 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కు మంజూరు అయ్యింది,చెక్కును గురువారం మిర్యాల పట్టణం రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ చైర్మన్, జెడ్పిటిసి తిప్పన విజయసిం హరెడ్డి, సీనియర్ నాయకులు అన్నాభీమోజు నాగార్జునచారీ, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి (రాంబో) తో కలిసి బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ, వెంకన్న కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, రఘుమా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఎం.డి షోయబ్, షైక్ నాగుల్ బాబా, ఇస్మాయిల్ (చోటు) గుండెబోయిన చందుయాదవ్, దోనేటి సైదులు, నల్లగంతుల నాగభూషణం పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ బీరన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, మే 22 (నినాదం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ లో మంగళవారం రాత్రి జరిగిన రేణుక ఎల్లమ్మ జాతర, బుధవారం హుజురాబాద్ లో జరిగిన బీరన్న జాతరకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రెండు జాతరలలో మొక్కలు అప్పజెప్పారు. అనంతరం భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుళ్ళని కోరుకున్నానని అన్నారు. తెలంగాణ మొత్తం పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షించారు. రానున్న వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలని ప్రార్థిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పండించే రైతులకే బోనస్ ఇస్తామనడం సరైనది కాదని, ఏ రకమైన వడ్లను పండించిన తప్పకుండా బోనస్ ఇవ్వాలని అన్నారు. రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ కూడా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పొలాన్ని ధ్వంసం చేసిన వారిపై
చర్యలు తీసుకోవాలి

పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు కౌరు లింగారెడ్డి

జమ్మికుంట, మే 22 (నినాదం న్యూస్) : తన పొలంలో అక్రమంగా లారీ టిప్పర్లతో మట్టిపోసి నాటును ధ్వంసం చేసిన డిబిఎల్ కంపెనీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతు కౌరు లింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. పొలాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండలంలోని సింగాపురం గ్రామం శివారులో కౌరు లింగారెడ్డి తన కూతురు భూమిలో వ్యవసాయం చేస్తున్నాడు. అట్టి పొలం పక్కనే జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. కాగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తను నాటు వేసుకున్న భూమిలో అర్ధరాత్రి జాతీయ రహదారి నిర్మాణం కోసం టిప్పర్ల తో మట్టి పోసి పొలాన్ని ధ్వంసం చేశారని పేర్కొన్నారు. తన పొలంలో మట్టి పోసి పొలాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.

దళిత యువకుడుపై దాడిని
అందరు ముక్తా ఖంఠంతో ఖండించాలి

జాతీయ ఎస్సి రిజర్వేషన్ పరి రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు,సంతోష్

కరీంనగర్, మే 22(నినాదం న్యూస్) దళిత సామాజిక వర్గానికి చెందిన టువంటి భరత్ అనే యువకుడు పై కొంతమంది ముస్లిం మతోన్మాదులు దాడి చేయటాన్ని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి తీవ్రంగా ఖండిస్తుంది.అని ఈ రోజు ప్రెస్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశం లో జాతీయ ఎస్సి రిజర్వేషన్ పరి రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు,సంతోష్, శ్రీకాంత్ విలేకరులతో మాట్లాడుతూ, ఇట్టి విషయం పైన వరంగల్ కు చెందిన భరత్ అనే యువకుడు రామగుండంలో కార్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన ముస్కాన్ అనే ముస్లిం అమ్మాయి నీ ప్రేమించాడు గత రెండు సంవత్సరాల నుంచి వాళ్ళిద్దరి మధ్య సానిహిత్యం కొనసాగుతుంది. ఈనెల 14న సిద్దిపేటలోని తన అక్క బావ దగ్గరికి వెళ్తున్నాను అని చెప్పిన ముస్లిం యువతి బసంత్ నగర్ లో దిగింది దళిత యువకుడు వసంత నగర్ నుండి ఆ ముస్లిం యువతని బైక్ పై ఎక్కించుకొని కరీంనగర్ 18వ డివిజన్ పరిధిలోని రేకుర్తి షేక్ ఖాననగర్ ప్రాంతంలోని తన స్నేహితుల ఇంటికి సదరు ముస్లిం యువతని తీసుకెళ్లాడు ఇది గమనించిన రహీం మరికొంతమంది అనుచరులకు సమాచారం అందించగా వీరందరూ కలిసి ఎస్ఐ ఎం పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ నివాసానికి తీసుకెళ్లారు అక్కడ భరత్ అనే యువకుడు పై విచక్షణారహి తంగా దాడి చేయడం జరిగింది. పై విచక్షణ రహితంగా దాడి చేసినటువంటి విషయాన్ని వారి అన్న సహాయంతో బజరంగ్దళ్ కరీంనగర్ జిల్లా వారిని సంప్రదించగా వారు జాతీయ సి రిజర్వేషన్ పరిరక్షణ సమితికి కూడా సమాచారాన్ని చేరవేయడం జరిగింది. వారు మేము కలిసి చట్టపరంగా పోలీసు వారికి సమాచారాన్ని అందించి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయడం జరిగింది. బాధితుడికి అండగా నిల్చిన బజరంగ్దళ్ కార్యకర్తల పైన కొంతమంది ఎంఐఎం కార్యకర్తలు బజరంగ్దళ్ పైన విమర్శలు గుప్పిస్తున్నారు ఉన్మాదులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు దీన్ని కూడా మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. కరీంనగర్ జిల్లాలో దళితులపై ముస్లింల యొక్క దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఉన్మాదులకు వత్తాసు పలికే ఎంఐఎం కార్యకర్తలకు మేము ఒకటే డిమాండ్ చేస్తున్నాం. నిజంగా అబ్బాస్ షమీ ప్రమేయం లేకుంటే అతను ఎందుకు తప్పించుకొని తిరుగుతున్నాడు. బాధితుడు బాధితులు,బాధితుని యొక్క అన్న స్వయంగా అబ్బాస్ శమీ అతని అనుచరులే దాడి చేసిరని ప్రత్యక్షంగా చెప్పంగా కూడా వారికి సంబంధం.లేదని చెప్పి అబ్బాస్ అనుచరులు ప్రెస్ మీట్ పెట్టడం ఇది కచ్చితంగా దుండగులను కాపాడే ప్రయత్నం లాగా కనిపిస్తుంది. ఇట్టి విషయంపై సీపీ కీ పిర్యాదు చేయడం జరిగింది, సిపి పైన మాకు పూర్తి విశ్వాసం ఉంది.నిందితులను కఠినంగా శిక్షిస్తారని,శిక్షించాలని కోరారు, ఈ విలేకరుల సమావేశం లో పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాను సంతోష్ కుమార్ శేఖర్, శ్రీకాంత్ అనిల్ న్యాయవాది అంజి న్యాయవాది చిరంజీవి దాన కిషోర్ తదితులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో
అవినీతి కంపు

నినాదంకు స్పందన....

కోదాడ,మే 22(నినాదం న్యూస్) : నినాదం పత్రికలో బుధవారం ప్రచురితమైన మున్సిపాలిటీలో అవినీతి కంపు అనే వార్త కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి బుధవారం ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో వేసవిలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి ఎద్దడిని తీర్చడానికి ప్రభుత్వం మంజూరు చేసిన అత్యవసర నిధులను ఇష్టారాజ్యంగా స్వాహా చేసినట్లు డిప్యూటి ఇంజనీర్ బి సత్యారావు, ఏఈ బి అంజలి, నరేందర్, ఏఇఇ రాజు రెడ్డి, స్థల, రికార్డులు పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మంచినీటి సమస్య పరిష్కారం కోసం వివిధ ప్రదేశములలో బోర్లు వేసి, స్విచ్ బోర్డులు, ఎలక్ట్రికల్ వైర్లు పైపులైను ఏర్పాటు చేయుటకుగాను రూఎఎలు 5.87 లక్షలతో ఆన్ లైన్ టెండర్ ను తేది: 05.11.2022న పిలవనైనది. ఆన్ లైన్ టెండర్ ద్వారా వర్క్ ఆర్డర్ పొందిన తదుపరి 16వ వార్డులో 3 బోర్లు, స్విచ్ బోర్డులు, ఎలక్ట్రికల్ వైర్లు, మంచినీటి పైపులైను నిర్మాణము చేయుట జరిగినది. ప్రస్తుతము వేసవి నీటి ఎద్దడి కారణంగా అట్టి బోర్లు ఎండిపోయి నిరుపయోగముగా యున్నవి. ఆ ప్రాంతమందు సరియైన రక్షణ వసతులు లేక కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు స్విచ్ బోర్డులు, ఎలక్ట్రికల్ వైర్లు ఎత్తుకెళ్ళుట జరుగుచున్నది. వెంటనే అట్టి ప్రదేశములో గల మోటార్లను తీసుకొనివచ్చి కార్యాలయము స్టోర్ రూములో భద్రపర్చుట జరిగినది. ప్రస్తుత వేసవిలో 16వ వార్డులో ఎటువంటి బోరు గాని వేయలేదు. కాని, కొంతమంది కాంట్రాక్టర్లు వ్యక్తిగత కక్ష్యలతో, వారి స్వలాభం కోసము, పురపాలక సంఘమును అప్రతిష్ఠపాలు చేయుచున్నారు అని తెలియజేశారు.

అభ్యర్థుల సమస్యలను తీర్చేందుకు ముందుంటాం

- ఎమ్మెల్యే బిఎల్ఆర్.. గ్రంథాలయానికి ఫ్రిడ్జ్ బహూకరణ

మిర్యాలగూడ, మే 22, (నినాదం న్యూస్): అభ్యర్థుల సమస్యలు తీర్చేందుకు తాను ముందుంటానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక గ్రంథాలయానికి బహూకరించిన వాటర్ ఫ్రిడ్జ్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంపిటేషన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు నిత్యం గ్రంథాలయంలో పుస్తకాలు పఠనం చేన్నారని, వేసవి కాలం కావడంతో తీవ్ర దాహార్తితో వారి చదువులకు అంతరాయం కలగకూడదన్న ఉద్దేశంతో చల్లటి మంచినీటిని అందించే వాటర్ ఫ్రిడ్జ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

రైతులకు అన్యాయమే చేసింది..

- **వంద రోజులు దాటింది హామీలను మరిచిన నేతలు**
- **ముగ్గురు మంత్రులు కరీంనగర్ జిల్లా రైతులను మోసం చేశారు**
- **ఉత్తమ్ కుంభకోణాలు చేయడంలో బిజీ..**
- **మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్**

కరీంనగర్, మే 22(నినాదం న్యూస్): మన జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మంత్రి శ్రీధర్ బాబు, ఇంకో మంత్రి పొన్నం ప్రభాకర్ ముగ్గురు మంత్రులు కలిసి ఒక్క రోజన్నా రైతుల గురించి పట్టించు కొన్న పాపన పోలేదు జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో కరీంనగర్ జిల్లాకు వచ్చాడు ఇప్పటి వరకు జిల్లా గురించి పట్టించు కొన్నది లేదని మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఈ రోజు ఓ ప్రయివేట్ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో అన్నారు. అయన మాట్లాడుతూ,మంత్రి ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొన్నారు. తడిసన, మొలకేత్తిన ధాన్యం కొన్నారా నిల్వ ఉంచుట కొరకు,ఇంటర్ మీడియట్ గోదాంలు తీసుకొ న్నారా ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉంటే కేవలం లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రం కొన్నారు.మంత్రులు హైదరాబాద్ లో కూసోనీ కుంభ కోణాలు ఎట్లా చేయాలె డబ్బులు ఎట్లా సంపాదించాలి ఆర్ఆర్ యు టాక్స్ ఎలా కలెక్ట్ చేయాలి ఎవరి కంటే ఎవరు ఎక్కువ రాహుల్ గాంధీ, అధిష్టానంకు పంపియాలని పోటీ పడుచున్నారు. ఉత్తమ్ కుమార్ ఆయన ఒక రిటైడ్ ఆర్మీ మేజార్ హెలికాప్టర్ కూల్చిన అంటాడు కాని ఇప్పటి వరకు రైతుల కొరకు ఒక్క రివ్యూ మీటింగ్ చేసిన పాపన పోలేదు, మంత్రి జై జవాన్, జై కిసాన్ అంటారు కాని ఇప్పుడు నై కిసాన్ అంటున్నారు.రైస్ మిలర్లకు ఒక కిలోకు 28రూపాయలు ఉంటే అదనంగా 140 రూపాయలు చొప్పున ఇస్తున్నారు సన్న బియ్యం 57రూపాయలు ఉంటే 43 రూపాయలకు మాత్రమే ఇస్తున్నారు. ఒక్క మంత్రి కాని కాంగ్రెస్ కార్యకర్తలు కాని కల్లాల కాడికి పోయి రైతుల బాధలు చూడలేదని హెద్దెవా చేశారు. కళ్ళలకాడికి పోవాలంటే వడ్లకు బోనస్ అడుగుతారని బయపడుచున్న ప్రభుత్వం, మంత్రులు అన్నారు. మ్యాని ఫేస్టో లో సన్నం, దొడ్డు రకం లేనే లేదు ఇప్పుడు సన్న బియ్యం తో మొదలు పెడుతాం అంటున్న బట్టి అదే దొడ్డు బియ్యం తో మొదలు పెట్టి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కు టెండర్ పిలిచి మిలర్ల తో కుమ్మకై కేవలం కేవలం 25 లక్షల ధాన్యం మాత్రమే లిఫ్ట్ చేశారని మండి పడ్డారు. ఇకనైనా రైతులకు టార్పాలిన్ కవర్స్ ఇచ్చి తడిసిన, మొలకత్తిన ధాన్యం కొనుగోలు చేయాలని లేని యెడల రైతుల పక్షాన పోరడుతమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశం లో గుంజపడుగు హరిప్రసాద్, కేంసారపు తిరుపతి,తుల భాస్కర్ రావు, సంపత్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- **అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి. వాసుదేవ రెడ్డి**

జమ్మికుంట, మే 22 (నినాదం న్యూస్):కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకముందు ప్రజలకుఇచ్చిన హామీలన్నీ దశల వారీగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ ఆవరణలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఒక్కోరైతుకు రుణమాఫీ 2లక్షలు చేస్తామని, రైతు భరోసా కింద ఎకరానికి 15000వెలు ఇస్తామని, ధాన్యం క్వింటాలకు 500 బోనస్ చెల్లిస్తామని, ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు కేటాయిస్తామని, స్థలం ఉన్న పేదలకు రూ.5లక్షలు గృహ నిర్మాణానికి చెల్లిస్తామని, కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష ,తులం బంగారం చెల్లిస్తామని, ఇలాంటి వాగ్దానాలు అనేకం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో వడ్లు పండించే ప్రతి రైతుకు క్వింటాల్కు 500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట మాట్లాడడం సరికాదన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు ఖర్చు ఎక్కువ వస్తుందని రోగాలు కూడా పంటకు ఎక్కువ వస్తాయని ఆ పంట పండించడానికి రైతులు తక్కువ శాతం మొగ్గు చూపుతారనిఈ విషయం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. నూటికి 80శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని అధికారిక గణాంకాలు కూడా చెబుతున్నాయన్నారు. అలాంటిది సన్న వడ్లకే 500 బోనస్ చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటన్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించకుంటే రైతుల నుండి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత తప్పదన్నారు. బోనస్ అనేది బోగస్ కాకూడద న్నారు. రాష్ట్ర రైతులను మోసం చేస్తే ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్తారన్నారు.గొర్రెల పంపిణీ పథకం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గతంలో తీసుకున్న చెక్కులు వాపస్ఇస్తామని చెప్పడం ప్రభుత్వ దివలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. గతంలో లాగానే గొర్రెల యూనిట్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టినప్పటికీ గత ప్రభుత్వం అరులైన పేదలకు పంపిణీ చేయడంలో పూర్తిగావిఫలం చెందిందని ఈ ప్రభుత్వంలోనైనా పూర్తయిన ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఎవరికి కేటాయించకుండా ఉంటే అవి నిరుపయోగంగా ఉంటున్నాయని శిథిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. రైతాంగానికి నాణ్యమైన ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అధికారయంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్ జోన్ కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, నాయకులు సిరికొండ మదన య్య, మారేపల్లి కిరణ్,కొడారి సురేష్, జక్కుల సాయిరాం, కల్లూరి శ్రీనివాస్, పుల్ల రజాక్, నానవేని సురేష్, చల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్లి విరిసిన మత సామరస్యం...

- **హనుమాన్ స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుడు**
- **భిన్నత్వంలో ఏకత్వం అని చాటిన ఆటో డ్రైవర్**
- **గత 8సంవత్సరాలుగా స్వాములకు భిక్ష ఏర్పాటు**

జమ్మికుంట, మే 22:(నినాదం న్యూస్): లౌకికవాదం,మతసామరస్య పరిరక్షణలో దేశానికే మనరాష్ట్రం ఆదర్శం. మరీ ముఖ్యంగా పల్లెల్లో ముస్లింలు, హిందువులు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటారు. ఎవరికి కష్టం వచ్చినా.. ఒకరికొకరు అండగా ఉంటారు. హిందువుల పండుగల్లో ముస్లింలు.. ముస్లిం ప్రార్థనల్లో హిందువులు పాల్గొంటారు.హిందూ ముస్లిం భాయి భాయి అని మరోసారి రుజువు అయింది. బుధవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ మహమ్మద్ సందాని హనుమాన్ మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఈ సందర్భంగా సందాని మాట్లాడుతూ సిరిసేడులో హిందూ ముస్లింలు సోదర భావంతో ఉంటామని హనుమాన్ మాలాదారులకు భిక్ష ఏర్పాటు చేయడం సంతృప్తిని ఇస్తుందన్నారు. పేద కుటుంబానికి చెందిన వాడనైన గత ఎనిమిది సంవత్సరాలుగా హనుమాన్ మాల ధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నానని.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో తన కుటుంబం చల్లగా ఉంటుందని ఆర్థికంగా ఎదుగుతూ ఆరోగ్యకరంగా ఉంటున్నామని తెలిపారు.. హనుమాన్ స్వాముల సమక్షంలో శ్రీఅపర్ణ సోమేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు,భజనలు చేసి అనంతరం పాఠశాల మైదానంలో సుమారు 100హనుమాన్ భక్తులకు 5రకాల వంటకాలు చేసి భిక్ష ఏర్పాటు చేశామని తాను స్వయంగా భక్తులకు భిక్ష వడ్డన చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. అనంతరం స్వాములతో తన పిల్లలతో కలిసి భిక్ష చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కులమతాలకు అతీతంగా హనుమాన్ భక్తులకు భీక్షను ఏర్పాటు చేస్తున్న ఆటోడ్రైవర్ మహమ్మద్ సందానిని గ్రామ ప్రజలు హనుమాన్ భక్తులు అభినందించారు.

గ్రాడ్యుయేట్ ఓటర్ల చూపు
బీజేపీ అభ్యర్థి వైపు

- **మరిపెడ కేంద్రంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం బీజేపీ శ్రేణుల ప్రచారం**
- **మానుకోట జిల్లా ఉపాఅధ్యక్షులు బుల్లెట్ కృష్ణ నాయక్**

డోర్నకల్ మే 22(నినాదం న్యూస్): మరిపెడ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ్యాలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి భారీ మెజారిటీ కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచంలో మోడీ ఆర్థిక శక్తిగా అవతరస్తున్న సందర్భంగా దేశ ప్రజలందరు బీజేపీ ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారు రాష్ట్రలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు ఎక్కువ సమయం కూడా ఏర్పడదు కావున ప్రశ్నించే గోంతుక బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారిని 1 మొదటి ప్రాధాన్యత ఓటుతో గ్రాడ్యుయేట్ పట్టభద్రులు గెలిపెంచుకోవాలని జిల్లా ఉపాధ్యక్షులు బుల్లెట్ కృష్ణ నాయక్ కోరారు.ఓటర్ల స్పందన చూస్తే గుజ్జుల ప్రేమన్న భారీ మెజారిటీ ఖాయంగా కనిపిస్తుందని బుల్లెట్ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమం మరిపెడ బీజేపీ పట్టణ అధ్యక్షులు భూక్యా లింగం,ప్రధాన కార్యదర్శులు జగన్,సురేష్,హుస్సేన్ బీజేపీ నాయకులు కె వి రమణ వెంకన్న బాబు సాగర్ పాల్గొన్నారు..

ఇంటర్ సప్లిమెంటరీ
పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నోడల్ అధికారి కల్పన

పెద్దపల్లి ప్రతినిధి మే 22:(నినాదం న్యూస్) : పెద్దపల్లి జిల్లాలో శుక్రవారం నుండి జరగబోయే ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రామగుండం పరిధిలో 4, పెద్దపల్లిలో 4, మంథని లో 2, సుల్తానాబాద్ పరిధిలో 2, శ్రీరాంపూర్, ధర్మారం, జూలపల్లి, ముత్తారం పరిధిలో ఒక్కొక్క పరీక్షా కేంద్రం చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొద టి సంవత్సరం విద్యార్థులు సుమారు 3196, ద్వితీయ సంవ త్సర విద్యార్థులు 2314 మంది పరీక్షలకు హాజరవుతా రన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గం టల నుండి 12 గంటల వరకు, రెండవ సంవత్సర విద్యార్థు లకు సాయం త్రం 2-30 నుండి 5-30 వరకు పరీక్షలు ఉంటా యని, ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయి లెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహ ణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, రెండు సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ప్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.

నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్న టాస్క్ ఫోర్స్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్) : కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్,. ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ మండలాల్లో నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు చింతలమానపల్లీ మండలం గూడెం గ్రామం మీదుగా, మహరాష్ట్రలోకి తరలిస్తున్న 70 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది.

టాస్క్ ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం...

చింతలమానపల్లి మండలం గూడెం గ్రామం మీదుగా మహారాష్ట్రకి పత్తివిత్తనాలు బైక్ మీద తరలిస్తారు అనే ఖచ్చితమైన సమాచారం మేరకు గూడెం గ్రామం వద్ద వాహనాలను తనిఖీ చేయగా,గూడెంగ్రామం నుండి బైక్ వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసు అధికారులను గమనించి వారి బైక్‌పై ఉన్న పత్తి విత్తనాల రెండు సంచులను కింద పడేసి పారిపోవడానికి ప్రయత్నిం చిన క్రమంలో వారిలో ఒక్కరినీ పట్టుకొని అతడిని విచారించగా ఆతని పేరు చపిలే వినోద్ , గంగా పూర్ గ్రామం, చింతలమానపల్లె పారిపోయిన మిగితా ముగ్గురి వివరాలు అడగగా పారిపోయిన ముగ్గురు చపిలెపురుషోత్తం, గంగాపుర్ గ్రామం బొల్లబోయోన.భూపాలపట్నంల గ్రామం సిర్పూర్ టీ మండాల్ బొల్లబోయోన క్రిష్ణ ,భూపాలపట్నం గ్రామం, సిర్పూర్ టీ మం డలం నిందితులు పరారీలో ఉన్నారు దొరకిన ఒక్కరిని అదుపులోకి తీసుకుని నలుగురిపై చింతలమానపల్లీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాన(ప్రతాప్ తెలిపారు. వారి వద్ద నుండి 70 కిలోల నకిలీ పత్తి విత్తనాలు వాటి విలువ దాదాపుగా ఒక లక్ష యాభై వేల రూపాయలు (రూ1,50,000) ఉంటుందని వాటిని సీజ్ చేసి చింతలమనపాల్లి పోలీస్ స్టేషన్లో అప్పగించి నట్లు సీఐ రాణ ప్రతాప్ తెలిపారు. అమాయక రైతులను మోసం చేసే వారిని, జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం అని సీఐ హెచ్చరించారు. ఈ తనిఖీలలో, ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్ వీ. మధు, పీ. రమేష్, సంజీవ్‌లు పాల్గొన్నారు.

అవ్వసి

డయాబెటిస్ రోగులకు మునగ ఆకులు దివ్యాస్త్రాలే ఎన్ని లాభాలో తెలుసా?

మునగ కాయలు మాత్రమే కాదు, మునగ ఆకులు కూడా ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటాయి. ఎండిపోయినా, పచ్చిగా ఉన్న ఎలా తీసుకున్నా మునగ ఆకు చేసే మేలు అంతా ఇంతా కాదు.ఈ ఆకు శరీరంలో ఎలాంటి జబ్బునైనా అదుపులో ఉంచి శరీరాన్ని దృఢంగా ఉంచుతుంది.మునగ ఆకులోని యాంటీఆక్సిడెంట్లు మెదడు నరాల పని తీరును ఉత్తుజ పరిచి, వయస్సు-సంబంధిత క్షీణతను అరికట్టగలదు. జ్ఞాపకశక్తిని కూడా పెంచుతుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని కాల్షియం, పొటాషియం, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు శరీరంలోని అనేక పోషకాల లోపాన్ని భర్తీ చేస్తుంది.మేనగ ఆకులలో బీటా కెరోటిన్, క్లోరోజెనిక్ యాసిడ్, క్వెర్సెటిన్ వంటి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఈ పదార్థాలన్నీ ఫ్రీ రాడికల్స్, ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రించడంలో సహాయపడతాయి. మునగ ఆకులు, కాండం, పువ్వులు వీటిల్లో కూడా ఐసోథియోసైనేట్ అనే పదార్థం ఉంటుంది. ఇది తాపజనక సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది.మునగ అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. ఎందుకంటే ఈ ఆకుల్లో తగినంత పొటాషియం ఉంటుంది. అంతే కాకుండా ఈ ఆకుల్లో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మొత్తం గుండె ఆరోగ్యానికి ఎంతో సహాయపడతాయి.అంతేకాకుండా మునగ ఆకులు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. కాబట్టి ఈ ఆకు మధుమేహ రోగులకు నిస్సందేహంగా మేలు చేస్తుందని చెప్పవచ్చు.

ఇంటర్నెట్ ఇడియట్ సిండ్రోమ్

అనారోగ్యం, చదువు, టూర్.. ఇలా దేనికోసమైనా ఇంటర్నెట్‌పై ఆధారపడటం సాధారణం అయిపోయింది. ఇలా ప్రతి విషయాన్నీ ఇంటర్నెట్‌లో సెర్చ్ చేయడం అనేది ఒక వ్యాధి అని చెబుతున్నారు నిపుణులు. దానినే ఇడియట్ సిండ్రోమ్ అని పిలుస్తారట (ఇంటర్నెట్ డిరైవ్డ్ ఇన్ఫర్మేషన్ అబ్‌స్ట్రక్టివ్ ట్రీట్‌మెంట్). ఇది వ్యక్తి మానసిక స్థితికి సంబంధించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక వ్యక్తి డాక్టర్ కంటే ఇంటర్నెట్‌ని ఎక్కువగా నమ్ముతున్నాడు. ఇంటర్నెట్‌లో పలువురు ఇచ్చే సలహాలు, సూచనల సాయంతో తనకు వచ్చిన వ్యాధికి చికిత్స చేసుకుంటున్నాడు.లక్షణాలు: ఇడియట్ సిండ్రోమ్‌తో బాధపడే వ్యక్తి డాక్టర్ల మాటలు,చికిత్సపై విశ్వాసం కోల్పోతాడు. ఇంటర్నెట్ అన్నిటికీ సాయపడుతుందని గుడ్డిగా నమ్ముతాడు. దానిని మానసిక సమస్యగా గుర్తించలేక అనేక అనుమానాలు, ఆలోచనలతో ఇబ్బంది పడతాడు. కాలక్రమంలో కుంగిపోతుంటాడు.

డయాబెటిస్ ఉన్న వాళ్లు ఏ పండ్లు తినాలి?

ఏ వ్యాధి అయినా వచ్చాక నియంత్రించడం కంటే.. రాకుండా నివారించడమే మంచి మార్గమని అంటున్నారు వైద్యులు. కరోనా నేర్పిన పాఠం వల్ల వైరస్‌ల విషయాల్లో జాగ్రత్త పడినా.. బీపీ, డయాబెటిస్ వంటి విషయాల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడంతో అవి ప్రతి ఒక్కరిలోనూ చేరుతున్నాయి.

డయాబెటిస్ ఉన్న వాళ్లు ఏ పండ్లు తినాలి? మధుమేహ నియంత్రణకు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

మధుమేహం లేదా చక్కెర వ్యాధిని వైద్య పరిభాషలో డయాబెటిస్ వెల్లిటస్ అని వ్యవహరిస్తారు. మధుమేహం అంటే మనిషి రక్తంలో చక్కెరస్థాయి ఎక్కువగా అనియంత్రిత స్థితిలో ఉండడం. ఇది వ్యాధి కాదు. శరీరంలో ఇన్సులిన్ తగ్గడం వల్ల ఏర్పడే అసమానత. సాధారణంగా ఒక లీటరు రక్తంలో గ్లూకోజ్ 100 మిల్లీ గ్రాములు ఉండాలి. దానికంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉన్నట్లు భావించాలి. సాధారణంగా పరిగడపున రక్త, మూత్ర పరీక్షలు చేసి గ్లూకోజ్ స్థాయి తెలుసుకుంటారు. మధుమేహంలో ప్రధానంగా మూడు రకాలు ఉంటాయి. టైప్-1, టైప్-2, జెస్టేషనల్.

టైప్-1 మధుమేహం..

క్లోమ గ్రంథిలో బీటాకణాలు నశించి ఇన్సులిన్ స్రవించకపోవడం వల్ల ఈ రకం మధుమేహం వస్తుంది. సాధారణంగా జన్యు కారణాల వల్ల టైప్ 1 మధుమేహం వస్తుంది. ఆకలి విపరీతంగా వేయడం, ఉన్నట్టుండి బరువు తగ్గిపోవడం, బలహీనత, చిరాకు, వాంతులు, వికారం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

టైప్-2 మధుమేహం..

శరీరం సరైన స్థితిలో ఇన్సులిన్‌ను వినియోగించుకోలేనప్పుడు టైప్-2 మధుమేహం వస్తుంది. ఈ రకం మధుమేహం వయసు పైబడడం, ఊబకాయం, శారీరక శ్రమలేని జీవన విధానం మొదలైన వాటి వల్ల వస్తుంది. చూపు తగ్గిపోవడం, కాళ్ల తిమ్మిర్లు, మొద్దుబారినట్లు అనిపించడం, కాళ్ల మీద గాయం అయినప్పుడు త్వరగా మానకపోవడం, చర్మం మీద దురదలు అనిపించడం వంటి లక్షణాలు ఉంటాయి.

జెస్టేషనల్ మధుమేహం..

హార్మోన్లలో సంభవించే తేడాల వల్ల గర్భధారణ సమయంలో కొంతమందిలో వస్తుంది. ప్రసవానంతరం తగ్గిపోతుంది. అయితే ఇలా గర్భధారణ సమయంలో మధుమేహం వచ్చిన వారిలో సగానికి సగం మందిలో తరువాత వయస్సులో టైప్-2 మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వారు ఆహార, వ్యాయామాల విషయంలో శ్రద్ధ వహించాలి.

మధుమేహం లక్షణాలు..

తరచుగా మూత్ర విసర్జన..: శరీంలో చక్కెర మోతాదు పెరిగిపోయినప్పుడు శరీరం కిడ్నీల ద్వారా దానిని బయటకు పంపే ప్రయత్నం చేస్తుంది. దాని వల్ల తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది.

చర్మం పొడిబారిపోయి దురదలు పెట్టడం..: ఎక్కువసార్లు మూత్ర విసర్జన చేయాల్సి రావడంతో శరీరం ఎండిపోయి, చర్మం పొడిబారిపోతుంది. స్నిగ్ధత కోల్పోవడం వల్ల దురదలు వస్తాయి. రక్తంలో చక్కెర నిల్వలు ఎక్కువగా ఉండడం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. బ్యాక్టీరియా వంటి సూక్ష్మక్రిములు పెరిగి అంటువ్యాధులకు ఆస్కారం ఏర్పడుతుంది.

మధుమేహ నియంత్రణకు సూత్రాలు..

బరువును అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయులు అయిన మధుమేహ వ్యాధిగ్రస్తులు బరువును ఎప్పటికప్పుడు చూసుకోవాలి. కఠినమైన ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామం, ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలి. చురుకుగా ఉంటూ రోజూ అరగంట వ్యాయామం చేస్తే ప్రమాదాలను నియంత్రించుకోవచ్చు. మానసిక ఆందోళనను, ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఫాస్ట్ ఫుడ్ పూర్తిగా నియంత్రించాలి.

తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు..

మధుమేహులు కాకరకాయలు, నేరేడుపండు, మెంతులు, దంపుడు బియ్యం, ముడి బియ్యం, ఆకుకూరలు, క్యారెట్ వంటి ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. మామిడి పండు, ద్రాక్ష, సీతాఫలం, సపోటా, అరటిపండు, కిస్మిస్, ఖర్జూరం, ఆలుగడ్డ, పాలిష్ చేసిన బియ్యం వంటి పదార్థాలు తీసుకోవద్దు. పాస్ట్ ఫుడ్ కల్చర్ వల్ల పిల్లలనూ మధుమేహం వెంటాడుతోంది.

అరటిపండుతో అన్నీ లాభాలే

సీజన్ ఏదైనా అందుబాటులో ఉండే పండు అరటిపండు. అరటిపండుతో ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయి. అందుకే మధుమేహం లేనివాళ్లు ప్రతిరోజు ఒక అరటిపండైనా తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అరటిపండులో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. సులభంగా జీర్ణమవుతుంది. సీజన్ ఏదైనా అందుబాటులో ఉండే పండు అరటిపండు. అరటిపండుతో ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయి. అందుకే మధుమేహం లేనివాళ్లు ప్రతిరోజు ఒక అరటిపండైనా తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అరటిపండులో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. సులభంగా జీర్ణమవుతుంది. మలబద్ధకం ఉన్నవారికి చాలా మేలు చేస్తుంది. అజీర్తిని పోగొడుతుంది. మరి ఇంతటి ప్రత్యేకతలున్న అరటిపండు ఆరోగ్యానికి చేసే మేలు ఏంటో తెలుసుకుందాం..

ప్రయోజనాలు..

1. అరటిపండులో పొటాషియం ఎక్కువ మోతాదులో

ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలకు చాలా మంచిది. శరీర కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది.

అరటిపండులో ఉండే పోషకాలు ఆస్తమా, అధిక రక్తపోటు, క్యాన్సర్‌ను నివారిస్తాయి.

2. కిడ్నీల ఆరోగ్యానికి కూడా అరటిపండు ఉపకరిస్తుంది. వారానికి రెండు లేదా మూడు అరటి పండ్లు తినడంవల్ల కిడ్నీ సంబంధిత జబ్బుల బారినపడే ముప్పు నుంచి తప్పించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

3. అరటిపండులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మలబద్ధకానికి మంచి మందు. రోజుకో అరటిపండు తింటే ఈ సమస్య తగ్గిపోతుంది.

4. అరటిపండులో కొవ్వులు తక్కువ మోతాదులో ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారు తినవచ్చు. ఇందులో ఉండే పిండిపదార్థం కడుపు నిండిన భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుంది.

5. అరటిపండు పేగులను ఉత్తేజపరుస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

6. అరటి పండులో ఉండే 'బాన్‌లెక్' అనే రసాయనానికి ఎయిడ్స్ వైరస్‌పై పోరాడే శక్తి ఉంది. లెక్టిన్ రసాయనం వైరస్‌ను శరీరంలో ప్రవేశించకుండా అడ్డుకుని ఇన్‌ఫెక్షన్‌ను నిరోధిస్తుంది.

7. అరటిపండులో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో ప్రవేశించగానే సెరటోనిన్‌గా మారుతుంది. తద్వారా ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ప్రశాంతత కలుగుతుంది. రాత్రిపూట పాలతో కలిపి తీసుకుంటే నిద్ర బాగా పడుతుంది.

ముద్ర రుణంతో మారిన తలరాత.. భారీగా వ్యాపార విస్తరణ

ప్రజలకు జీవనోపాధిని కల్పించి, వారి ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. వ్యక్తుల ఆదాయం పెరిగితే వారి కుటుంబం బాగుపడుతుంది, తద్వారా సమాజం మెరుగుపడుతుంది.దాని నుంచి దేశం కూడా ప్రగతి పథంలో పయనిస్తుంది. ఇందులో భాగంగా ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. అవి క్షేత్రస్థాయిలో అర్హులకు అందినప్పుడే ప్రయోజనాలు కలుగుతాయి. ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా ఒక వ్యక్తి వ్యాపారంలో ఉన్నత శిఖరాలకు ఎదిగాడు. ప్రభుత్వ సాయాన్ని ఉపయోగించుకుని జీవితంలో గెలిచాడు. నలుగురికీ ఆదర్శప్రాయంగా నిలిచాడు.

వివరాలు ఇవీ..

బీహార్‌లోని వైశాలి జిల్లాలోని కతేర్మలా గ్రామానికి చెందిన దేవేంద్ర షా దాదాపు పదిహేనేళ్ల పాటు పాట్నా టెలిఫోన్ విభాగంలో డ్రైవర్‌గా పనిచేశాడు. అయితే అతడిని అకస్మాత్తుగా ఉద్యోగం నుంచి తొలగించారు. బతకడానికి వేరే ఆధారం లేకపోవడంతో దేవేంద్ర షా తన స్వ గ్రామానికి తిరిగి వచ్చేశాడు.

ఎంత కష్టబడినా నష్టాలే..

దేవేంద్ర షా తన గ్రామంలో వ్యవసాయం పనులు ప్రారంభించాడు. పంటలను సాగు చేయడం మొదలు పెట్టాడు. దానిలో పాటు ఆ గ్రామంలో పాలను కొనుగోలు చేసి నగరంలో విక్రయించే వ్యాపారం కూడా చేశాడు. కానీ అతడికి అవి కలిసి రాలేదు. వ్యాపారంలో విపరీతంగా నష్టం వచ్చింది. ఎంత కష్టబడినా ఆదాయం రాకపోడంతో దేవేంద్ర షాకు ఏమి చేయాలో తెలియలేదు. అప్పుడు ఒక స్నేహితుడు అతడికి పాల ఉత్పత్తుల వ్యాపారం ప్రారంభించమని సలహా ఇచ్చాడు. కానీ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో చిన్న గదిలోనే ఆ వ్యాపారం కూడా ప్రారంభించాడు.

ఆదుకున్న ముద్ర పథకం..

దేవేంద్ర షా దగ్గర పాలు పోయించుకునే ఖాతాదారులలో ఒక బ్యాంక్ మేనేజర్ కూడా ఉన్నాడు. వ్యాపారంలో పెట్టుబడికి ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) అనే పథకం ఉందని, దానిని ప్రయత్నించాలని అతడు సలహా ఇచ్చాడు. దీంతో దేవేంద్ర షా ఆ పథకానికి దరఖాస్తు చేసుకున్నాడు. ఆ పథకంలో రుణంగా లభించిన రూ.పది లక్షలతో తన వ్యాపారాన్ని బాగా విస్తరించాడు.

పెరిగిన వ్యాపారం..

2021 నాటికి అతడి వ్యాపారం బాగా పెరిగింది. అతను ముజఫర్‌పూర్, మోతీపూర్, వైశాలి వంటి ప్రాంతాలకు పాలు, పాల ఉత్పత్తులను సరఫరా చేయడం ప్రారంభించాడు. వ్యాపారం బాగా పెరగడంతో మరో ఆరుగురికి ఉద్యోగాలు ఇచ్చాడు.

నెలకు రూ.80 వేల ఆదాయం..

దేవేంద్ర షా దగ్గర నాణ్యమైన పాల ఉత్పత్తులు లభిస్తుండడంతో ప్రజల ఆదరణ పెరిగింది. ఇతడి దగ్గర పెరుగు చాలా రుచిగా ఉండడంతో కొనుగోలు దారులు పెరిగారు. నాణ్యతను బట్టి లీటర్‌ను రూ.60, రూ. 65 రూ. 75 ధరలకు విక్రయిస్తున్నాడు. అలాగే రూ.8, రూ.10, రూ.15 ధరలలో స్వీట్లు కూడా అమ్ముతున్నాడు.

కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్‌కు అప్లై చేస్తున్నారా..?

-ఆర్టీవో కొత్త రూల్స్..

-జూన్ 1 నుంచి అమల్లోకి..

బీ అలర్ట్

జూన్ 1, 2024 నుండి దేశవ్యాప్తంగా డ్రైవింగ్ లైసెన్స్‌ల తయారీకి సంబంధించిన నిబంధనలను మార్చనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకటించింది.ఇప్పటి వరకు ఉన్న నింధనలలో కొన్నింటిని సవరించింది. డ్రైవింగ్ లైసెన్స్, ట్రైనింగ్ సంబంధించిన నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఈ కొత్త రూల్స్ జూన్ 1 నుంచే అమలులోకి రానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిబంధనల మార్పు అంశంపై ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది. ఇది దేశవ్యాప్తంగా డ్రైవింగ్ లైసెన్స్‌లను పొందాలనుకునే వారికి చాలా ఉపశమనం కలిగిస్తుంది.కొత్త నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి ఏ వ్యక్తి ఆర్టీఓ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. బదులుగా, డ్రైవింగ్ నేర్పించే సంస్థలకు ప్రభుత్వం

సర్టిఫికేట్లను కూడా జారీ చేస్తుంది. దీంతో ఆర్టీఓ వద్దకు వెళ్లి పరీక్ష పెట్టే బదులు డ్రైవింగ్ స్కూల్ నుండే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉంటుంది. లైసెన్స్ కోసం అభ్యర్థులు ఆర్‌టీఓ ఆఫీసుకు వెళ్లడానికి బదులుగా మీరు ప్రైవేట్ ట్రైనింగ్ సెంటర్ల వద్ద డ్రైవింగ్ టెస్టుకు హాజరుకావచ్చు. వారు డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించి వాహనదారుడికి ఓ సర్టిఫికెట్ ఇస్తారు. ఆ సర్టిఫికెట్ తీసుకుని ఆర్‌టీఓ ఆఫీసులో ఇవ్వాల్సి ఉంటుంది. దానితో పాటు పలు పత్రాలు సమర్పించాలి. ఈ నిబంధనల ముఖ్య ఉద్దేశం నేరుగా ఆర్‌టీఓ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరాన్ని తగ్గిస్తుంది. పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా లైసెన్స్ జారీ చేయడం ద్వారా సమయం కలిసొస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.ప్రైవేట్ డ్రైవింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సైతం కేంద్రం పలు నిబంధనలు పెట్టింది. లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కోసం అయితే ఒక ఎకరం భూమి కలిగి ఉండాలని స్పష్టం చేసింది. అలాగే ఫోర్ వీలర్ శిక్షణ కోసం అయితే మరో 2 ఎకరాల భూమి అదనంగా ఉండాలని చెప్పింది. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు అన్ని రకాల సౌకర్యాలు కలిగి ఉంటేనే వారికి ప్రభుత్వం లైసెన్స్ జారీ చేస్తుంది.మరోవైపు ఇక్కడ ఉండే ట్రైనర్లకు కూడా కొన్ని నిబంధనలు విధించింది. ట్రైనర్లకు కనీసం హైస్కూల్ డిప్లామా అర్హత తప్పనిసరి చేసింది కేంద్రం. కనీసం 5 ఏళ్ల డ్రైవింగ్ అనుభవం ఖచ్చితంగా ఉండాలని చెప్పింది. బయోమెట్రిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సిస్టమ్స్ మౌలిక అంశాలపై అవగాహన ఉండాలని సూచించింది. లైట్ మోటార్ వెహికల్ శిక్షణ 4 వారాల్లో లేదా కనీసం 29 గంటల్లో పూర్తి చేయాలని వివరించింది.అలాగే ఈ శిక్షణ రెండు విభాగాలుగా ఉండాలని కేంద్రం సూచించింది. థియరీ కోసం 8 గంటలు, ప్రాక్టికల్ కోసం 21 గంటలు కనీసం కేటాయించాలని పేర్కొంది.. హెవీ మోటార్ వెహికల్స్ అయితే 38 గంటల కనీస శిక్షణ.. 8 గంటలు థియరీ ఎడ్యుకేషన్, 31 గంటలు ప్రాక్టికల్ శిక్షణ తప్పనిసరి చేసింది.. కొత్తగా లైసెన్స్ తీసుకునేందుకు ప్రయత్నించేవాళ్లు ఈ నిబంధనలు దృష్టిలో ఉంచుకోవాలని తెలిపింది.

మార్కెట్

కేంద్రానికి రూ.2.11లక్షల కోట్ల డివిడెంట్ ప్రకటించిన ఆర్‌బీఐ

కేంద్రంలో కొత్త ఏర్పడబోయే సర్కారు భారతీయ రిజర్వ్ బ్యాంక్ గుడ్‌న్యూస్ చెప్పింది. తొలిసారిగా కేంద్రానికి డివిడెంట్ కింద రూ.2.11 లక్షల కోట్లు ఇవ్వాలని సెంట్రల్ బ్యాంక్ నిర్ణయించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం సమావేశమైంది. కేంద్రంలో కొత్త ఏర్పడబోయే సర్కారు భారతీయ రిజర్వ్ బ్యాంక్ గుడ్‌న్యూస్ చెప్పింది. తొలిసారిగా కేంద్రానికి డివిడెంట్ కింద రూ.2.11 లక్షల కోట్లు ఇవ్వాలని సెంట్రల్ బ్యాంక్ నిర్ణయించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం సమావేశమైంది. ఈ భేటీలో కేంద్రానికి 2024 ఆర్థిక సంవత్సరానికి రూ.2.11లక్షల డివిడెంట్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 141శాతం ఎక్కువ కావడం విశేషం. 2023 ఆర్థిక సంవత్సరంలో సెంట్రల్ బ్యాంక రూ.87,416 కోట్లు కేంద్రానికి బదిలీ చేసింది.ఈ ఏడాది రూ.75వేలకోట్ల నుంచి రూ.1.20లక్షల కోట్లు డివిడెంట్ విడుదలవుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేశారు. వారి అంచనాలకు అందని రీతిలో ఆర్‌బీఐ డివిడెంట్‌ను ప్రకటించింది. గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో సెంట్రల్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు బుధవారం ముంబయిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేశీయ ఆర్థిక దృక్పథంతో సహా దేశీయ ఆర్థిక దృక్పథంపై చర్చించారు.

ఈ ఆహారంతో అలసట, నిస్సత్తువ మటుమాయం

ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో దాదాపు ప్రతి ఒక్కరినీ నిస్సత్తువ, అలసట ఆవహిస్తుంది. అయితే ఉదయాన్నే పోషక విలువలతో కూడిన అల్పాహారంతో రోజంతా ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు. ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో దాదాపు ప్రతి ఒక్కరినీ నిస్సత్తువ, అలసట ఆవహిస్తుంది. అయితే ఉదయాన్నే పోషక విలువలతో కూడిన అల్పాహారంతో రోజంతా ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు. ప్రొటీన్, ఆరోగ్యకర కొవ్వులతో రోజును ప్రారంభించడం మేలని వారు సూచిస్తున్నారు. మనం తీసుకునే ఆహారంలో చిన్నపాటి మార్పులతో రోజంతా హుషారుగా గడుపుతూ అలసటను పారదోలవచ్చని చెబుతున్నారు. వైట్ బ్రెడ్, పేస్ట్రీస్ వంటి రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లను తీసుకోవడం నిలిపివేసి వాటి స్థానంలో బ్రౌన్ రైస్, క్వినోవా వంటి కాంప్లెక్స్ కార్బ్స్‌తో పాటు బీన్స్, పప్పు ధాన్యాలు, స్వీట్ పొటాటోస్, కార్న్ వంటి పిండిపదార్థాలతో కూడిన కూరగాయలు అధికంగా తీసుకోవాలని ప్రముఖ క్లినికల్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ సంగీతా తివారీ చెబుతున్నారు. ఇవి శక్తిని మెల్లిగా విడుదల చేస్తూ, ఎక్కువ సేపు అలసటకు గురికాకుండా చూస్తాయని చెప్పారు. ఇక శరీరంలో కణాలు, ఎంజైమ్స్‌ను బలోపేతం చేసేందుకు ప్రొటీన్‌ను అధికంగా తీసుకోవాలి. ఇది బ్లడ్ షుగర్‌ను నియంత్రించగంతో పాటు శక్తి హీనం కాకుండా నిలువరిస్తాయని వివరించారు.చికెన్, ఫిష్, తోఫు, నట్స్ వంటి లీన్ ప్రొటీన్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు.

సొంతింటి కల నెరవేరాలా..?

అనసవర ఖర్చులపై నియంత్రణ ఉంటే పొదుపు పెరుగుతుంది. అది కొంత కాలానికి పెద్ద మొత్తంగా మారి ప్రయోజనం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా పెరిగిన తర్వాత సొంతిల్లు సమకూర్చుకోవడం దాదాపు సాధ్యంగానే మారింది. వివిధ రియల్ ఎస్టేట్ కంపెనీలు అపార్టుమెంట్లను కట్టి వాటిలో ఫ్లాట్లను విక్రయిస్తున్నాయి. వాటికి బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఆ రుణం ద్వారా ఫ్లాట్ ను సొంతం చేసుకోవచ్చు. బ్యాంకుల ప్రతినెలా ఈఎంఐ రూపంలో వాయిదాలు చెల్లించవచ్చు. ఫ్లాట్ కొనుగోలు చేయడానికి ముందుగా కొంత డబ్బును డౌన్ పేమెంట్ గా కట్టాలి. మిగిలిన దానిని బ్యాంకు రుణంగా ఇస్తుంది. డౌన్ పేమెంట్ ఎంత ఎక్కువ ఉండే అంత లాభం ఉంటుంది. వడ్డీ ఎక్కువగా చెల్లించే అవసరం ఉండదు. సాధారణంగా ఫ్లాట్ ఖరీదులో దాదాపు 20 శాతం డౌన్ పేమెంట్ గా ఉంటుంది. కాబట్టి ఆ డౌన్ పేమెంట్ కోసం సొమ్ములు

పొదుపు చెయ్యాలి. కొన్ని సులభమైన పద్ధతులు పాటిస్తే అది సాధ్యమవుతుంది. ఆ పద్ధతులను ఇప్పుడు తెలుసుకుందాం.పరిశీలన.. ముందుగా మీరు సంపాదిస్తున్న ఆదాయం, మీరు చేస్తున్న ఖర్చులను పరిశీలించండి. మీకు అయ్యే ఖర్చులను లెక్కలను వేసుకోండి. వాటిలో కొన్ని ఖర్చులను తగ్గించుకుని పొదుపు పెంచుకునే చర్యలు తీసుకోండి. సక్రమమైన ఆర్థిక ప్రణాళిక వేసుకోండి. ఇప్పటికే ఉన్న రుణాలను సక్రమంగా చెల్లించండి. దాని ద్వారా మీ క్రెడిట్ స్కోర్ పెరిగి, త్వరగా రుణం మంజూరు కావడానికి దోహద పడుతుంది. అనువైన ఎంపిక.. సాధారణంగా డౌన్ పేమెంట్ 20 శాతం ఉంటుంది. అయితే ఇంకా తక్కువ డౌన్ పేమెంట్‌లతో లోన్ ఆఫ్ న్లు కూడా ఉన్నాయి. వాటినన్నింటినీ పరిశీలించి, మీకు అనువుగా ఉన్న దానిని ఎంపిక చేసుకోండి. మీ పొదుపు లక్ష్యాలను పెంచుకోవడం ద్వారా మీ కలను తొందరగా సాకారం చేసుకోవచ్చు.పొదుపునకు ప్రాధాన్యం.. పొదుపునకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. మీ తనిఖీ ఖాతా నుంచి మీ డౌన్ పేమెంట్ సేవింగ్స్ ఖాతాకు పొదుపులను బదిలీ చేయండి. ఈ విధానం మీరు పొదుపుకు ప్రాధాన్యం ఇస్తున్నారని నిర్ధారిస్తుంది.ఖర్చుల నియంత్రణ.. మీ ఖర్చు అలవాట్లను విశ్లేషించండి. వాటిని తగ్గించుకునే విధానాలనూ ఆలోచించండి. రోజూ బయట తినే అలవాటు ఉంటే మార్చుకోండి. దీనివల్ల ఆరోగ్యంతో పాటు పొదుపు కూడా పెరుగుతుంది. అలాగే మీ ఆదాయాన్ని పెంచుకోవడానికి మార్గాలను వెతకండి. ఫ్రీలాన్స్ అవకాశాలను అన్వేషించండి. మీ ఆదాయంలో చిన్న పెరుగుదల కూడా మీ పొదుపును కాలక్రమాన్ని గణనీయంగా వేగవంతం చేస్తుంది.అదనపు పొదుపులు.. పన్ను రీఫండ్‌లు, పని బోనస్, ఊహించని బహుమతులు మీ పొదుపులను సూపర్ ఛార్జ్ చేస్తాయి. అంటే గణనీయంగా పెంచుతాయి. ఇలాంటి వాటిని ఒక ప్రత్యేక ఖాతా తెరిచి జమ చేయండి. దీర్ఘకాలిక లక్ష్యాలు.. మీ పొదుపు పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించండి. దానిని పెంచడానికి అవసరమైన విధంగా మీ ప్లాన్‌ను సర్దుబాటు చేయండి. ఊహించని ఖర్చులకు తాత్కాలిక సర్దుబాట్లు అవసరం కావచ్చు, కానీ మీ దీర్ఘకాలిక లక్ష్యాన్ని వదులుకోవద్దు.

నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్పీ సురేష్ కుమార్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది (నినాదం న్యూస్): నకిలీ విత్తనాలను విక్రయిస్తూ పట్టుబడితే కఠినచర్యలు తీసుకొంటామని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్,బుధవారం రోజున ఓ ప్రకటనలో తెలిపారు.అమాయక రైతులను మోసం చేస్తూ అక్రమార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారు.కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం ద్వారా సరైన దిగుబడి రాక రైతులు పెద్దసంఖ్యలో నష్టపోతున్నారు .రైతులు నకిలీవిత్తనాల ముఠాలబారిన పడకుండా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయాధికారులతో కలిసి సమన్వయం చేసుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ బుధవారం రోజున ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విత్తన దుకాణాలలో తనిఖీ లు చేపట్టే విధంగా పోలీసు అధికారు లకు ఆదేశాలను జారీ చేయడం జరిగిందని తెలియజేశారు.రైతులకు మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా చేసి నకిలీ,కల్తీ విత్తనాలను సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర గౌరవ డీజీపీ గారి ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరిం చడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీవిత్తనాలను విక్రయించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారిని అరికట్టడంలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విత్తనాలు దుకాణాల యజమానులకు పలు సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు.నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్‌లు లేకుండా దుకాణాలను నడిపినా, రికార్డులను సరైన పద్ధతిలో మెయింటైన్ చేయకపోయినా, నకిలీ విత్తనాలను విక్రయించినా యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగిందని తెలియ జేసారు. అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం, మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు నకిలీ మరియు కల్తీ విత్తనాల అక్రమ రవాణాను,సరఫరాను అరికట్టడం జరిగుతుందని తెలిపారు.

జీవ వైవిధ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

కొమురంభీమ్ ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి,మే22(నినాదం న్యూస్) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ జీవ వైవిధ్య పరి రక్షణ దినోత్సవంను అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతు, జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆసిఫాబాద్ డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్, రెబ్బెన ఇన్చార్జ్ రేంజ్ అధికారి శ్రీధరచారి అన్నారు. జీవవైవిధ్య దినోత్సవంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నుండి నిర్వహించిన బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ కొమరం భీం అంబేద్కర్ చౌక్ నుండి తిరిగి జిల్లా కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవవైవిధ్య రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంతోపాటు, అటవీ సంరక్షణలో తమతో కలిసి రావాలన్నారు. జంతువుల సంరక్షణ ఉన్నప్పుడే పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుత సంవత్సరం 48 నుండి 50 డిగ్రీల వరకు వేసవి తాపం చేరిందంటే దానికి పర్యావరణ సమతుల్యం లేకపోవడమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సరోజ రాణి, సెక్షన్ అధికారులు సత్యనారాయణ, లక్ష్మణ్, సతీష్, కొమ్మాల్, బీట్ అధికారులు రాజేష్, రజిత, విద్య, ఉమారాణి, స్వప్న, కిషోర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే కఠిన చర్యలు

తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి

సుల్తానాబాద్, మే 22 (నినాదం న్యూస్): ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసు క,మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మాఫియాను హెచ్చరించారు. ఈమేరకు బుధవారం సుల్తానాబాద్ తాహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, మట్టి అక్రమంగా తర లించడం చట్ట ప్రకారం నేరమని,అక్రమ తరలింపు నివారణకు ప్ర జలందరూ కృషి చేయాలనీ అన్నారు. మానేరు నది వద్ద ఇసుక తరలింపుకు ఎటువంటి అనుమతి లేదని, మానేరునదిపరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకతరలించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలుతీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు,అలాగే అక్రమంగా ఇసుక, మట్టి రవాణా చేసే వాహనాల యజమానులు, డ్రైవర్లు పై కేసులు నమోదు చేస్తామని పేర్కొ న్నారు.

రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

నీరుకుల్లలో పట్నాల మహోత్సవంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

సుల్తానాబాద్, మే 22 (నినాదం న్యూస్): రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు బుధవారం సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవ కార్యక్ర మానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మొక్కులు చెల్లించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో పెద్దపల్లి ని యోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే విజయ రమణారావు నిశాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు,గౌడ సంఘం సభ్యులు త దితరులు పాల్గొన్నారు.

పోలీసులకు చిక్కిన కిలాడి లేడి...

కోదాడ,మే 22నినాదం న్యూస్):కోదాడ బస్ స్టాండ్ లో గత నెల 18న మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహిళ నుండి రూ. 2,00,000 రూ .విలువైన బంగారు ఆభరణాలు, నగదు దొంగతనం చేసిన కేసులో నిందితురాలిని కోదాడ పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని గోల్డ్ షాప్ బజార్‌లో ఈ మహిళ అనుమానాస్పదంగా తిరుగుతుండగా మహిళరంజిత్ రెడ్డి ,సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారించారు. తన పేరు కర్రెద్దుల లలిత భర్త రవి అని నెల్లూరు జిల్లా కావాలి మండలం బుడంగుంట అని తెలిపింది. తాను బస్ స్టేషన్ నందు దొంగిలించిన బంగారు ఆభరణాలు ఒక చంద్రహారం, రెండు జతల చెవి దిద్దులు, ఒక ముక్కు పుడక, ఒక బంగారు ఉంగరం (సుమారు 6 తులాలు) రూ. 30,000 రూ .నగదును ఆమె వద్ద నుండి స్వాదీనం చేసుకున్నారు. నిందితురాలైన ఇట్టి మహిళపై రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు 50 కి పైగా కేసులు పెండింగ్ లో ఉన్నాయి, అదే విధంగా ఆమె పలుమార్లు జైలు శిక్ష అనుభవించిదని ఎస్ ఐ తెలిపారు. నిందితురాలి అరెస్టు లో కీలకంగా వ్యవహరించిన కోదాడ పట్టణ రంజిత్ రెడ్డి, సిబ్బంది సతీష్, యెల్లారెడ్డి తదితరులను కోదాడ టౌన్ సిఐ రాము అభినదించినారు.

కెనాల్‌లో పిచ్చి మొక్కలు..

పట్టించుకోని అధికారులు

మంచిర్యాల టౌన్, మే 22 (నినాదం న్యూస్): మంచిర్యాల పట్టణ ప్రాంతానికి సమీపంలో ఉన్న వేంపల్లిలో కొత్తపల్లి శివారులోని ఆర్‌టిఓ కార్యాలయం వెనక భాగంలో గల సర్వేనెంబర్ 14 ఆనుకొని ఉన్న కెనాల్‌లో పిచ్చిమొక్కలు విస్తృతంగా మొలిచి వచ్చే వర్షాకాలం రైతుల పంటలకు విగాథం కలిగించే విధంగా పిచ్చి మొక్కలు మొలిచాయి. సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పట్టించుకున్న పాపనపోలేదు. రైతుల పంటలకు నష్టం కలిగిన పట్టించుకునే అధికారి కానరావడం లేదు.ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ విషయమై ఇరిగేషన్‌శాఖ ఏఈనీ చరవాణి ద్వారా సంప్రదించగా కెనాల్‌లో పిచ్చి మొక్కలు మొలిచిన విషయం మా దృష్టికి వచ్చింది ఈ విషయమై త్వరలో చర్యలు చేపడతామని ఏఈ గౌతమ్, ఇరిగేషన్ శాఖ తెలిపారు.

ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేలా చూడాలి

వెంకటేశ్ ధోత్రే, జిల్లా కలెక్టర్

సిర్పూర్, మే 22(నినాదం న్యూస్) ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ప్రైవేటు పాఠశాలలకంటే మెరుగ్గా తీర్చిదిద్దాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం కాగజ్నగర్ పర్బాన్ గూడలో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనుల పురోగతిని అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో, ఐటీడీఏ. ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తాతో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతుల పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా, టాయిలెట్లు, శానిటేషన్ పనులు, ఫ్యాన్స్, మరమ్మతుల పనులను వేగవంతం చేయాలన్నారు. పాఠశాల ఆవరణలో ఎలాంటి చెత్త పేరుకుపోకుండా చూడాలన్నారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదవుకునేలా మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వ బడికి వచ్చేలా తల్లిదండ్రుల్లో, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.అనంతరం కాగజ్ నగర్ మున్సిపాలిటీ సింగం బస్తీలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల ఏర్పాట్లపై ఆరా తీశారు. నిర్ణీత సమయంలోగా మరమ్మతులు పూర్తిచేయాలని తెలిపారు. శిథిలావస్థలో వున్న వంట గదికి మరమ్మతులు చేయాలని తెలిపారు. తాగునీటి సౌకర్యం, విద్యుత్ సదుపాయం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు సత్వరమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, మండలా భివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూమి కబ్జాపై ఉన్నతాధికారులకు బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ ఫిర్యాదు

మంచిర్యాల టౌన్ మే 22 (నినాదం న్యూస్): మంచిర్యాల పట్టణంలోని స్థానిక ఏసిసి ప్రాంతంలో గల కార్మల్ స్కూల్ వెనుక భాగంలో గల సర్వేనెంబర్ 283లో గల పూర్తి విస్తీర్ణం 13 ఎకరాల 35 గుంటల భూమిలో ప్రభుత్వ భూమి 9 ఎకరాల 6గంటలు భూమి మాత్రమే ప్రభుత్వ భూమిగా రెవెన్యూ రికార్డులలో నమోదైనట్టు సమాచారం. 283/1 ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నీటి సరఫరా కోసం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ 9 గుంటల భూమిలో పైప్లన్ నిర్మాణం చేశారు.283/2,2 ఎకరాల భూమి గోవిందరెడ్డి అనే వ్యక్తిపై పట్టాగ రెవెన్యూ రికార్డులు నమోదు అయినట్టు సమాచారం. 283/3 గల 2 ఎకరాల20 గుంటల భూమి మెరుగు రాములు పట్టా భూమిగా రెవెన్యూ రికార్డులలో నమోదయినట్టు సమాచారం. మిగతా ప్రభుత్వ భూమైనటువంటి 9ఎకరాల6 గుంటల భూమిలో కొంతమంది అక్రమార్కులు మే 19వ తేదీన ఆదివారం రోజున ప్రభుత్వ కార్యాలయాల్లో సెలవు దినం కావడం వలన కబ్జాకు అనుకూలం అని చూసుకొని కబ్జాకు యత్నం చేశారు. ఇట్టి విషయం తెలుసుకున్న స్థానిక మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సమాచారం తెలుసుకొని రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజీజ్ నేతృత్వంలో అక్రమార్కుల బ్లేడ్ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఆ మరసటిరోజు స్థానిక మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తహసిల్దార్ కరమకొండ రమేష్ నేతృత్వంలో ఆర్ ఐ అజీజ్, సర్వేయర్, ప్రసాద్, రికార్డర్

అసిస్టెంట్ దశరథం, వీరితో పాటుగా మంచిర్యాల్ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, కబ్జాకు ప్రయత్నించి స్థలాన్ని ఫీల్డ్ ఎంక్వయిరీ చేశారు. ఈ విషయమై స్థానిక మంచిర్యాల పురపాలక సంఘం బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్ మాట్లాడుతూ 283 సర్వే నంబర్లో గల భూమి కబ్జా చేయడానికి కొంతమంది అక్రమార్కులు ప్రయత్నిస్తున్నారని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈవిషయమై ఫిర్యాదు చేయడానికి పార్టీ కౌని లర్లతో కలిసి అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ (రెవెన్యూ)కు వారి కార్యాలయంలో వీరందరూ కలిసి కబ్జాదారులపై కఠిన చర్య లు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అట్లాగే మంచిర్యాల పురపా లక సంఘంలో, పురపాలక సంఘం కమిషనర్ మారుతి ప్రసాద్ కు సైతం 283 కబ్జా యత్నానికి గురైన స్థలంలో బ్లేడ్ ట్రాక్టర్ తో ప్రహరీ గోడలు కూల్చివేసి ఆస్తి నష్టం జరిగినందున నష్టపరిహా రాన్ని రికవరీ చేయాల్సిందిగా, కబ్జాదారులపై కఠినచర్యలు తీసుకోవాలని మంచిర్యాల పురపాలక సంఘం బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్ ఇతర కౌన్సిలర్లు కలిసి ఫిర్యాదు అందజేశారు.

భూమి కబ్జా విషయమై స్థానిక మంచిర్యాల సీఐ చరవాణి ద్వారా సంప్రదించగా అక్రమదారుల ట్రాక్టర్లను మాకు రెవెన్యూ సిబ్బంది సరెండర్ చేయడం మాత్రమే జరిగిందని, అక్రమదారులపై ఎలాంటి కేసు నమోదు చేయలేదని తెలిపారు.
-మంచిర్యాల్ సీఐ బన్సిలాల్

కబ్జా విషయంలో స్థానిక పురపాలక సంఘం కమిషనర్ మారుతి ప్రసాద్‌ని చరవాణి ద్వారా సంప్రదించగా వారు స్పందించలేదు.

భూమి కబ్జా విషయంలో ఇరిగేషన్ ఏఈ నీ చరవాణి ద్వారా సంప్రదించగా మేము మా సిబ్బందితో కలిసి, రెవెన్యూ సిబ్బంది సీజ్ చేసిన ట్రాక్టర్లను పోలీసు వారికి అప్పగించడం జరిగింది. ఫిర్యాదు కూడా అందించడం జరిగింది అని తెలిపారు.
-ఇరిగేషన్ ఏఈ గౌతమ్

ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి అమ్మా ఆదర్శ్ పాఠశాల పథకం

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్): బుధవారం కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని పర్ధన్‌గుడా గిరిజన ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సందర్శించి పాఠశాల భవనాలు పర్యవేక్షించి పటిష్టంగా అమ్మా ఆదర్శ్ పాఠశాల పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ శాఖా మరియు విద్యా శాఖా,గిరిజన సంక్షేమ శాఖా అధికారులను ఆదేశించారు. అదనపు జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారీ మాట్లా డుతూ ఐకేపీ అధికారులు, మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షులు,ఎంపిడిఓలు అందరూ ఈ పథకం అమలులో కీలక పాత్ర వహించాలని కోరారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికార- ఖుష్బు గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మా ఆదర్శ్ పాఠశాల పథకం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలొ అమలు చేయడం శుభపరిణామం అని పేర్కొన్నారు. ఈసంధ్భంగా అమ్మా ఆదర్శ్ పాఠశాల పనులులో నాణ్యత పాటించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖా ఉప సంచాలకులు ఆర్. రమాదేవి, డిఈఓ అశోక్,. పూర్కా ఉద్దవ్ , భారత్ కుమార్ కాగాజ్ నగర్ పాటశాల ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొన్నారు.

ఖేలో ఇండియా క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

డివైఎస్ఓ సురేష్ కుమార్

సుల్తానాబాద్ మే 22 (నినాదం న్యూస్): జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు సుల్తానాబాద్ లో ఏర్పాటు చేసిన ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని డివైఎస్ఓ సురేష్ కుమా ర్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు.ఈ మేరకు సుల్తానాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వ హిస్తున్న ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌ను బుధవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భం గా సురేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఖేలో ఇండియా కార్యక్రమంలో ఒకే ఒక ఖోఖో క్రీడా సెంటర్ ను మన పెద్దపల్లి జిల్లాకు నియమించడం మనకెంతో గర్వకారణం అని అన్నారు. అలాగే తెలంగాణ జిల్లాలో ఉన్న అన్ని సెంటర్లలో, పెద్దపల్లి జిల్లా సెంటర్లలోనె విద్యార్థిని విద్యార్థు లు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని అందరూ క్రమశిక్షణగా క్రీడా నైపుణ్యాన్ని నేర్చుకుని దేశ గ ర్వపడేలా మన జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. సుల్తానాబాద్ కోచ్ గా అంతర్జా తీయ క్రీడాకారుడు గేల్లు మధుకర్ ఉండటం మనకు గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ శంకర య్య, సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్,పిఈటిలు ప్రణయ్,ఇక్బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

న్యాయ నిర్ణేతగా అర్హత సాధించిన జై చంద్ర ప్రసాద్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 22 (నినాదం న్యూస్): ఈ నెల19నుండి 21 వరకు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వ ర్యంలో గద్వాల్ పట్టణంలో నిర్వహించిన జాతీయ న్యాయ నిర్ణేతల సెమినార్‌కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి10 మంది సబ్యులు పాల్గొన్నారని అసోసియేషన్ అధ్యక్ష,కార్యద ర్శులు బుచ్చి రామారావు,మాస్టర్ జిల్లపల్లి వెంకటస్వామిలు తెలిపారు. వారిలో నుండి 8మంది అర్హత సాధించారని వారు తెలిపారు.అర్హత సాధించిన వారిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి తైక్వాండో జాతీయ న్యాయ నిర్ణేతగా అతి చిన్న వయస్కు డిగా12సం వత్సరాల జిల్లపల్లి జై చంద్ర ప్రసాద్ అర్హత సాధించి రికార్డు సృష్టించాడని వారు పేర్కొన్నారు. అర్హత సాధించిన న్యాయ నిర్ణేతలను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి పి రఘునాథ్ రెడ్డి,జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజులాల్,రాజ్ మహ్మద్,బుగ్గ ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి,కన్నాల మాజీ సర్పంచ్ జిల్లపల్లి స్వరూపలు ప్రత్యేకంగా అభినందించారు.

క్రమశిక్షణతో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

కనగర్తిలో శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డివైఎస్ఓ

సుల్తానాబాద్, మే 22 (నినాదం న్యూస్): ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డివైఎస్ఓ సురేష్ పిలు పునిచ్చారు. ఈమేరకు పెద్దపల్లి జిల్లా ఓదెల మం డలం కనగర్తి గ్రామంలో నిర్వహిస్తున్న వేసవి క్రీ డా శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన సంద ర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో క్రీడ నైపు ణ్యాన్ని పెంపొందించుకోవాలని అని అన్నారు. అలాగే క్రీడలతో మానసిక ఉల్లాసం,చురుకు ద నం పెరుగుతాయి అని, క్రీడలలో అత్యుత్తమ ప్ర తిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా,రాష్ట్ర,అంత ర్జాతీయస్థాయికి ఎదగాలన్నారు.అంతకు ముందు శిక్షణ పొందుతున్న క్రీడాకారులను పరిచ యం చేసుకుని సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రమేష్, కొలనూర్ పిఈటి తాండ్ర ప్రణయ్ విద్యార్థులకు పాల్గొన్నారు.

దేవరకొండ డిపోలో ఘనంగా గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్

చింతపల్లి , మే 22 (నినాదం న్యూస్): దేవరకొండ ఆర్టీసీ డిపోలో "గ్రాండ్ హెల్త్ చాలెంజ్ 2024" కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్యం బాగుండాలని హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పగడాల సైదులు, ఉద్యోగులు, హెల్త్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్, కేటీఆర్‌లవి బ్రోకరేజ్ రాజకీయాలు

తెలంగాణ సెంటిమెంటుతో కోట్ల రూపాయలు స్వాహా - తీన్మార్ మల్లన్న ఆరోపణ

మణుగూరు మే 22(నినాదం న్యూస్): 2014 నుంచి 2023 వరకు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కేటీఆర్ చేసిన రాజకీయాలు బ్రోకరేజ్ రాజకీయాలని ఇవి పేద ప్రజలకు చాలా ప్రమాదకరమైనవి అని ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ తీవ్ర ఆక్షేపణ చేశారు. బుధవారం మణుగూరులో హనుమాన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు గ్రాడ్యుయేట్స్ ఓటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్ పేరుతో పది సంవత్సరాలు కేసీఆర్ ఆయన అనే కుటుంబ సభ్యులు చేసిన దందాలు అంతా ఇంతా కాకుండా ఉన్నాయని అని తీవ్రంగా ఆరోపించారు. కేటీఆర్ కుటుంబ సభ్యులకు నీతి నిజాయితీ అంటూ లేదని వాళ్ల స్వార్థమే వాళ్లకు ముఖ్యమని ఆయన ఆరోపించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన నేను అతి తక్కువ మెజార్టీతో ఓడిపోవడం జరిగిందని ఆ ఎన్నికల్లో కూడా పల్లా రాజేశ్వర్ రెడ్డి పేరుతో అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఈ కేసీఆర్ కేటీఆర్ కి పెద్ద దిగిపోయిన బుద్ధి రాలేదని ఆయన ఆరోపించారు. మరల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని కేసీఆర్ పెట్టిన ఎన్ని ఇబ్బందులు అయినా తట్టుకొని వందల కేసులు పెట్టిన వాటిని ముందుకు వచ్చానని అని అన్నారు. నాపై సుమారు 100 కేసులు ఉన్నాయని అవి కేవలం పేద ప్రజల కోసం మాత్రమే పోరాట సమయంలో దుర్మార్గంగా కేసీఆర్ కేటీఆర్ కలిసి పెట్టించిన దొంగ కేసులైన అని ఆరోపించారు. నాపై అనేక దాడులు చేపించారు జైలు పాలు చేపించారు అయిన పడి లేచే పేద ప్రజల అభ్యున్నతి కోసం మాత్రమే పోరాటం చేసి ముందుండి నడిచాను అని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను టీవీ న్యూస్ ద్వారా ప్రచారం చేసినందుకే నాపై కుట్ర బన్నీ ఈ కేసీఆర్ దుర్మార్గపు రాజకీయాలు చేశారని ఆయన అన్నారు. 2014లో తెలంగాణ ముందు కేసీఆర్ ఆస్తులు ఎన్ని ఈరోజు కేసీఆర్ ఆస్తులు ఎన్ని ప్రజలే గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లిక్కర్ దందాలో చిక్కుకున్న ముద్దుల కూతురు కవిత తీహార్ జైల్లో జీవితం గడుపుతుందని ఇంకా కేసీఆర్ కి కేటీఆర్ కి ఆయన కుటుంబ సభ్యులకు బుద్ధ రాలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతానికి తలమానికంగా ఉన్న సింగరేణి కాలరీస్ ని బిజెపి ప్రభుత్వంతో లోపాయికార ఒప్పందం చేసుకుని ప్రైవేటుపరం చేయాలని చూసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలవద్దని చేశారు లక్షల రూపాయలు ఖర్చు చేసి నాపై వ్యతిరేకం ప్రచారం నిర్వహించారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు కేసీఆర్ తాతలు దిగొచ్చిన చింతమడక మొత్తం కదిలి వచ్చిన నా గెలుపును ఆపే శక్తి బిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదని ఆయన వెల్లడించారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందని ఇదే పినపాక నియోజకవర్గం లో గోదావరి వరదలకు ప్రజలు అల్లాడిపోతుంటే ఎనిమిది లక్షలు నిత్యవసర సరుకులు పంపించిన చరిత్ర నాదని ఆయన అన్నారు. నాకున్న కోటిన్నర ఆస్తిని ఇప్పటి ప్రభుత్వానికి రాసి ఇచ్చి రాజకీయాలకు రావడం జరిగిందని ఇది కేవలం పేద ప్రజలు ఉద్యోగులు వారి కష్టాలు తీర్చేందుకు మాత్రమే రాజకీయాలకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. పేదవాడ హక్కుల కోసం నిర్విరామంగా పోరాటం చేసిన తీన్మార్ మల్లన్న ప్రతి ఒక్కరు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు 8 9 తారీకుల్లో జీతాలు ఇచ్చేవారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ఫస్ట్ తారీఖునే జీతాలు ఇచ్చే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అలాగే 2,00,000 ఉద్యోగాలు భర్తీకి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నాయని అందులో గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ ఫోర్ ఉద్యోగాలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 47 జీవో నెంబర్ తీసుకుని వచ్చి ప్రభుత్వ ఉద్యోగులు భార్యకు చోట ఉద్యోగాలు చేసే దుస్థితికి వచ్చిందని ఆయన అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే జీవో 47 రద్దుచేసి ఉద్యోగస్తుల్ని అన్ని విధాల ఆదుకుంటానని ఆయన అవయమించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల ప్రభుత్వంగా అతికొద్ది కాలంలో పేరు తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి కేసీఆర్ కంచెల ని పగలగొట్టిన ఘనత రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో లాగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా తీన్మార్ మల్లన్న అత్యధికంగా ఓట్లు వేసి గాడ్ గ్రాడ్యుయేట్స్ అందరూ అత్యధిక మెజార్టీ ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక పార్లమెంటు స్థానాలు 12 నుంచి 14 పార్లమెంట్ సీట్లు గెలుచుకోబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించడం జరిగిందని అన్నారు. రాబోయే కాలంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కొనసాగుతూ పేద ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల నీటిని నెరవేర్చి నిరూపిస్తామని ఆయన నమ్మబలికారు. కార్యక్రమంలో టిపిసిస సభ్యులు మణుగూరు పినపాక కరకగూడెం అశ్వాపురం బూర్గంపాడు మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఐ సిపిఎం టిడిపి మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలపై 'అధికార' దాడి



- సూది వేయవద్దని.. మందులు రాయవద్దని హెచ్చరికలు
- అధికారుల తీరుపై జనాగ్రహం
- కార్పొరేట్ ఆసుపత్రులకు మేలు చేయడానికే అని ప్రజల ఆరోపణలు

పాలేరు మే 22 (నినాదం): ఖమ్మం జిల్లాలో ఆర్ఎంపీలపై వైద్యాధికారులు వరుస దాడులు చేస్తూ వణుకు పుట్టిస్తున్నారు. ఆర్ఎంపీలు సూది వేయ కుండా, మందులు రాయకుండా కేవలం ప్రథమ చికిత్సకే పరిమితం కావా లని అధికారులు ఆంక్షలు పెడుతున్నారు. ఈ చర్యల వలన ఆర్ఎంపీలు ఉపాధి కోల్పోతుండగా పల్లె జనానికి వైద్యం అందక అవస్థలు పడుతు న్నారు. గత ప్రభుత్వాలు ఆర్ఎంపీల సేవలను గుర్తించి ప్రోత్సహిస్తూ శిక్షణ కూడా ఇప్పిస్తే ప్రస్తుత ప్రభుత్వం ఆర్ఎంపీలు నడిపే ప్రథమ చికిత్సా కేంద్రాలపై దాడులు చేస్తూ వారిని బజారునపడేయం పట్ల సర్వత్రా విమ ర్శలు వినిపిస్తున్నాయి. ఆర్ఎంపీలు బ్రతుకుతెరువు కోసం ప్రతి పల్లెలో చిన్నపాటి వైద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఆర్ఎం పీలు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని, అలాగాకుండా ప్రభు త్వ నిబంధనలు అతిక్రమించి సూదులు వేస్తూ సెలైన్లు పెట్టి మందులు రాస్తే కేసులు పెడతామని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే వైద్యాధికారుల తీరుని గ్రామీణ జనం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆర్ఎంపీలు రేయింబ వళ్లు గ్రామీణ ప్రజానీకానికి అందుబాటుగా ఉండి వైద్య సేవలు అందిస్తు న్నారని ప్రజలు కొనియాడుతున్నారు. ఆర్ఎంపీలను కాదని కార్పొరేట్ ఆసు పత్రులకు వెళితే టెస్టులు, స్కానింగ్‌ల ఖర్చు పేద మధ్యతరగతి ప్రజానీకం భరించలేకపోతోందని అంతేగాక గ్రామాల నుంచి పట్టణాల్లోని ప్రైవేట్ ఆస్ప త్రులకు వెళ్లే లోపే వైద్యం అంతక ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు అధికారులు తీరు చూస్తుంటే ఆర్ఎం పీలను ఇబ్బంది పెట్టి కార్పొరేట్ ఆసుపత్రులకు పరోక్షంగా మేలు చేయడా నికి అని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. కార్పొరేట్ హాస్పిటల్ కి వెళ్లి వచ్చిన రోగికి కంటిన్యూ వైద్యం చేయడానికి గ్రామాలలో ఆర్ఎంపీలే దిక్కు అని జనం చెబుతున్నారు. ప్రతి చిన్న సమస్యకు గవర్నమెంట్ హాస్పిటల్ రాత్రిపూట పోవాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుం ది. అధికారుల చర్యలు ఆర్ఎంపీల పొట్టగొట్టడమే గాకుండా పల్లె జనానికి వైద్యం అందకుండా చేయడమే అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్ఎంపీ వృత్తిమీద ఆధారపడి ఎందరో జీవిస్తున్నారు. అధికారుల ఆంక్షలు వారిని రోడ్డున పడేసేలా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, ఆర్ఎంపీల బ్రతుకుదెరువు దృష్ట్యా నిబంధనలు సడలించాలని ప్రజలు కోరుతున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తాం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట: బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ సదుపాయం పార్టీ కల్పించిందని.. ప్రమాద వశాత్తూ ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ప్రతి కార్యకర్తలకు అండగా నిలుస్తున్నామని.. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 48 మందికి రూ.2 లక్షల చొప్పున రూ.96 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తూ చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి రూ.2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన సుంచనకోట యాదగిరి ఇటీవల ప్రమాదవశాత్తూ నీట మునిగి చనిపోయాడు. వారి కుటుంబానికి మంజూరు అయిన రూ.2 లక్షల చెక్‌ను యాదగిరి భార్య మాధవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమేష్‌గౌడ్, ఎంపీటీసీ సునీతా మహేందర్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య, యువజన నాయకుడు ఆకుబత్తిని రాము పాల్గొన్నారు.

దేవర చిత్రంలో అవకాశం ఓ అదృష్టం

పాత్ర గురించి వివరించిన జాన్వీ కపూర్

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ డ్రామా ఫిల్మ్ 'దేవర' చిత్రంతో బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తన తాజా చిత్రం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్‌లో ఇచ్చిన ఇంట ర్వ్యూలో 'దేవర'లో పాత్ర గురించి మాట్లాడారు. 'ఇందులో 'తంగం' పాత్ర పోషిస్తున్నాను. అది ఎంతో వినోదాత్మకంగా ఉంటుంది. ఇప్పటి వరకు చేసిన షూటింగ్ చాలా సరదాగా జరిగింది. సెట్‌లోని వారంతా నాపై ఎంతో ప్రేమగా ఉంటారు. చిత్రయూనిట్ అంకితభా వానికి ఆశ్చర్యపోయాను. ఇది విభిన్నమైన కథ. అందంగా, ప్రత్యేకంగా ఉంటుంది. 'దేవర'లో అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఇంత మంచి చిత్రంలో నటించే అవకాశమిచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు' అని చెప్పారు. తాజాగా ఈ సినిమాలో తొలి పాటను విడుదల చేయగా దానికి మంచి ప్రేక్షకాదరణ లభించింది. త్వరలోనే రెండో పాట విడుదల చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోంది. ఓ సందర్భంలో దర్శకుడు ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఎన్టీఆర్, ఆయన అభిమానులకు 'దేవర' ప్రత్యేకంగా నిలుస్తుందని చెప్పడంతో దీనిపై అంచనాలు రెట్టింపయ్యాయి. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తోన్న ఈ చిత్రంలో శ్రీకాంత్ కీలకపాత్రలో కనిపిం చనున్నారు. ఈ చిత్ర మొదటి భాగాన్ని ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురా వాలని భావించారు. అయితే కొన్ని కారణాల వల్ల దీని విడుదలను అక్టోబర్ 10కి వాయిదా వేశారు.

చీరకట్టులో జాన్వీ అదుర్స్

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్టన్నింగ్ లుక్‌లో దర్శనమిచ్చారు. కంచి పట్టు చీర కట్టిన ఆ ముద్దుగుమ్మ.. తన అందాలతో ఆకర్షిస్తోంది. బ్లూ కలర్ శారీ కట్టుకున్న జాన్వీ.. ఆ పట్టు చీరపై క్రికెట్ డిజైన్ వేసుకున్నది. మిస్టర్ అండ్ మిస్సెస్ మహీ ఫిల్మ్ కోసం వారణాసిలో ప్రమోషన్ చేస్తున్న ధడక్ గర్ల్.. చాలా వెరైటీ శారీలో తళుక్కుమన్నది. గంగా నది తీరంలో పడవపై వెళ్తూ ఆమె తన చీరలో దాగిన డిజైన్ వర్క్‌ను ప్రజెంట్ చేసింది. బ్లూ కలర్ చీరపై చేయితో నేసిన డిజైన్ వర్క్ ఆకట్టుకంటోంది. 1983 వరల్డ్ కప్ గెలిచిన సందర్భానికి చెందిన క్షణాలను ఆ చీరపై అత్యంత కళాత్మకంగా డిజైన్ చేశారు. మిరుమిట్లు గోలిపే స్టేడియంలో ఓ బ్యాటర్ భారీ సిక్స్ కొట్టినట్లు ఆ చీర డిజైన్‌లో చూపించారు. క్రికెటర్లు పవర్‌ఫుల్ షాట్లు ఆడుతున్నట్లు కూడా డిజైన్‌లో క్రియేట్ చేశారు. షార్ట్ స్లీవ్ బ్లౌజ్ వేసుకున్న జాన్వీ.. బ్యాక్‌లెస్ టై నాట్‌తో సంప్రదాయబద్ధంగా కనిపించింది. క్రికెట్ స్టోరీ నేపథ్యం ఉన్న చిత్రంలో నటిస్తున జాన్వీ.. ఆ కాన్సెప్ట్‌తో డిజైన్ చేసిన చీరలో తన ఫ్యాషన్ ట్యాలెంట్‌ను ప్రదర్శించింది.

నినాదం సినిమా

ఓటిటిలోకి అజయ్ దేవగణ్..మైదాన్

బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం మైదాన్ . ఇండియన్ లెజెండరీ ఫుట్‌బాల్ కోచ్ అబ్దుల్ రహీమ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాకు అమిత్ రవీంద్రనాథ్ శర్మ దర్శకత్వం వహించాడు.. జీ స్టూడియోస్ సంస్థ, బోనికపూర్ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ సినిమా అనుకోని కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తూ.. ఎట్టకేలకు ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. ఇప్పుడు తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం రెంటల్ విధానంలో అందుబాటులోకి వచ్చింది. రూ.349కి ఈ సినిమాను ప్రైమ్ అందుబాటులో ఉంచింది. 1950-62 మధ్యకాలంలో ఫుట్‌బాల్ ఆటకు ఇండియాలో విపరీతమైన క్రేజ్ ఉండేది. అయితే ఫుట్‌బాల్ ఆటకు ఇంత ఆదరణ రావడానికి కారణం ఫుట్‌బాల్ కోచ్ అబ్దుల్ రహీమ. అతను కోచ్‌గా ఉన్నప్పుడే 1951, 1962లో భారత ఫుట్ బాల్ టీమ్ ఆసియా గేమ్స్ లో విజయం సాధించింది. ఇక అబ్దుల్ రహీమ్ కోచ్‌గా ఉన్నప్పుడు జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాగా.. అబ్దుల్ రహీమ్ పాత్రలో అజయ్ దేవగణ్ నటించగా.. అతడి భార్య పాత్రలో ప్రియమణి నటించింది. ఇక ఈ సినిమాలో గజ్రాజ్ రావ్. రుద్రానిల్ ఘోష్ కీలక పాత్రలు పోషించారు.

తమిళ కమిడియన్ సూరి మూవీ ట్రైలర్ విడుదల

గతేడాది వచ్చిన విడుతలై పార్ట్-1 సినిమాతో హీరోగా మంచి గుర్తింపు సంపాదించాడు తమిళ స్టార్ కమెడియన్ సూరి కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో సూరి నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు కూడా వచ్చాయి. కాగా ఈ మూవీ తర్వాత సూరి వరుస మూవీలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే విడుతలై పార్ట్-2 లో నటిస్తున్న సూరి తాజాగా మరో కొత్త సినిమాను విడుదలకు రెడీ చేశాడు. సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గరుడన్. ఈ సినిమాకు కాకీ స్టటై , కోడి,పట్టాస్ చిత్రాల ఫేమ్ దురై సెంథిల్‌కుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. తమిళ నటుడు శశికుమార్, మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రేవతి శర్మ, శివత నాయర్ , బ్రిగుడ సాగ కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు.ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. సూరి కూడా ఇప్పటివరకు ఎన్నడూ చూడని మాస్ అవతర్ లో కనిపిస్తున్నాడు.ఇక ఈ చిత్రాన్ని లార్క్ స్టూడియోస్ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీసంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సముద్రఖని, మొ÷-టటై రాజేంద్రన్, మైమ్ గోపి తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఆర్థర్ ఎ విల్సన్ సినిమాటోగ్రఫీ చేయనుండగా.. ప్రదీప్ ఇ రాఘవ్ ఎడిటింగ్ నిర్వహించనున్నారు. కాగా ఈ చిత్రానికి వెట్రి మారన్ కథను అందిస్తుండగా.. యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు.

రొటీన్‌కు భిన్నంగా శ్రీవిష్ణు ..స్వాగ్

రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ విజయాలను అందుకుం టున్నాడు టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు. ఈ హీరో ప్రస్తుతం స్వాగ్ అనే సినిమాతో వస్తున్న విషయం తెలిసిందే. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా అంటూ ఇప్పటికే గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మరో అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఎగ్జైటింగ్ అప్‌డేట్‌లు త్వరలోనే ఇవ్వబోతున్నట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తుండగా.. ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేమ్ రీతూ వర్మ కథానాయికగా నటిస్తుంది. జూలై మొదటి వారంలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741